మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 19.09.2026 | సంపుటి : 01 | సంచిక : 260 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 19.09.2026 | Volume : 01 | Issue :260 | Pages : 12 | Cost : 2/- |

Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph: 9440032006

# సిద్ధిపేటలో ఆక్రమించుకున్న భూముల్లో పేదలకు ఇళ్లు నిర్మిస్తాం

- నూనూగు మీసాల కెటిఆర్ కొడుకుకి 40 ఎకరాల భూమి ఎలా వచ్చింది.
- అసైన్డ్ భూముల పట్టాదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టం
- కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై సర్వే అనంతరం వాస్తవాలు వెల్లడిస్తాం
- మీడియా చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్:సెప్టెంబర్ 18 :** రాష్ట్రంలో భూములపై నెలకొన్న వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలంటే రికార్డులు, భౌతిక పరిస్థితి రెండింటినీ సమన్వయం చేయాల్సి ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రికార్డులో ఉన్న భూమి ఎంత? డాక్యుమెంట్లలో ఎంత? భౌతికంగా ఎవరి పొజిషన్‌లో ఎంత ఉంది? ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? అన్నది సమగ్ర సర్వే ద్వారా తేలుస్తాం. వాస్తవాలు బయటకు వచ్చిన తర్వాత చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా2లో...

## ప్రైవేట్ వర్సిటీలను లాభార్జన కోసం

# నిర్వహించకూడదు

## - ఆడిట్ ఖాతాలను సమర్పించాలని సుప్రీం కోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 :** ప్రైవేట్ యూనివర్సిటీలను లాభం కోసం నిర్వహించ కూడదని సుప్రీం కోర్టు గురువారం తెలిపింది. ప్రజల విద్యా లక్ష్యాలను పూర్తి చేసే ఉద్దేశం వాటికి ఉండాలని పేర్కొంది. కేవలం లాభాలు సంపాదించుకొనే వ్యాపారం లా విద్యను చూసే సంస్థలను అనుమతించొద్దని ప్రభుత్వాలను కోరింది. అన్ని విశ్వవిద్యాలయాల ఆడిట్ చేసిన ఖాతాలను ఆరు వారాల్లోగా తమకు సమర్పిం చాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ను ఆదేశించింది. ఆ ఖాతాల్లో మిగులు ఆదా యం, వ్యయం, వసూలు చేసిన రుసుముల వివరాలు ఉండాలని స్పష్టం చేసింది. అమిటీ యూనివర్సిటీ కాలేజీ రికార్డుల్లో తన పేరు మార్చుకోవాలని ప్రయత్నించిన ఓ విద్యార్థిని తనను యాజమాన్యం వేధించిందని దాఖలు చేసిన కేసులో కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

# వాళ్లలాగా నేను కబ్జాలు పెట్టలేదు: హరీష్ రావు



**హైదరాబాద్,సెప్టెంబర్ 18 :** అన్ని ఎన్నికల అఫిడవిట్లలో తన భూములు, ఆస్తుల వివరాలు సుస్పష్టంగా చెప్పానని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు తెలిపారు. సర్వే నెంబర్లతో సహా భూముల వివరాలు ఇచ్చానని, కాంగ్రెస్ వాళ్లు సిద్ధిపేటకు వస్తున్నారని, తన భూములు చూసి పోతారని, వందల మంది పోలీసులు, బుల్లెట్ ప్రూఫ్ బండ్లు. రోప్ పార్టీలు ఎందుకు, డ్రోన్లు పెట్టి ఫోటోలు తీయడం ఎందుకు అని ప్రశ్నించారు. సిద్ధిపేటలో బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. తాను ఇక్కడే ఉన్న తనకు చెబితే అన్ని ఏర్పాటు చేస్తానని, మంచిగా కడుపు నిండ అన్నం తినిపించి దగ్గరుండి కంటి నిండా తోట అన్నీ చూపిస్తానన్నారు. కాకుంటే ఉన్నది ఉన్నట్లు చెప్పండని, అబద్ధాలు చెప్పకండని తన జీవితం తెరిచిన పుస్తకం అని తెలియజేశారు. రామంచలలో 13 ఎకరాలు ఉంటే లేని పోనీవి చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను దాచింది ఏముంది కాంగ్రెసోళ్లు కొత్తగా బయట పెట్టేది ఏముందని అడిగారు. కాంగ్రెస్ నాయకులు లాగా తాను కబ్జాలు పెట్టలేదని, ప్రజల

మిగతా2లో...

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

# నిరవధిక వాయిదా..



**హైదరాబాద్,సెప్టెంబర్ 18 :** ఎనిమిది రోజుల పాటు వాడీవేడిగా సాగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొత్తం 51 గంటల 52 నిమిషాల పాటు కొనసాగిన సభలో ప్రశ్నలు, చర్చలు, సభ్యుల ప్రసంగాలు,

మిగతా2లో...



# సమన్వయంతో పని చేయాలి

#### ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణపై సమీక్షలో సీఎస్ సంజయ్ జాజు

**హైదరాబాద్,సెప్టెంబర్ 18 :** ఈ ఏడాది డిసెంబర్ 11 నుంచి 22 వరకు హైదరాబాద్ సహా హన్మకొండ, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం వేదికగా జరుగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను (అండర్-18) సమన్వయంతో

మిగతా2లో...

# రైతులు, మిల్లర్ల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,సెప్టెంబర్ 18 :** తెలంగాణలో రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలకంగా ముందడుగు వేసింది. అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మిల్లర్ల ప్రతినిధులతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సానుకూల వాతావరణంలో జరిగిన చర్చల్లో మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, పెనాల్టీలు, టెండర్ ధరలు, స్టాక్ వ్యత్యాసాలు, పెండింగ్ సరఫరాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. మిల్లర్లను ప్రభుత్వం ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా చూస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల ప్రయోజనాలు.. ప్రజాధనం పరిరక్షణతో పాటు మిల్లింగ్ రంగం స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. మిల్లర్లపై అనవసర భారం మోపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. మిల్లర్లు సమర్పించిన వినతులను సానుకూలంగా

మిగతా2లో...

# 'ప్రజాస్వామ్యం' కన్నీరు తుడిచిన హైకోర్టు!..

- ప్రజా ప్రాతినిధ్య చట్టంపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు
- స్పీకర్ ట్రిబ్యునల్ నిర్ణయానికి భిన్నంగా హైకోర్టు తీర్పు
- ఎమ్మెల్యేల పార్టీ మార్పులపై కీలక సంకేతాలు
- తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో మార్పులకు అవకాశం




**హైదరాబాద్, 18 :** పార్టీ ఫిరాయింపుల అంశంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థలో ఓటర్ల తీర్పుకు ఉన్న ప్రాధాన్యత, రాజ్యాంగ విలువల పరిరక్షణపై ఈ తీర్పు మరోసారి దృష్టిని కేంద్రీకరించింది. పార్టీ గుర్తుపై గెలిచి అనంతరం మరో పార్టీలోకి వెళ్లే ఎమ్మెల్యేల విషయంలో న్యాయస్థానాల జోక్యం భవిష్యత్ రాజకీయ పరిణామాలకు ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. **ఫిరాయింపుల రాజకీయానికి హెచ్చరిక సంకేతం** తెలంగాణ రాజకీయాల్లో పార్టీ మార్పులు కొత్త విషయం

మిగతా2లో...

# ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల




**హైదరాబాద్,సెప్టెంబర్ 18 :** తెలంగాణ ఆర్టీసీలో కార్మికులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ఎట్టకేలకు షెడ్యూల్ విడుదలైంది. ఈనెల 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. అక్టోబరు 9న ఎన్నికలు నిర్వహించి, 17న ఫలితాలు వెల్లడించనున్నట్టు అధికారులు తెలిపారు. 2016 జులై 19న ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించగా.. మళ్లీ ఇప్పుడు జరుగుతున్నాయి. **ఎన్నికల పూర్తి షెడ్యూల్ వివరాలు** సెప్టెంబర్ 21 (సోమవారం): పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న యూనియన్లు సమ్మతి పత్రాలను సమర్పించడం. సెప్టెంబర్ 22 (మంగళవారం): ఆయా డిపో మేనేజర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను సంబంధిత జిల్లాల డిప్యూటీ రిటర్నింగ్ అధికారులకు అందజేయడం, యూనియన్ల నుంచి అభ్యంతరాలు కోరడం. సెప్టెంబర్ 24 (గురువారం): ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు ఆఖరి తేదీ. సెప్టెంబర్ 25 (శుక్రవారం): సంబంధిత డిపో మేనేజర్లు/యూనిట్ అధికారులతో చర్చించి అభ్యంతరాలను పరిష్కరించి తుది రూపు ఇవ్వడం. సెప్టెంబర్ 26 (శనివారం): పోటీ చేసే

మిగతా2లో...



# ఈ నెల 28 నుంచి బంగారు ఉంగరం పథకం

**తమిళనాడు, సెప్టెంబర్ 18( :** తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ సెప్టెంబర్ 28న నవజాత శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరం అందించే పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. తొలి విడత పంపిణీ కోసం 1.28 లక్షల బంగారు ఉంగరాలను ప్రభుత్వం

మిగతా2లో...

మన సమస్య
ప్రజావాణి
తెలుగు డైలీ




# ప్రపంచం చూపు హైదరాబాద్ వైపు

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్,సెప్టెంబర్ 18 :** ప్రపంచం హైదరాబాద్ వైపుచూస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఈమేరకు ఎక్స్ వేదికలో సీఎం పేర్కొన్నారు. కేవలం పెట్టుబడులు, వ్యాపారం కోసమే కాదు... ప్రపంచ భవిష్యత్తును తీర్చిదిద్దే జ్ఞానం, నైపుణ్యాలు, ప్రతిభ, ఆవిష్కరణలు, ఆలోచనల కోసమని అభిప్రాయపడ్డారు. గురువారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో ఎగ్జిక్యూటివ్ విద్య, పరిశోధన, ప్రపంచ నైపుణ్యాలు, పరిశ్రమలు, విద్యాసంస్థల సహకారం వంటి రంగాలలో భాగస్వామ్యాలను మరింత పటిష్టం చేసుకునేందుకు, తాను యూకేలోని ప్రముఖ బిజినెస్ స్కూల్స్, విశ్వవిద్యాలయాల ప్రతినిధి బృందంతో సమావేశమైన విషయాన్ని ప్రస్తావించారు. డిసెంబర్ నుంచి హార్వర్డ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు కొనసాగుతా యని తెలిపారు. అదే సమయంలో ఎంఐటీ, పర్డ్యూ, యూనివర్సిటీ ఆఫ్ లండన్, వర్జీనియా టెక్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీలతో కూడా సహకారాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భారత్‌ఫ్యూచర్‌సిటీ ఈ దార్శనికతను మరింత ముందుకు తీసుకువెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తుకు అవసరమైన ప్రపంచ స్థాయి విద్యా కేంద్రం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ప్రపంచ స్థాయి కంపెనీలు, అత్యాధునిక పరిశోధన ఒకచోట అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచమే నేర్చుకునేలా, ఆవిష్కరణలు చేసేలా, పెట్టుబడులు పెట్టేందుకు అనువైన ప్రదేశంగా మార్చుతామని పేర్కొన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు...2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆదాయాన్ని సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.

# సిద్ధిపేటలో ఆక్రమించుకున్న భూముల్లో పేదలకు ఇళ్లు నిర్మిస్తాం


(మొదటి పేజీ తరువాయి)


రేవంత్ రెడ్డి , తాను మాట్లాడే ప్రతి అంశానికి డాక్యుమెంట్లు, అధికారిక రికార్డులు ఉన్నాయని, సర్వే పూర్తయిన తర్వాత సాంకేతిక ఆధారాలతో వాస్తవాలు బయటకు వస్తాయని తెలిపారు. భూముల విషయంలో ప్రభుత్వం ఎవరినీ ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టదని, అయితే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ప్రైవేట్ పట్టా భూములు, భౌతిక స్వాధీనం, రెవెన్యూ రికార్డులు, ఎన్నికల అఫిడవిట్లలో చూపిన ఆస్తుల మధ్య తేడాలు ఉంటే వాటిని రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సిందేనని అన్నారుకేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై సమగ్ర సర్వే కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో ఉన్న భూముల విషయంలో స్థానికుల నుంచి వచ్చిన సమాచారాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన కూడా స్థానికుల నుంచి వచ్చిన సమాచారంపై ఆధారపడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఫామ్‌హౌస్‌కు సంబంధించిన భూముల్లో ప్రభుత్వ భూమి ఉన్నట్లు సర్వేలో తేలితే, చట్టప్రకారం ఆ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని అర్హులైన పేదలకు, ముఖ్యంగా దళితులకు ఉపయోగించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. 2004 అఫిడవిట్‌లో భూములు లేవని చెప్పి.. ఇప్పుడు వందల ఎకరాలు ఎలా? అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబ భూములపై జరుగుతున్న చర్చలో ఎన్నికల అఫిడవిట్లలో నమోదైన వివరాలు కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. 2004 లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో కెసిఆర్ తన పేరున వ్యవసాయ భూమి లేదని పేర్కొన్నారు. అలాంటప్పుడు తర్వాత కాలంలో విస్తారమైన భూములు ఎలా వచ్చాయి? పుట్టుకతోనే వందల ఎకరాల భూస్వాములమని చెబుతున్నప్పుడు, ఆ భూముల వివరాలు సంబంధిత ఎన్నికల అఫిడవిట్లలో ఎందుకు కనిపించలేదు? అని మంత్రి ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రస్తుత వాదనలు, అప్పటి అఫిడవిట్ల వివరాల మధ్య ఉన్న తేడాలను రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సి ఉందన్నారు. కెటిఆర్ కొడుకు పేరిట 40 ఎకరాల భూమిపై స్పందిస్తూ నూనూగు మీసాల పిల్లోడు ఏ వ్యాపారం చేశాడని ఇంత భూమి వచ్చిందని మంత్రి ప్రశ్నించారు. హరీశ్‌రావు అఫిడవిట్‌పైనా ప్రశ్నలు హరీశ్‌రావు తన ఎన్నికల అఫిడవిట్‌లో చూపిన భూములు, ప్రస్తుతం ఉన్న భూములు, భౌతిక స్వాధీనం, ట్రస్ట్ పేర్లతో ఉన్న భూములు తదితర అంశాలను కూడా పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. అఫిడవిట్‌లో ఎంత చూపించారు? రికార్డుల్లో ఎంత ఉంది? భౌతికంగా ఎంత ఉంది? బినామీ పేర్లలో ఏమైనా ఉందా? అన్నది అధికారిక రికార్డుల ఆధారంగా తేలాలని అన్నారు. అఫిడవిట్‌లో చూపిన విస్తీర్ణం కంటే ఎక్కువ భూమి ఉన్నట్లు తేలితే దాని చట్టబద్ధతను పరిశీలిస్తామని చెప్పారు. ఒక గుంట తేడా ఉన్నా అది ఎవరి పేరున, ఏ హక్కుతో ఉందో రికార్డుల ద్వారా తేలాలని అన్నారు. హరీశ్‌రావు కుటుంబ సభ్యులు మాజీ సైనికుడి నుంచి భూములు కొనుగోలు చేశారన్న వాదనపై కూడా మంత్రి స్పందించారు. భూమి లావాదేవీ జరిగితే దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, పట్టా, ఇతర చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఉండాలి. ఆ డాక్యుమెంట్లు, వాటి వెనుక ఉన్న రికార్డులు ఏమిటో పరిశీలిస్తాం" అని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికుల పేర్లతో జరిగిన భూ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను కూడా అధికారికంగా పరిశీలిస్తామని చెప్పారు. ఏదైనా పత్రం తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నట్లు తేలితే, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిద్ధిపేట ప్రాంతంలో భూ అక్రమాలను వెలికి తీసి అక్కడ ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తామని వివరించారు. రైతులకు అండగా ప్రజాప్రభుత్వం అసైన్డ్ భూములకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని మంత్రి తెలిపారు. అసైన్డ్ భూముల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములపై ఒరిజినల్ పట్టాలు ఉన్నవారిని ఇబ్బంది పెట్టబోమని స్పష్టం చేశారు. పట్టాలు కలిగిన అసైన్డ్ భూములను లాక్కునే ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ముందుగా అసైన్డ్ భూముల పూర్తి వివరాలను తేల్చి, ఆ తర్వాత పక్కనే ఉన్న భూములపై అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రంగనాయకసాగర్ భూముల వ్యవహారంపై రికార్డుల పరిశీలన రంగనాయకసాగర్ పరిసర భూముల విషయంలో అప్పటి ఇరిగేషన్ శాఖ రికార్డులు, ఎఫ్‌టిఎల్ , బఫర్ జోన్, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించాల్సి ఉందని మంత్రి తెలిపారు. అప్పటి పరిస్థితుల్లో సంబంధిత భూములపై శాఖల మధ్య జరిగిన లేఖాచారాలు, భూముల వర్గీకరణలో మార్పులు, రిజిస్ట్రేషన్ జరిగిన విధానం, రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ నిధులు వినియోగించారా లేదా వంటి అంశాలపై పూర్తి వివరాలు సేకరిస్తామని చెప్పారు. ఇరిగేషన్ శాఖ ఎంత భూమి అవసరమని కోరింది? తర్వాత ఆ భూమి రికార్డుల్లో ఏ మార్పులు జరిగాయి? ఎంత మొత్తానికి రిజిస్ట్రేషన్ జరిగింది? అన్నది డాక్యుమెంట్ల ద్వారా తేలాలని మంత్రి అన్నారు. వట్టినాగులపల్లి భూమిపై వివరణ 'వట్టినాగులపల్లి భూమికి తనకు ప్రత్యక్ష యాజమాన్య సంబంధం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఆ భూమి నాది కాదు. డెవలప్‌మెంట్ కోసం తీసుకున్నాం. నేను రాజకీయాల్లోకి రాకముందే వ్యాపార రంగంలో ఉన్నాను. నా ప్రాజెక్టులకు అనుమతులు గత ప్రభుత్వాల సమయంలోనే వచ్చాయి. అదే ప్రభుత్వాలు వాటిని నిలిపివేసిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. నేను మంత్రి అయిన తర్వాత తన కుమారుడు వ్యాపారంలోకి రాలేదని, కుటుంబ సభ్యులను రాజకీయ వివాదాల్లోకి లాగడం సరైంది కాదని మంత్రి అన్నారు.

# 'ప్రజాస్వామ్యం' కన్నీరు తుడిచిన హైకోర్టు!..


(మొదటి పేజీ తరువాయి)


కాకపోయినా.. వాటిపై చర్యల విషయంలో చాలాకాలంగా చర్చ కొనసాగుతోంది. అధికార సమీకరణాల్లో భాగంగా ఎమ్మెల్యేలను ఆకర్షించడం, ప్రతిపక్ష బలాన్ని తగ్గించడం వంటి రాజకీయ వ్యూహాలు గతంలోనూ కనిపించాయి. అయితే ప్రజల ఓట్లతో గెలిచిన ప్రతినిధులు పార్టీ మారినప్పుడు రాజీనామా చేసి తిరిగి ప్రజా తీర్పు కోరాలనే డిమాండ్ కూడా తరచూ వినిపించింది. తాజా పరిణామాలు పార్టీ ఫిరాయింపులపై రాజకీయ పార్టీల్లోనూ, ప్రజల్లోనూ కొత్త చర్చకు కారణమయ్యాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో భవిష్యత్‌లో తీసుకునే నిర్ణయాలపై ఆసక్తి నెలకొంది. **రెండు పార్టీల మధ్య ఇరుక్కున్న నేతలు** బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కొందరు ఎమ్మెల్యేల రాజకీయ పరిస్థితిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. పార్టీ మారిన తర్వాత ఆశించిన స్థాయిలో ప్రాధాన్యం, అభివృద్ధి పనులు, రాజకీయ గుర్తింపు లభించడం లేదనే అసంతృప్తి కొందరు నేతల్లో వ్యక్తమవుతోందని కథనం పేర్కొంటోంది. పార్టీ మారే సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, స్థానిక రాజకీయ ఒత్తిళ్లు నేతలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఫలితంగా కొందరు నేతలు తిరిగి పాత రాజకీయ వేదిక వైపు చూస్తున్నారనే చర్చ కూడా సాగుతోంది. **అధికార పార్టీలోనూ అసంతృప్తి స్వరాలు** కొత్తగా చేరిన ఎమ్మెల్యేలకు పార్టీలో సమన్వయం, పదవులు, ప్రాధాన్యత వంటి అంశాల్లో ఎదురవుతున్న సమస్యలు అసంతృప్తికి కారణమవుతున్నాయని విశ్లేషణలు చెబుతున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై బహిరంగంగా స్పందించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. రాజకీయాల్లో పార్టీ మార్పు అనేది కేవలం అధికార సమీకరణాలకు మాత్రమే పరిమితం కాకుండా.. వ్యక్తిగత రాజకీయ భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతుందనే అంశం తాజా పరిణామాలతో మరోసారి తెరపైకి వచ్చింది. **భవిష్యత్ అడుగులపై ఉత్కంఠ** హైకోర్టు తీర్పు తర్వాత ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్ కార్యాచరణపై ఆసక్తి నెలకొంది. న్యాయపరమైన పరిణామాలు, నియోజకవర్గాల్లో ప్రజాభిప్రాయం, ఆయా పార్టీల వైఖరి ఆధారంగా వారి రాజకీయ ప్రయాణం ఏ దిశగా సాగుతుందనేది కీలకంగా మారింది. పార్టీ మార్పులు తాత్కాలిక రాజకీయ లాభాలను అందించినా.. దీర్ఘకాలంలో ప్రజల విశ్వాసం, రాజకీయ స్థిరత్వం, స్థానిక బలంపై ప్రభావం చూపుతాయని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.




# మా ఆస్తులు తీసుకొని రూ.వెయ్యి కోట్లు ఇవ్వు: కేటీఆర్

**హైదరాబాద్ :సెప్టెంబర్ 18 :** మా ఆస్తులు తీసుకొని రూ.వెయ్యి కోట్లు ఇస్తే చాలని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరైన విలేకర్లతో మాట్లాడుతూ.. 'కేసీఆర్ వెయ్యి ఎకరాలు దోచుకున్నా రని రేవంత్‌రెడ్డి అసత్య ప్రచారం చేశారు. ఇటీవల అసెంబ్లీలో 67 ఎకరాలే ఉన్నాయన్నారు. రూ.వెయ్యి కోట్లు ఇస్తే మీరు ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతా. మిగిలిన 99వేల కోట్లతో పథకాలు అమలుచేయండి' అని కేటీఆర్ అన్నారు.

# ఈ నెల 28 నుంచి బంగారు ఉంగరం పథకం


(మొదటి పేజీ తరువాయి)


సమీకరించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల్లో జన్మించే శిశువులందరికీ ఈ ఉంగరాలను అందించనున్నట్లు అధికారిక ప్రకటనలో తెలిపింది.

ప్రతి బంగారు ఉంగరానికి ప్రత్యేక సీరియల్ నంబర్ ఉంటుంది. అలాగే ఉంగరాలను ట్యాంపర్ ప్రూఫ్ ప్యాకేజింగ్‌లో అందించనున్నారు. ఈ పథకం ప్రయోజనం పొందాలంటే లబ్ధిదారులు తమిళనాడు శాశ్వత నివాసితులై ఉండాలి అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# సమన్వయంతో పని చేయాలి


(మొదటి పేజీ తరువాయి)


పని చేసి విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. క్రీడాశాఖ ముఖ్య ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్‌తో కలిసి సంజయ్ జాజు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 'జాతీయ క్రీడల తర్వాత అంతటి ప్రాధాన్యత కలిగిన టోర్నమెంట్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి క్రీడలను విజయవంతం చేయాలని' సంజయ్ జాజు తెలిపారు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా..


(మొదటి పేజీ తరువాయి)


ప్రభుత్వ ప్రకటనలు, బిల్లుల ఆమోదంతో కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మూడు ప్రభుత్వ తీర్మానాలకు సభ ఆమోదం తెలిపింది. అలాగే సభ ముందుకు వచ్చిన నాలుగు బిల్లులకూ ఆమోదం లభించింది. సెప్టెంబర్ 7న ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజే అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రభుత్వ హామీల అమలును నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల దుస్తులు, నినాదాలు ఉన్న నల్ల టీషర్టులతో అసెంబ్లీకి చేరుకున్నారు. వారిని పోలీసులు అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. సమావేశాల్లో నాలుగు స్వల్పకాలిక చర్చలు కూడా జరిగాయి. ఇక 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం పార్టీల బలాబలాల విషయానికి వస్తే.. కాంగ్రెస్‌కు 66 మంది, బీఆర్‌ఎస్‌కు 37 మంది, బీజేపీకి 8 మంది, ఎంఐఎంకు 7 మంది, సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు.

# రైతులు, మిల్లర్ల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి ఉత్తమ్


(మొదటి పేజీ తరువాయి)


పరిశీలించి సాధ్యమైన పరిష్కారాలను చూపుతామని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సరఫరాలపై అధికారులతో ప్రత్యేకంగా కసరత్తు చేయాలని సూచించినట్లు చెప్పారు. సమస్యలపై మరోసారి నాలుగైదు రోజుల్లో మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఏకపక్ష నిర్ణయాలకు తావులేకుండా చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరిస్తామని ఉత్తమ్ అన్నారు. రైతుల ప్రయోజనాలు, ప్రజాధనం, మిల్లింగ్ రంగం స్థిరత్వం మధ్య సమతుల్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేస్తూ.. ప్రస్తుతం కొనసాగుతున్న సమ్మెను విరమించి ప్రభుత్వంతో చర్చలకు సహకరించాలని మిల్లర్లకు విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల


(మొదటి పేజీ తరువాయి)


యూనియన్లకు తుది ఓటర్ల జాబితా పంపిణీ, పోటీలో ఉండే యూనియన్లకు గుర్తుల కేటాయింపు, జిల్లాల డీసీఎల్లు తుది ఓటర్ల జాబితాను ప్రధాన రిటర్నింగ్ అధికారికి సమర్పించడం. సెప్టెంబర్ 29 (మంగళవారం): పోటీ చేసే యూనియన్లు నమూనా బ్యాలెట్ పత్రాలను డీసీఎల్ వద్ద నుంచి సేకరించడం. అక్టోబర్ 09 (శుక్రవారం): పోలింగ్ తేదీ (ఉదయం 5:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు). అక్టోబర్ 14 ఒ 15: పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ. అక్టోబర్ 17 (శనివారం): ఫలితాల ప్రకటనగుర్తింపు ఇలా ఆర్టీసీలో అనేక కార్మిక సంఘాలు ఉన్నప్పటికీ ఎన్నికల్లో గెలిచిన సంఘాలనే గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. ఈ గుర్తింపు సంఘాలు రీజియన్, రాష్ట్రస్థాయిలో ఉంటాయి. రెండింటికీ వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహిస్తారు. కార్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏలు, సర్వీస్ నిబంధనలు తదితర సమస్యలపై సంస్థ యాజమాన్యం ప్రభుత్వంతో చర్చలు జరిపే చట్టబద్ధమైన హక్కు ఈ సంఘానికే ఉంటుంది. కార్మికుల తరఫున ఒప్పందాలు చేసుకోవడంలోనూ గుర్తింపు సంఘం కీలకంగా వ్యవహరిస్తోంది. రీజియన్‌లో పనిచేసే అధికారి స్థాయి మినహా మిగిలిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులందరికీ ఓటు హక్కు ఉంటుంది. 2018లో ఈ ఎన్నికలు జరగాల్సి ఉండగా అప్పటి ప్రభుత్వం నిర్వహించలేదు.

# వాళ్లలాగా నేను కబ్జాలు పెట్టలేదు: హరీష్ రావు


(మొదటి పేజీ తరువాయి)


సొమ్ము దోచుకోలేదన్నారు. సిద్ధిపేట ప్రజలు తన పని చూసి ఏడు సార్లు గెలిపించారని, తనని దీవించారని, కాంగ్రెస్ వాళ్లు అంత భయపడాల్సిన అవసరం లేదని, మా సిద్ధిపేట అంటేనే ప్రేమ, ఆప్యాయతకు, ఆతిథ్యానికి చిరునామా అని ప్రశంసించారు. సిద్ధిపేటకు ఎవరు వచ్చినా కడుపునిండా అన్నం పెడతాం, ప్రేమగా మాట్లాడుతానని హరీష్ రావు పేర్కొన్నారు. అంత మంది పోలీసులు పెట్టుకొని భయపడుకుంటూ రావాల్సిన అవసరం కాంగ్రెస్ వాళ్లకు లేదన్నారు.

# మసీదులో ఆత్మాహుతి దాడి..15 మంది మృతి



**హైదరాబాద్ :సెప్టెంబర్ 18):** పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కోహాట్ జిల్లాలో శుక్రవారం ప్రార్థనల సమయంలో ఒక మసీదులో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా, 30 మందికి పైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి మసీదు గోడ కూలిపోయింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# విద్యార్థులు పోటీ తత్వము కలిగి ఉండాలి

● ఎం ఇ ఓ శ్రీనివాసు రావు



పలాస ప్రజావాణి ప్రతినిధి విద్యార్థులు పోటీ తత్వమును కలిగి ఉండాలని ఎంఈఓ లు సిహెచ్ శ్రీనివాసరావు మరియు సిహెచ్ సత్యం అన్నారు. పలాస మండల వనరుల కేంద్రం వద్ద భారతదేశంలో శక్తి వనరుల పాత్ర -2047 అనే అంశంపై మండల స్థాయి హై స్కూల్ విద్యార్థులకు శుక్రవారం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో శక్తి వనరుల అంశంపై ఈ పోటీలు నిర్వహించామని మండల స్థాయి విజేత 21వ తేదీన శ్రీకాకుళంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు కాగా ఈ పోటీలలో కాశీబుగ్గ హై స్కూల్ కు చెందిన పి తేజస్విని అనే విద్యార్థిని మొదటి స్థానం సాధించింది. ఈమె ఈనెల 21వ శ్రీకాకుళంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారని ఎం ఇ ఓ లు తెలిపారు. కార్యక్రమంలో జడ్జిలుగా పి గౌరీ శంకర్, చలపతిరావు, కేశవరావులు వ్యవహరించగా ఉపాధ్యాయులు కిల్లి వెంకట్రావు పాల్గొన్నారు .

# ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు

● జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

● ఎల్లారెడ్డిపేట, కిషన్ దాస్ పేట(కిష్టంపల్లి)లో పల్లె దవాఖానాలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్





ఎల్లారెడ్డిపేట, ప్రజావాణి పల్లె దవాఖానాలతో ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఎల్లారెడ్డి పేట మండలకేంద్రం, కిషన్ దాస్ పేట(కిష్టంపల్లి)లో పల్లె దవాఖానాల ప్రారంభ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా పల్లె దవాఖానాలు ప్రారంభించారు. పల్లె దవాఖానాలో నిర్మించిన వివిధ గదులను అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. పల్లె దవాఖానాల నిర్మాణంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ప్రతి రోజూ గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు వృద్ధులకు వైద్య సేవలు అందిస్తారని వివరించారు. పిల్లలు, గర్భిణులకు క్రమం తప్పకుండా టీకాలు, ఆరోగ్య పరీక్షలు, సలహాలు సూచనలు అందిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, సర్పంచ్ నరసింహులు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ రజని, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెర్కిట్ కిసాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 18(మన సమగ్ర ప్రజావాణి): ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని పెర్కిట్‌లో వినాయక మండపం వద్ద కిసాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో స్థానికులు, భక్తులు కార్యక్రమానికి హాజరై వినాయకుడిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ యూత్ సభ్యులతో పాటు గురడి రెడ్డి సభ్యులు పాల్గొని తమ సహకారాన్ని అందించారు. సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కిసాన్ యూత్ సభ్యులను, గురడి రెడ్డి సభ్యులను స్థానికులు అభినందించారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రాముఖ్యమైంది

● ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఎంఈఓ వరదరాజు

● ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం





మద్దూరు సెప్టెంబర్ 18, ప్రజా వాణి, అన్ని వృత్తుల్లోకెల్ల ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రాముఖ్యమైందని మద్దూరు మండల విద్యాశాఖాధికారి వరదరాజులు అన్నారు. శుక్రవారం మద్దూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా సర్వే పల్లి రాదా కృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ దామెర మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూలిమిట్ట మండల విద్యాశాఖాధికారి కర్ణాకర్ రెడ్డి, మద్దూరు కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ ఓ స్వప్న, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

■ అనంతపురంలోని పల్లె ఉమా నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు

■ ఉమ్మడి జిల్లాల నుంచి భారీగా విచ్చేసిన పల్లె అభిమానులు, టీడీపీ శ్రేణులు.

■ జనసంద్రంగా మారిన పల్లె నివాసం

■ పల్లె ఉమా ఘాట్ వద్ద నివాళులు అర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 18 ప్రజా వాణి మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం అనంతపురంలోని వేణుగోపాల్ నగర్లోని పల్లె ఉమాగారి నివాసంలో పల్లె కుటుంబ సభ్యులు పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి,కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి, సౌభాగ్యరాణి దంపతులతో కలసి కుటుంబ సభ్యులు,నియోజవర్గ ప్రజల మధ్యన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న పల్లె అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పల్లె నివాసం అభిమానులు, టీడీపీ శ్రేణులతో కిక్కిరిసి జనసంద్రంగా మారింది. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి అభిమానులు, పార్టీ శ్రేణులతో ఆత్మీయంగా ముచ్చటించారు. తనపై అభిమానంతో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పల్లె ఉమా ఘాట్ వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు, అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు. పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా అనంతపురం, పుట్టపర్తి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభిమానులు, టీడీపీ శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం ,సత్యసాయి జిల్లాల నుంచి వేలాది మంది తరలివచ్చి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముగిసిన తవణంపల్లి మండల పరిషత్ పాలకవర్గం.. ఘనంగా చివరి సర్వసభ్య సమావేశం

● ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేశాం: ఎంపీపీ ప్రతాపరెడ్డి.



తవణంపల్లి, సెప్టెంబర్ 18: ప్రజావాణి: తవణంపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో జడ్పీటీసీ భారతి మధుకుమార్, ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ మాధవ రాజు, వైస్ ఎంపీపీ అనసూయమ్మ తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వివిధ శాఖల అధికారులు తమశాఖల ప్రగతి నివేదికలను సభకు వివరించారు. మండల వైద్యాధికారి ప్రియాంక మాట్లాడుతూ గత మూడు నెలల్లో 7,160 ఓపీ కేసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడంతో పాటు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్ మాట్లాడుతూ పీఎంజీవై పథకం కింద అండర్‌డ్రైనేజీ, మరమ్మతులు, కొత్త పంపుసెట్లు, వాటర్ ట్యాంకుల మరమ్మతులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.

విద్యాశాఖ అధికారి హేమలత మాట్లాడుతూ మండలంలో 1,975 మంది విద్యార్థులకు విద్యామిత్ర కిట్లు అందించామని, నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. మండలంలోని 29 పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆధార్ బయోమెట్రిక్ పూర్తికాని 874 మంది విద్యార్థులకు ఈ నెల 21 నుంచి 25 వరకు ప్రత్యేక బయోమెట్రిక్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఐసీడీఎస్ అధికారులు మండలంలో 74 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని, ఖాళీగా ఉన్న హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు తెలిపారు. వ్యవసాయశాఖ అధికారి ప్రవీణ్ రైతులు వేరుశనగ పంట బీమా నమోదు చేసుకోవాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు గ్రాసం సరఫరా, సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ గత రీ-సర్వేలో తప్పుగా నమోదైన వివరాలను సరిచేసే ప్రక్రియ చేపట్టామని, మొదటి విడతలో రైతులకు ఈ-పాస్ పుస్తకాలు అందజేశామని, మిగిలిన వాటిని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. జడ్పీటీసీ భారతి మధుకుమార్ మాట్లాడుతూ తన ఐదేళ్ల ప్రజాప్రతినిధి పదవీకాలంలో మండల అభివృద్ధికి కృషి చేశానని, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుధ్యం తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో పూర్తి చేశామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులోనూ మండల అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు.

చివరగా ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చివరి సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వివిధ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

● రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు 2024 నుంచి జిల్లాకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

● జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 18:- ప్రజా వాణి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పెండింగ్ లేకుండా త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్-2024, సంవత్సరం నుంచి ఇప్పటివరకు జిల్లాలోని వివిధ శాఖలకు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు. జిల్లాలో దాదాపు 24 శాఖలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం ఇచ్చిన అస్యూరెన్స్ పనులన్నీ పూర్తి చేయకపోతే మన జిల్లా అభివృద్ధిలో వెనుకబడే అవకాశం ఉందన్నారు. 24 శాఖల హెచ్ ఓ డి లు అభివృద్ధి పనుల నిర్వహణలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాలులో 30 లక్షలతో మంజూరు చేసిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ భవనం వెంటనే పూర్తి చేయడం జరిగిందని ఇలా ప్రతి శాఖ తమకు కేటాయించిన అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ గిరిధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్ డి ఎ పిడి శైలజ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సాజిదా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి ఆయుబ్ హుస్సేన్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ శ్రీనివాసులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ఎజెండా...

● ముగిసిన మండల సర్వసభ్య సమావేశం.

● ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశాం : జడ్పీటీసీ భారతి మధుకుమార్




తవణంపల్లి, సెప్టెంబర్ 18: ప్రజావాణి: తవణంపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ భారతి మధుకుమార్ మాట్లాడుతూ, తన పదవీకాలంలో మండల అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుధ్యం వంటి సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశానన్నారు. అత్యవసర సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేలా అధికారులతో సమన్వయం చేశామని తెలిపారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి, మరమ్మతులు, కాలువలు, వంతెనలు, తాగునీటి సదుపాయాలు, బోర్లు, పైప్‌లైన్లు, నీటి ట్యాంకుల మరమ్మతుల కోసం సంబంధిత శాఖలకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. అలాగే పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, ప్రహరీ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా, గ్రామాల్లో పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణ, దోమల నివారణపై చర్యలు చేపట్టేలా అధికారులను కోరినట్లు పేర్కొన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంటల కొనుగోలు, ప్రభుత్వ పథకాల విషయంలో ఎదురయ్యే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, వృద్ధులు, దివ్యాంగులు, పేదలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సహకరించామని అన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు క్రీడా, యువజన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మండల అభివృద్ధికి సహకరించిన అధికారులు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. "నా దృష్టికి వచ్చిన ప్రతి ప్రజా సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశాను. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతు సహకారం అందిస్తాను అని జడ్పిటిసి భారతి మధు కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# రెండన్న రపళ్ల కూటమి సర్కారు పాలనలో వజ్రపుకొత్తూరు మండలానికి చేసింది ఏమి లేదు.

- రాజకీయాలకు అతీతంగా అబివృద్ధి చేసాము
- ఐదేళ్లుగా సహకారము అందించిన అం దరికీ ధన్యవాదాలు
- వజ్రపు కొత్తూరు మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి
- మండల పరి షత్ సమావేశములో సభ్యులు తీర్మానం



**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని వజ్రపు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలనీ మండల సర్వ సభ్య సమావేశం లో సభ్యులు తీర్మానం చేశారు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి అని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు పాలిన శ్రావణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం లో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లు తమకు సహకరించిన సభ్యులకు అధికారులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులకు సహకరించమని అన్నారు.కూటమి ప్రభుత్వం లో ప్రోటోకాల్ ఉల్లంఘున జరిగినప్పటికీ తమ పూర్తి సహకారం అందించామని అన్నారు. సభ్యులకు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గౌరవ వేతనాలు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతగిరి లో పశువుల ఆస్పత్రి నిర్మించాలని కాప్షన్ సభ్యులు మారడ భాస్కర్ రావు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వజ్రపుకొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని వైద్యాధికారి రిచర్డ్ బూన్ కోరారు.ఈ ప్రాంతంలో బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారని వీటి కారణంగా టీనేజ్ ప్రెగ్నెన్సీ రేటు అధికంగా ఉండటంతో ఆరోగ్య సమస్యలు ఉత్పన్న మౌతున్నాయని తెలిపారు.గ్రామాల్లో సర్వే చేపట్టి కలెక్టర్ కు నివేదిక పంపిస్తామని అందరూ సహకరించాలని వైద్యాధికారి కోరారు. డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్ కావలసిన రైతులకు రాయితీ పై వాటిని అందజేస్తామని ఉద్యానవనశేఖ అధికారి శంకర్దాస్ తెలిపారు.నట్టల నివారణ కార్యక్రమం చేపడతిన్నట్లు పశు వైద్యాధికారి మెట్ట పాపారావు తెలిపారు.మేకలు,గొర్రెలకు భీమా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని ఒక్కొక్క జీవానికి రైతు వాట రూ.27 చెల్లించాలని తెలిపారు.అకడమిక్ ఇంస్ట్రక్షన్ పోస్టులు భర్తీ చేశామని మండల విద్యా శాఖ అధికారులు బి వి రమణ, తవితయ్య తెలిపారు.అనంతరం ఎంపీపీ,జిల్లా పరిషత్ ఉపాధ్యక్షరాలు ,వైస్ ఎంపీపీ లు వంక రాజు, తమ్మినాన శ్రావణి, ఎంపీటీసీ సభ్యులు బమ్మిడి రాజేశ్వరి మోహనరావు, సూళ్ళ చిట్టి బాబు,కారి నీలవేణి,తదితరులు అధికారులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, మండల ప్రత్యేకాధికారి పోతనపల్లి చంద్రశేఖర్,ఎంపిడిఓ రమేష్ నాయుడు,తహసీల్దార్ డి వి సీతారామయ్య,వ్యవసాయాధికారి బమ్మిడి ధనంజయరావు ఏపీఎం ప్రసాద్ రావు,

# హమారా ప్రసాద్ దిష్టి బొమ్మ దగ్ధం...

- భారత రాజ్యాంగ నిర్మాణకర్తపై అనుచిత వ్యాఖ్యలు.
- తుర్కపల్లి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శవయాత్ర.
- అంబేద్కర్ పై బీజేపీ,ఆర్ఎస్ఎస్ ల కుట్ర.
- దళిత సంఘాలు ఏకం కావాలి హమారా ప్రసాద్ ని ఉరి తీయాలి.





**ముస్తాబాద్, ప్రజావాణి** భారతరాజ్యాంగ నిర్మాత, పీడిత తాడిత, బహుజన వర్గాల ఆశజ్యోతి డా. బీఆర్. అంబేద్కర్ పై తెలంగాణలో బీజేపీ ఆర్ఎస్ఎస్ ల ఏజెంట్ అయిన హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా.... శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని తుర్కపల్లె గ్రామాల దళిత సంఘాలు నిరసనకి దిగారు . ఈ సందర్భంగా హమారా దిష్టిబొమ్మని గ్రామంలో గ్రామ పంచాయతీ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు శవయాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం హమారా ప్రసాద్ దిష్టిబొమ్మని అంబేద్కర్ విగ్రహం ముందు దగ్ధం చేశారు.ఇదే విషయంపై అంకని భాను స్పందిస్తూ....అంబేద్కర్ పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్న కొంతమంది బీజేపీ ఆర్ఎస్ఎస్ ఏజెంట్ లు ఆయన ప్రతిష్టకి భంగం కలిగేలా నీచమైన రాజకీయం చేస్తున్నారన్నారు. అదే క్రమంలో ఈరోజు భారతదేశంలో బడుగు బలహీన వర్గాలు చదువుకొని బాగుపడుతున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాదా అంటూ ప్రశ్నించారు. అదే రాజ్యాంగం కలిగించిన హక్కులు పొందుతున్న హమారా ప్రసాద్ రాజ్యాంగ నిర్మాతని దుశించడం చట్టరీత్యా నేరం. ఈ దేశంలో కులాలు మతాలకు సమాన న్యాయం కల్పించిన అంబేద్కర్ పై నిందలు వేయడం మతోన్మాద రాజకీయ పార్టీల దుష్టబుద్ధిని బయట పెట్టిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రసాద్ ని దేశద్రోహిగా ప్రకటించి ఉరి తీయాలని డిమాండ్ చేసారు.అంబేద్కర్ అందించిన ఫలాలు అందుకుని చదువుకున్న ప్రసాద్ చివరికి అంబేద్కర్‌ని నిందించడం క్షమించరాని నేరంగా పరిగనించాల న్నారు. అతనిపై చట్ట పరమైన చర్యలకు పూనుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ లాంటి మహనీయుల మూలంగా రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్న హమారా ప్రసాద్ ని దళిత సంఘాలు క్షమించరాదని, దళితులు అంతా ఏకమయి ప్రసాద్ లాంటి మనువాదపు శక్తులను ఎక్కడికక్కడే నిలదీయాలని, తద్వారా చట్టపరమైన శిక్షలు పడేలా చూడాలని కోరారు.ఇక్కడ రొడ్డ భాను, దుర్గ ప్రసాద్, సాయి ప్రసాద్,ఎల్లం,వెంకటేష్, రాజు, మైసయ్య, రాజవ్వ, బాలయ్య, నర్సయ్య,మహిళాలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఆర్మూర్ చేనేత సహకార సంఘ ం అధ్యక్షుడు చెన్న రవికుమార్
- అధికారులను ఘనంగా సన్మాని ంచిన ఆర్మూర్ చేనేత సహకార సంఘ పాలకమండలి సభ్యులు
- అధ్యక్షుడు చెన్న రవికుమార్, ఉపాధ్యక్షుడు బెనికి గంగా మోహన్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం



**ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 18 (మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చెన్న రవికుమార్, ఉపాధ్యక్షుడు బెనికి గంగా మోహన్ ఆధ్వర్యంలో సంఘం పాలకమండలి సభ్యులు చేనేత, జౌళి శాఖ సిద్దిపేట సహాయ సంచాలకులు బిచ్చప్ప, ఏడీఓ టి. అంజయ్య, డీఓ శాంతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి, ఆర్మూర్ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సమస్యల పరిష్కారం కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా చేనేత కార్మికులకు సంబంధించిన క్యాష్ క్రెడిట్ రుణాలపై ఉన్న వడ్డీని మాఫీ చేయడంతో పాటు, ఇప్పటికే మంజూరైన క్యాష్ క్రెడిట్ రుణాలను పునరుద్ధరించాలని కోరారు. అలాగే కొంతమంది కార్మికులకు మాత్రమే జియో ట్యాగ్ ఉన్నందున, అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి జియో ట్యాగ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 2017 సంవత్సరంలో 29 మంది చేనేత కార్మికులకు రుణాలు మంజూరు కాగా, వారిలో కేవలం 10 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని పాలకమండలి సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మిగిలిన 19 మంది కార్మికులకు ఇప్పటివరకు రుణమాఫీ జరగలేదని, సంబంధిత వివరాలను పరిశీలించి అర్హత ఉన్న మిగిలిన కార్మికులకు కూడా రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి చేనేత ఐడీ కార్డులు మంజూరు చేయాలని, అలాగే చేయూత పథకం ద్వారా ప్రభుత్వం అందించే చేనేత పెన్షన్ అర్హులైన కార్మికులకు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను అర్హులైన ప్రతి కార్మికుడికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.చేనేత కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించేందుకు టెస్కో ద్వారా నూలు సరఫరా, సబ్సిడీని సకాలంలో అందించాలని పాలకమండలి సభ్యులు కోరారు. నూలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు కార్మికులకు తగినంత పని కల్పించి చేనేత ఉత్పత్తిని పెంచేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా త్వరలో నిర్వహించనున్న ఆర్మూర్ చేనేత సహకార సంఘం మహాసభకు సహాయ సంచాలకులు, వారి సిబ్బంది హాజరై తమ సహకారం అందించాలని కోరారు. సంఘం అభివృద్ధికి అవసరమైన శాఖాపరమైన సహకారం అందిస్తూ, ఆర్మూర్ చేనేత సహకార సంఘాన్ని పూర్వ వైభవం దిశగా తీసుకెళ్లేందుకు అధికారులు తోడ్పడాలని పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చెన్న రవికుమార్, ఉపాధ్యక్షుడు బెనికి గంగా మోహన్, కార్యదర్శి కొంగి రాము, కోశాధికారి చిట్ల శ్యాంసుందర్, పాలకమండలి సభ్యులు గురుడు రాంచందర్, వంగ ఆనంద్ కృష్ణ, మాటేటి ప్రవీణ్ కుమార్, అవధూత అరుంధతి, రేగుల కవిత, డిజైనర్ మాటేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేలాల గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- 62 బైకులు, 5 ఆటోలు, 32 బీర్లు జప్తు





**జైపూర్, సెప్టెంబరు 18,ప్రజావాణి:** చట్టాన్ని ఉల్లంఘిస్తూ నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని జైపూర్ సీఐ నవీన్ కుమార్ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో మండలంలోని వేలాల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటినీ పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.తనిఖీల్లో సరైన పత్రాలు లేని 62 మోటార్ సైకిళ్లు, 5 ఆటోలు, ఒక కారు, ఒక ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ముగ్గురు వ్యక్తుల వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన రూ.9,500 విలువైన 32 బీర్లు, 28 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, అక్రమ రవాణా చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని తెగేసి చెప్పారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే రాజీపడే ప్రసక్తే లేదన్నారు. మహిళల భద్రత, సైబర్ నేరాలు, డయల్-112 సేవలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నేరాల నివారణకు ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలు, శోభాయాత్రలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పోలీసులకు గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో సర్కిల్ పరిధిలోని పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గోమాతకు భక్తిశ్రద్ధలతో హారతి

- హిందూ సంప్రదాయంలో గోవుకు విశిష్ట స్థానం.. గోశాల అభివృద్ధికి సహకరిస్తామన్న సాయినగర్ వాసులు



**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, భైంసా, సెప్టెంబర్ 18:--**నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని గోశాలలో సాయినగర్ వాసులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో గోమాతకు హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాత విశిష్టతను, హిందూ సంప్రదాయంలో గోవుకు ఉన్న ప్రాధాన్యతను వారు వివరించారు. గోమాతను పూజించడం ద్వారా సకల దేవతలను పూజించినట్లేనని భక్తులు పేర్కొన్నారు. అనంతరం గోశాల నిర్వహణ, అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని సాయినగర్ వాసులు తెలిపారు. గోమాత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, గోశాల అభివృద్ధికి ప్రజలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాయినగర్‌కు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# పాదయాత్రగా చిలుకూరు బాలాజీ స్వామివారి దర్శనం

- రెడ్డిపల్లి నుంచి ఆలయం వరకు భక్తుల పాదయాత్ర



**మొయినాబాద్:** మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామం నుంచి శ్రీ చిలుకూరు బాలాజీ ఆలయం వరకు అంబేద్కర్ యూత్ అసోసియేషన్‌కు చెందిన యువ భక్తులు పాదయాత్ర నిర్వహించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా చేపడుతున్న పాదయాత్రను ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.రెడ్డిపల్లి గ్రామం నుంచి పాదయాత్రగా బయలుదేరిన యువ భక్తులు శ్రీ చిలుకూరు బాలాజీ స్వామివారి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ పాదయాత్రలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ABVP యువ నాయకులు గడ్డం అజయ్, పవన్, సాయి, శ్రీను, వంశీ, నిఖిల్, కార్తీక్, శివ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# సంగీత్ నగర్ శ్రీ గల్లీ గణపతి మండపం వద్ద అన్నాదాన కార్యక్రమం



**కూకట్ పల్లి న్యూస్ (ప్రజావాణి) 18 సెప్టెంబర్ 2026**కూకట్ పల్లి డివిజన్ సంగీత్ నగర్ లో ఫిఫ్టీన్ ఫీట్ వైడ్ రోడ్ శ్రీ గల్లీ గణపతి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కుటుంబ సభ్యులు మాట్లాడుతు వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతలో భక్తులు,ప్రజలు ఎలాంటి అవంచానియ సంఘటనలకు తావివకుండా ప్రభుత్వనీకి అధికారులకు పరస్పర సహకారం అందించాలని అన్నారు.

# భూగర్భ జలాల సంరక్షణ చర్యలు అభినందనీయం

- కేంద్ర శాస్త్రవేత్త రాంబాబు



**జైపూర్, సెప్టెంబర్ 18, ప్రజావాణి:**జైపూర్ మండలంలోని ఇందారం గ్రామ పంచాయతీ పరిధిలో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ (MGNREGS), వి.బి.జి. రాంజీ పథకాల కింద చేపడుతున్న భూగర్భ జల సంరక్షణ పనులను కేంద్ర భూగర్భ జల వనరుల శాఖ శాస్త్రవేత్త రాంబాబు పరిశీలించారు. గ్రామంలో నీటి నిల్వను పెంచేందుకు తీసుకుంటున్న వివిధ చర్యలను, స్థానిక పంచాయతీ కృషిని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు.భూగర్భ జలమట్టాన్ని మరింత పెంచేందుకు రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఫామ్ పాండ్లు, పర్క్యులేషన్ ట్యాంకులు, ఇంకుడు గుంతలు, ట్రెంచ్‌ల నిర్మాణం చేపట్టాలని గ్రామ పంచాయతీ వర్గాలకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపూరావు, స్థానిక సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్, ఉప సర్పంచ్ ఎల్కటూరి శివ, ఏపీడీ శ్రీనివాస్, ఏపీవో బాలయ్య, ఈసీ రాజమౌళి, ఏపీడీ సదానందం, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, టెక్నికల్ అసిస్టెంట్ తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్లో పంటలు నమోదు చేసుకోవాలి ఏవో డాకేశ్వర్ గౌడ్

- సజావుగా సాగుతున్న ఆన్లైన్ పంట నమోదు ( డిజిటల్ క్రాప్ సర్వే)- ఏవో డాకేశ్వర్ గౌడ్



**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 18** చిన్నంబావి: వానాకాలం 2026కి సంబంధించిన ఆన్లైన్లో పంటల నమోదు ప్రతి గ్రామంలో వాలంటరీ ద్వారా అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అనుసంధానంతో ప్రతి సర్వే నెంబర్లు వేసిన పంట వివరములను ఆన్లైన్లో పొందుపరుస్తారు అని అన్నారు.ఈ పంట వివరాల ప్రకారమే ప్రభుత్వం వారు పంట కొనుగోలు చేస్తారు. కనుక వాలంటరీలు గ్రామానికి వచ్చినప్పుడు వాళ్లకు సహకరించి పంట నమోదు చేయించుకోగలరన్ని ఏవో డాకేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం చిన్న మారూర్ గ్రామంలో పంట నమోదు కార్యక్రమమును పరిశీలించి పంటలను ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో డాకేశ్వర్ గౌడు, ఏ ఈ ఓ రజిత , వాలంటరీ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆరుట్లలో ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

- విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమం





**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):మంచాల మండలం, సెప్టెంబర్ 18:** ఆరుట్ల గ్రామంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు ఇంద్రోజ్ నరేష్ చారి, ఉపాధ్యక్షుడు ఇంద్రోజ్ పురుషోత్తం చారి, కార్యదర్శి కొల్లోజ్ శంకరచారి ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యజ్ఞ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విశ్వకర్మ సంఘానికి చెందిన పలువురు సభ్యులు తమ కుటుంబ సభ్యులతో కలిసి యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని విరాట్ విశ్వకర్మను ప్రార్థించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘానికి చెందిన కుటుంబాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, కుల పెద్దలు, మహిళలు, యువత తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పరకాలసీఐ ప్రవీణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ 21 వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ ఒంటేరు చక్రి

- కొత్తగా బాధ్యతలు చేపట్టిన పరకాల సీఐకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- ఉస్మానియా యూనివర్సిటీ స్కాలర్ పెండల విక్రమ్
- స్వేరోస్ ఇంటర్ నేషనల్ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్



**ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరో**
పరకాల: పరకాల పోలీస్ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్‌ను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పరకాల ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఐతో వారు చర్చించారు.
ప్రజలకు అందుబాటులో పోలీసు సేవలు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని నాయకులు ఆకాంక్షించారు. సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పరకాల ప్రాంతంలో పోలీసు సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 21వ వార్డు నాయకులు మాదాసి రామ్మూర్తి, చెన్న ఉమాపతి, బీఆర్ఎస్ కంటెస్టెడ్ కౌన్సిలర్ ఒంటేరు చక్రి, ఉస్మానియా యూనివర్సిటీ స్కాలర్ పెండల విక్రమ్, స్వేరోస్ ఇంటర్నేషనల్ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ లో రోడ్ల గురించి ప్రశ్నించిన ఎమ్మెల్యే



- రోడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి.
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి :

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సెప్టెంబర్ 18 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గం లోని మండలాల రోడ్ల నిర్మాణల గురించ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ పలు మార్గాల్లో రోడ్ల నిర్మాణం ప్రారంభించినా పనులు పూర్తికాక పోవటం పై ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నం నుంచి రాయపోల్ ముకునూర్ దండుమైలారం నాగన్‌పల్లి పోల్కంపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన మార్గం పనులు ప్రారంభించినా రోడ్డును తవ్వి వదిలేసినట్లు చెప్పారు. ఈకారణంగా అనేక ఇబ్బందు లు ఎదురవుతున్నట్లు వివరించారు. నాగార్జునసాగర్ ప్రధాన రహదారి నుంచి యాచారం మండలంలోని నందివనపర్తి కుర్మిద్ద మల్కీజ్‌గూడ మేడిపల్లి తదితర గ్రామాల మీదుగా ఫ్యూచర్ సి టీకి వెళ్లే రోడ్ల పనులు సైతం పెండింగ్‌లో ఉన్నట్లు శాసనసభా వేదికగా మల్‌రెడ్డి వివరించారు. నెలల తరబడిగా పనులు నిలిచిపోవటంతో ప్రజలు అవస్థలకు గురవుతున్నట్లు చెప్పారు. మల్‌రెడ్డి రంగారెడ్డి లేవ నెత్తిన అంశాలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమాధానమిచ్చారు. వర్కింగ్ సీజన్ దృష్ట్యా పనుల్లో కొంతజాప్యం జరిగినట్లు చెప్పారు త్వరలోనే పనులు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

# కల్వచర్లలో మట్టి గణపతి మండపం సందర్శన

- మట్టిని కాపాడితేనే వ్యవసాయానికి భవిష్యత్తు.
- మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబరు 18**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని గోకుల్‌నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి మండపాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్,ఏఈవో అరవింద్,ఆదివారంపేట ఏఈవో రమేష్‌కుమార్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గోకుల్‌నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. మట్టి గణపతిని ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మట్టిని,ప్రకృతిని,భూమిని సంరక్షించుకుంటేనే వ్యవసాయానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. మట్టి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం మండపం కమిటీ సభ్యులు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గోకుల్‌నగర్ యాదవ సంఘం కమిటీ సభ్యులు,భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జీతం కంటే గ్రామ సేవే మిన్న..

- లక్షల రూపాయల వేతనాన్ని వదిలి సర్పంచ్‌గా బాధ్యతలు.. సిరిపెల్లి హెచ్‌లో అభివృద్ధికి యువ నాయకత్వం






**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, కుబీర్, సెప్టెంబర్ 18:--** చేతిలో బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా.. సంవత్సరానికి దాదాపు 10లక్షల రూపాయల వేతనం వచ్చే ఉద్యోగం.. అయినా సొంత గ్రామ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఆ ఉద్యోగాన్ని పక్కనపెట్టి గ్రామ పాలనలో అడుగుపెట్టారు సిరిపెల్లి హెచ్ గ్రామ సర్పంచ్ ఆరేపల్లి సతీష్‌కుమార్. చదువుకున్న యువత గ్రామ పాలనలోకి వస్తే అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఆలోచనలు జోడవుతాయనే దానికి ఆయన చేపడుతున్న కార్యక్రమాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన సతీష్‌కుమార్ జీడిమెట్లలోని మేఘా ఇంజినీరింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మెకానికల్ ఇంజినీర్‌గా పనిచేశారు. మంచి వేతనం, భవిష్యత్తులో ఉద్యోగంలో ఎదిగే అవకాశాలు ఉన్నప్పటికీ గ్రామ ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయాలనే ఉద్దేశంతో 2025 సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేశారు. సుమారు 700 ఓట్లలో 370 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి గ్రామ పాలనా బాధ్యతలు చేపట్టారు.
ఆరేపల్లి తిరుపతి, చంద్రకళ దంపతుల మూడో సంతానమైన సతీష్‌కుమార్ చిన్ననాటి నుంచే చదువులో చురుకుగా ఉండేవారని గ్రామస్థులు చెబుతున్నారు. విద్యాభ్యాసంతో పాటు సామాజిక కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకున్న ఆయన, ఉద్యోగ జీవితాన్ని పక్కనపెట్టి, సామాజిక సేవ, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**
సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధిపై సతీష్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈజీఎస్ నిధులతో రూ.8 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆర్ డబ్ల్యూఎస్ ద్వారా రూ.1.50 లక్షలతో రెండు మినీ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు.
పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మొదటి విడతలో 10, రెండో విడతలో 10 ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారుకొత్త విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేస్తున్నారు వీవో భవనానికి రూ.10 లక్షలు, అంగన్‌వాడీ భవనానికి రూ.12లక్షలు, గ్రామపంచాయతీ భవనానికి రూ.20 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి మరో రూ.20 లక్షల నిధులు మంజూరయ్యేలా చర్యలు చేపట్టినట్లు సతీష్‌కుమార్ తెలిపారు.

**పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం**
గ్రామ పరిశుభ్రత విషయంలోనూ సర్పంచ్ నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు. డ్రైడే--ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం, శుక్రవారం పారిశుద్ధ్య పనులతో పాటు మురుగుకాలువల శుభ్రత చేపడుతున్నారు.

**మహిళలు, రైతులకు ఉపాధి అవకాశాలపై దృష్టి**
గ్రామంలోని మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరేలా కృషి చేయడంతో పాటు రైతులకు అదనపు ఆదాయ మార్గాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సతీష్‌కుమార్ తెలిపారు. ఓపెన్ వెల్స్, ఫిషింగ్ ఫార్మ్స్, కోళ్ల షెడ్లు, పాడి పరిశ్రమ, డెయిరీ ఫార్మింగ్ తదితర ఉపాధి ఆధారిత పథకాల ద్వారా నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**నిరుద్యోగులకు ఉద్యోగావకాశాల కల్పన**
గ్రామాభివృద్ధితో పాటు యువతకు ఉపాధి కల్పించడంపైనా సతీష్‌కుమార్ దృష్టి సారించినట్లు తెలిపారు. 2018 నుంచి ఇప్పటివరకు 100 కు పైనా క్యాన్సర్ మరియు ఇతర వ్యాధులతో భాద పడ్తున్నా వాళ్ళకి తనకు ఉన్న పరిచయలతో అత్యుత్తమ హాస్పిటల్స్ లో వైద్యులతో వారికీ ఆపరేషన్స్ చేయించారు CMRF మరియు ఌాజ లు కూడా ఇప్పించారు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగుల్లో 150 మందికి పైగా ఐటీ,చీశీఅ ×ు, ఇతర రంగాల్లో ఉద్యోగాలు లభించేలా సహకరించినట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక మరియు దేవాలయ నిర్మాణాలకి విరాళాలు, మెడికల్ క్యాంపులు, ఇలా అనేక సేవలో పాల్గొన్నారు ప్రస్తుతం గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాలపై మార్గదర్శకత్వం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

**విద్యార్థి దశ నుంచే సామాజిక, రాజకీయ అనుభవం**
సతీష్‌కుమార్‌కు విద్యార్థి దశ నుంచే సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవం ఉంది. 2016లో మేడ్చల్ జాగృతి కో-కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం 2018 డిసెంబర్ నుంచి 2023 వరకు నిర్మల్ జిల్లా బీజేపీ దళిత మోర్చా వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. 2023లో తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు పార్టీలో రాష్ట్ర స్థాయి నాయకులతో మంచి పరిచయాలు ఉండడంతో BRS పార్టీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు . గ్రామం లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంపై గ్రామస్థులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యావంతులు, సమాజం తెలిసిన యువత గ్రామ పాలనలో భాగస్వాములైతే స్థానిక సమస్యలను గుర్తించి వాటికి కొత్త తరహా పరిష్కారాలు చూపే అవకాశం ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

# మంచాల గ్రామంలో పడకేసిన పరిశుభ్రత

- పంచాయతీ అధికారులు పట్టించుకోని వైనం.








**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, ప్రజావాణి సెప్టెంబర్ 18:** మంచాల గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని రోడ్లపై చెత్త పేరుకుపోవడంతో పాటు పలు వార్డుల్లో గడ్డి విపరీతంగా పెరిగిపోయి దోమల బెడద ఎక్కువైందని చెబుతున్నారు. దీంతో చిన్నారులు, వృద్ధులు అనారోగ్య సమస్యలకు గురయ్యే పరిస్థితి నెలకొందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఇంటింటికీ చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో ఊరి చివరలో రోడ్డుకు ఇరువైపులా చెత్త వేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. తడి, పొడి చెత్తను సేకరించే గ్రామపంచాయతీ వాహనానికి డీజిల్ లేకపోవడంతో చెత్త సేకరణకు అంతరాయం కలుగుతోందని ఆరోపిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇతర అవసరాలకు డీజిల్ అందుబాటులో ఉంటున్నప్పుడు గ్రామపంచాయతీ చెత్త వాహనానికి డీజిల్ లేకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పలు వార్డుల్లో గడ్డి పెరిగిపోవడం, పరిసరాలను శుభ్రం చేయకపోవడం వల్ల దోమల బెడద పెరిగిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులకు టైఫాయిడ్, మలేరియా తదితర జ్వరాలు వస్తున్నాయని చెబుతున్నారు. అంతేకాకుండా విషపూరితమైన పాములు ఇళ్లలోకి వస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినప్పుడు అవసరమైన ప్రథమ చికిత్స కిట్లు, భద్రతా పరికరాలు అందుబాటులో ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు. సిబ్బందికి గ్రామపంచాయతీ తరఫున ఐడీ కార్డులు, ఆరోగ్య బీమా కార్డులు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మంచాల గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను పరిశీలించేందుకు ఎంపీడీవో స్వయంగా గ్రామాన్ని సందర్శించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పనితీరుపై ఉన్న ఫిర్యాదులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీలో అటెండర్ విధులు, పారిశుద్ధ్య నిర్వహణలో వారి బాధ్యతలపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తమ ఇళ్లకు వచ్చిన వార్డు సభ్యులు గెలిచిన తర్వాత వార్డుల్లో నెలకొన్న సమస్యలను పట్టించుకోవడం లేదని కొంతమంది స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను కలిసిన వార్డు సభ్యులు ప్రస్తుతం తమ వార్డుల్లో ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మంచాల గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి, చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత, దోమల నివారణతో పాటు పచ్చిక తొలగింపు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- పరకాల పట్టణంలోని పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలి
- లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతాం
- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ డిమాండ్..........



**ప్రజావాణి హనుమకొండ జిల్లా నవీన్ బ్యూరోపరకాల సెప్టెంబర్ 17:** పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ఆధ్వర్యంలో పరకాలలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, భవనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
బాయ్స్ హైస్కూల్‌కు అదనపు గదులు ఏర్పాటు చేయాలి
పరకాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేవని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కళ్యాణ్ అన్నారు. వెంటనే అదనపు తరగతి గదులు నిర్మించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.
రాజీపేట, మల్లారెడ్డి పాఠశాలలకు నూతన భవనాలు
పట్టణంలోని రాజీపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకే గది ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని కోరారు. అదేవిధంగా మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలకు కూడా నూతన భవనం నిర్మించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు.
పరకాల పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని, లేకుంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని బొచ్చు కళ్యాణ్ హెచ్చరించారు.
ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, మండల ఉపాధ్యక్షుడు రాహుల్, మండల నాయకులు మహేష్, నరేష్, విజయ్, రాకేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ కళాకారులను గుర్తించాలి



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 18** నిరుద్యోగ కళాకారులను తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలి తెలంగాణ ఉద్యమ కళాకారులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం 1000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కళాకారుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసుకోవాలని తెలంగాణ సాధనలో ఉద్యమకారులు కీలకపాత్ర వహించాలని పేర్కొన్నారు. ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను ఉత్తేజపరచడం జరిగిందని తెలిపారు. ఇకపై ప్రభుత్వం గుర్తించి ఉద్యోగాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిలుక సమ్మయ్య పులిపాక బాలయ్య,పులిపాక దేవా, గాజుల రమేష్,వల్లగొండ రవివర్మ,నూనె రాయసం తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ లో భరోసా టీం చట్టాలపై అవగాహన సదస్సు

● భరోసా ఆధ్వర్యంలో గాంధీజీ విద్యార్థులకు అవగాహన సదస్సు





**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని, క్రమశిక్షణతో కూడిన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం చండూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో విద్యార్థులకు నల్లగొండ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు మరియు పిల్లలపై జరిగే వేధింపుల నివారణ కోసం భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఆన్లైన్ మోసాలు, సైబర్ క్రైం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి వేధింపులు ఎదురైన భయపడకుండా పోలీసులను సంప్రదించాలని ధైర్యం చెప్పారు. భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ మరియు కౌన్సిలర్ జి.నళిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని, గంజాయి డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ... వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్త వహించాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. చట్టం, సైబర్ భద్రత, ఆన్లైన్ వేధింపుల నివారణ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు సహాయం అవసరమైతే 100, 1098 నెంబర్ల కు ఫోన్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ జాని, పులిపాటి రాధిక, భరోసా మెడికల్ ఆఫీసర్ నిరోష, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

● అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి -- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్..



**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో త్వరలో నిర్వహించనున్న పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ), పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో పోటీ పడుతున్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన 500 మంది నిరుద్యోగ యువతి, యువకులను ఎంపిక చేసి, నల్లగొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో వారికి ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థులకు పోలీస్ నియామక పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన శారీరక దారుఢ్య శిక్షణ (ఫిజికల్ ట్రైనింగ్), రాత పరీక్షకు సంబంధించిన సిలబస్‌పై బోధన, మాక్ టెస్టులు, పరీక్షా విధానంపై అవగాహన, నిపుణుల మార్గదర్శకత్వం తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే ఎంపికైన అభ్యర్థులకు వసతి, భోజన సౌకర్యాలను కూడా ఉచితంగా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన శిక్షకులు, నిపుణుల ఆధ్వర్యంలో అభ్యర్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందిస్తూ, రాత పరీక్షతో పాటు ఫిజికల్ ఈవెంట్లలో కూడా మెరుగైన ప్రతిభ కనబరిచేలా అభ్యర్థులను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలనుకునే అభ్యర్థులు కింది గూగుల్ ఫామ్ లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు:

https://forms.gle/Ha8ZK33Y1emVCKmx6

అలాగే ఎస్ఐ/కానిస్టేబుల్ నియామక ప్రక్రియకు దరఖాస్తు చేసుకున్న పార్ట్ - 1 అప్లికేషన్ ఫాం ప్రతిని వెంట తీసుకురావాలని సూచించారు.

అభ్యర్థులు తేది 20-09-2026 ఆదివారం ఉదయం 9.00 గంటలకు ముందుగానే క్రింది కేంద్రాల్లో సంబంధిత సబ్ డివిజన్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుని, స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలనీ జిల్లా ఎస్పీ సూచించారు.

నల్లగొండ సబ్ డివిజన్ అభ్యర్థులు: ఎన్.జి. కళాశాల, నల్లగొండ

మిర్యాలగూడ సబ్ డివిజన్ అభ్యర్థులు: మీనా ఇంజినీరింగ్ కళాశాల, మిర్యాలగూడ

దేవరకొండ సబ్ డివిజన్ అభ్యర్థులు:కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మీనాక్షి సెంటర్స్, డిండి క్రాస్ రోడ్

నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగం సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆకాంక్షించారు. ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో వివరాలు అడిగి తెలుసుకోగలరని తెలిపారు.

# ఆర్మూర్ నియోజకవర్గంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలి

● అసెంబ్లీలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి విజ్ఞప్తి



**ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 18(మన సమగ్ర ప్రజావాణి):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం జీరో అవర్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి నియోజకవర్గంలోని పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాజకీయాలకు అతీతంగా ఆర్మూర్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తాను రెండు రోజుల క్రితం రాజీనామా చేస్తానని చేసిన వ్యాఖ్యలను గత మూడు నెలలుగా ఆలోచించిన తర్వాతే చెప్పానని రాకేష్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం రాజకీయాలు నవ్వులాటగా మారుతున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిధులు, నియామకాలు, నీళ్లు అనే ప్రధాన అంశాలపై పోరాడామని, అయితే ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా ఈ మూడు అంశాల్లోనూ వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం గుత్ప గ్రామ శివారులో ఉన్న రాజన్న చెరువు నీటి సామర్థ్యాన్ని పెంచితే సుమారు 20 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే మాదాపూర్ చెరువులోకి నీరు చేరకపోవడంతో సుమారు 10 వేల ఎకరాల పంటలు అయోమయ పరిస్థితిలో ఉన్నాయని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం పదుల సంఖ్యలో గ్రామాలను ఖాళీ చేసి ప్రజలు జీవిస్తున్నారని, అయితే ప్రాజెక్టు ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందడం లేదని రాకేష్ రెడ్డి అన్నారు. గుత్ప ఎత్తిపోతల బ్యాలెన్సింగ్ వర్క్‌కు సంబంధించిన సుమారు రూ.7 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో రైతులు, తండాల్లోని గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో పనిచేయకుండా ఉన్న 14 చిన్న లిఫ్ట్‌ల మోటార్లను మరమ్మతు చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం సుమారు రూ.8 కోట్లు మంజూరు చేస్తే చిన్న లిఫ్ట్‌లను పునరుద్ధరించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గానికి అవసరమైన నిధులు అందకపోతుండగా, వేల కోట్ల రూపాయలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని ఆయన ఆరోపించారు. ఆర్మూర్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర సమీక్ష నిర్వహించాలని ముఖ్యమంత్రిని కోరారు. అదేవిధంగా నందిపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, పామ్ ఆయిల్ కంపెనీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో కేవలం మూడు జిల్లాలకే అభివృద్ధి పరిమితమవుతోందని, మిగిలిన జిల్లాలపై వివక్ష కొనసాగుతున్నప్పటికీ దీనిపై ప్రశ్నించేవారు లేకపోవడం బాధాకరమని రాకేష్ రెడ్డి అన్నారు.

# సమయానికి రాక పోతే..గేటు బయటే...!

■ ఉద్యోగుల సమయ పాలనపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి.
■ హాజరు విధానం తీసుకొచ్చిన మార్పు లేదని కలెక్టర్ ఆగ్రహం.
■ సమయపాలనపై ఇక కఠిన చర్యలే..!
■ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.




**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 18 జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఉద్యోగుల సమయ పాలనపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించారు. లొకేషన్ ఆధారిత హాజరు విధానం తీసుకొచ్చినా మార్పు లేదని జిల్లా కలెక్టర్ ఆగ్రహం..? ఉద్యోగులు సమయపాలన పాటించేలా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చర్యలు చేపట్టి నట్లు సమాచారం. ఇప్పటికే ఉద్యోగుల హాజరును పర్య వేక్షించేందుకు లొకేషన్ ఆధారిత హాజరు యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ.. కొంతమంది ఉద్యోగుల పనితీరులో ఆశించిన మార్పు కనిపించలేదన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. ఈ నేపథ్యంలో ఉదయం 10:40 గంటలు దాటిన తర్వాత కలెక్టరేట్ ప్రధాన గేటుకు తాళం వేసినట్లు సమాచారం.సమయానికి విధులకు హాజరుకాని ఉద్యోగులు గేటు బయటే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. ఉద్యోగుల సమయపాలనపై కలెక్టర్ తీసుకున్న ఈ చర్య ఇప్పుడు కలెక్టరేట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సమయపాలన పై ఇక కఠిన చర్యలేనా..? ఆలస్యంగా వచ్చే ఉద్యోగుల పై ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు..! అనే చర్చ కొనసాగుతుంది. నిత్యం ప్రజలకు అందు బాటులో ఉండేందుకు ఇలాంటి చర్యలు తీసు కోవడం పై జిల్లా ప్రజలు, ప్రముఖులు , ప్రజా ప్రతి నిధులు , నాయకులు హర్షం వ్యక్తం అవుతుంది.

# కోనరావుపేటలో ఘనంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**కోనరావుపేట: సెప్టెంబర్ 18, ప్రజావాణి** కోనరావుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానుక సత్యం ఆధ్వర్యంలో వేములవాడ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చేపూరి గంగన్న, గొట్టె రుక్మిణి, ఫిరోజ్ పాషా, నాలుక సత్యం, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మండల కమిటీ నాయకులు, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ, ఆది శ్రీనివాస్ ప్రజల్లో నిరంతరం ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు.రాజకీయ జీవితంలో క్రమంగా ఎదిగి శాసనసభ్యునిగా, అనంతరం ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు చేపట్టడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమైన ఘట్టమని నాయకులు తెలిపారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గంలోని నీటి సమస్యలు, రహదారులు మరియు ఇతర మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తున్నారని అన్నారు,ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జనహృదయ నేతకు మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచ్ లు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ జి కళాశాలలో కెరీర్ రెడీనెస్ సన్నద్ధత



**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** నాగార్జున ప్రభుత్వ కళాశాల లో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో, లాంచ్ గర్ల్స్ సంస్థ నిర్వహిస్తున్న కెరీర్ సన్నద్ధత కార్యక్రమంపై మొదటి సంవత్సరం విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ, విద్యార్థినులు విద్యతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల దశ నుంచే తమ భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టత ఏర్పరచుకొని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సాధికారత సెల్ ఇన్‌చార్జి వి. శిరీష మాట్లాడుతూ, విద్యార్థినులు తమలోని సామర్థ్యాలను గుర్తించడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. లాంచ్ గర్ల్స్ కార్యక్రమ సహాయకురాలు దివ్య మొదటి సంవత్సరం విద్యార్థినులకు కార్యక్రమం యొక్క లక్ష్యాలు, విధానం మరియు ప్రయోజనాలను వివరించారు. వాస్తవ జీవిత పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన ఆత్మవిశ్వాసం, సంభాషణా నైపుణ్యాలు, వ్యూహాత్మక ఆలోచన, ప్రణాళిక, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ఆర్థిక నిర్వహణ, భవిష్యత్ సన్నద్ధత వంటి అంశాలను ఈ కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.శివరాణి,డా. వెల్దండి శ్రీధర్, ఎన్. కోటయ్య, సావిత్రి, మహేశ్వరి, స్రవంతి, సంధ్య, హస్రత్, నస్రీన్, కవిత, శ్వేత, తులసి, పరశురాణి, రమ్య మరియు ఇతర మహిళా అధ్యాపకురాళ్లు మరియు మొదటి సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం మట్టి గణపతులు పూజిద్దాం

● జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్.



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 18.**మట్టి వినాయకుని పెట్టి కాలుష్యాన్ని నివారిద్దామని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గాండ్ల మోహన్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో వన్ వరల్డ్ పీపుల్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణాన్ని కాపాడుదాం మట్టి వినాయకులను పూజిద్దాం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ పాల్గొని మాట్లాడారు.భారత దేశ చరిత్రకారులు ప్రపంచ మేధావులతో సరితూగిన భారత మేధావుల చిత్ర పటాలకు పూలాభిషేకం చేసి భారతదేశ అవనిత్తాన్ని చాటి చెప్పాలని కులమతాలకు అతీతంగా అందరూ పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని ఈ సందేశం ప్రజలకు వెళ్లాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక బస్టాండ్ ఆవరణలో నవరాత్రుల భాగంగా మట్టి వినాయక విగ్రహాన్ని నాయకులు దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ తో పాటు కమాన్పూర్ గ్రామ కార్యదర్శి రాము,స్థానిక ఆదివారహా స్వామి టెంపుల్ డైరెక్టర్ చాట్ల రాయమల్లు,కొంతం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాస్ విజయ్,స్థానికులు జంగపల్లి సారయ్య,జంగపల్లి శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది మంగ,సంపత్,సాగర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి బజరంగ్ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు...

● ప్రముఖ వ్యాపారవేత్త కురుమయ్య గారి కొండలరావు సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం..







**కూకట్పల్లి సెప్టెంబర్ 18 ప్రజావాణి )**కూకట్పల్లి గ్రామంలోని బజరంగ్ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద శు క్రవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండప ప్రాంగణంలో వినాయక నకట బృందం ఆధ్వర్యంలో బిజెపి ఆఫీస్ వద్ద పసుపు కుంకుమార్చన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. బజరంగ్ వినాయక భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద కూకట్పల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కురుమయ్య గారి కొండలరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ధూళిమిట్ట పాఠశాల విద్యార్థినులు

● దూలిమిట్ట మండల విద్యాశాఖాధికారి కర్ణాకర్ రెడ్డి




**మద్దూరు సెప్టెంబర్ 18, ప్రజా వాణి,**ఇటీవల సిద్దిపేటలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెలక్షన్స్ లో పాల్గొని ప్రతిభ కనబరిచిన సుమేరా, మేఘన, హర్షిని మరియు భావన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి తెలిపారు.విద్యార్థులు రేపటినుండి నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లిలో జరిగే 11వ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెగ్గళం సతీష్ కుమార్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గ్రామ సర్పంచ్, పాలకవర్గం ,ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందించారు.

# ఇంటి స్థలం కబ్జా యత్నంపై ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు



**దోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 18, ప్రజావాణి:** తమ కుటుంబం గత 50 ఏళ్లుగా నివాసముంటున్న ఇంటి స్థలాన్ని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ మహబూబాబాద్ జిల్లా కురవికి చెందిన బాధితుడు నిమ్మశెట్టి వెంకన్న ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు.? తాము నివసిస్తున్న స్థలాన్ని కొంతమంది దొంగతనంగా తమ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఇల్లు ఖాళీ చేయకపోతే జేసీబీతో కూల్చేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని జాటోతు హుస్సేన్ నాయక్ కు బాధితుడు వెంకన్న విజ్ఞప్తి చేశారు.

# లద్నూర్ ప్రభుత్వ పాఠశాలలో సోషల్ టీచర్‌ను నియమించాలి

- పదో తరగతి విద్యార్థుల ఇబ్బందులపై స్పందించిన... జడ్పీ సీఈవో రమేష్
- లద్నూరు గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు



**మద్దూరు సెప్టెంబర్ 18, ప్రజా వాణి,** మద్దూరు మండల పరిధిలోని లద్నూర్ ప్రభుత్వ పాఠశాలలో సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయుడి కొరతను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ రేణుక కనకరాజు అధికారులను కోరారు. సోషల్ టీచర్ పదవీ విరమణ చేయడంతో గత నాలుగు నెలలుగా విద్యార్థులకు ఆ సబ్జెక్టు బోధించే వారు లేకపోవడంతో పదో తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్పంచ్ రేణుక కనకరాజు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సర్పంచ్ సిద్దిపేట జిల్లా జడ్పీ సీఈవో, డీఈవో రమేష్‌ను కలిసి సమస్యను వివరించారు. సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల పదో తరగతి విద్యార్థులు విద్యాపరంగా నష్టపోతున్నారని తెలిపారు. సమస్యపై స్పందించిన జడ్పీ సీఈవో వెంటనే సంబంధిత ఎంఈవోకు సోషల్ సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ ఆర్డర్ కాపీ అందజేశారు. విద్యార్థుల సమస్యపై తక్షణమే స్పందించిన జడ్పీ సీఈవోకు సర్పంచ్ రేణుక కనకరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# మిర్యాలగూడ నియోజవర్గం అధ్యక్షుడిగా ధీరావత్ అశోక్ నాయక్ ఎన్నిక



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 18** నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజవర్గం దామరచర్ల మండలం రాళ్లవాగు తండ కు చెందిన ధీరావత్ అశోక్ నాయక్ మిర్యాలగూడ నియోజవర్గ అధ్యక్షుడిగా నియామక పత్రం అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ గిరిజన జనాభా అధికంగా ఉన్నందున గిరిజనులకు ఎదురవుతున్న సమస్యల కోసం పోరాడాలని గిరిజన జాతి అభ్యున్నతికి కృషి చేయాలని వారు పేర్కొన్నారు. నియోజకవర్గ నూతన అధ్యక్షులు ధీరావత్ అశోక్ నాయక్ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని,అదేవిదంగా మిర్యాలగూడ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని,యాదాద్రి ధర్మల్ విద్యుత్ కేంద్రం లో భూములు కోల్పోయిన గిరిజన రైతులకు నష్టపరిహారం అందివ్వాలని, అ ప్రాంత గిరిజన నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్ మరియు టి ఆర్ జి ఎస్ డివిజన్ నాయకులు రాజు నాయక్ సక్రు నాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెలమ బజార్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

- భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు.. భారీగా పాల్గొన్న భక్తులు





**ప్రజావాణి బయ్యారం, సెప్టెంబర్ 18:** బయ్యారం మండల కేంద్రంలోని వెలమ బజార్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక స్వామివారి సన్నిధిలో నిర్వాహకులు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ భక్తులకు అన్నప్రసాదాన్ని స్వయంగా వడ్డించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తాయని అన్నారు. ఉత్సవాల సందర్భంగా అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తులందరూ స్వామివారి ఆశీస్సులు పొందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమానికి వెలమ బజార్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చిన్నారులు, మహిళలు, యువకులు, వృద్ధులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దీంతో వెలమ బజార్ ప్రాంతం భక్తులతో సందడిగా మారింది.

ఉదయం నుంచే నిర్వాహకులు అన్నదాన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్న నిర్వాహకులను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, గ్రామ ప్రజలు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రానున్న రోజుల్లో కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఆలేరు భువనగిరి మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులివ్వాలి

- యాదాద్రి మున్సిపాల్ కి ఆలయ ఆదాయంలో వాటా ఇవ్వాలి.
- ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి.
- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 18 జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా లోని ఆలేరు నియోజక వర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపాలిటీ లకు ఆదాయ వనరులు పరిమితంగా ఉన్నప్పటికీ ప్రజలకు మౌలిక వస తులు , పారిశుద్ధ్యం , తాగునీరు తదితర సేవలను అందిస్తున్నా యని తెలిపారు. యాదగిరి గుట్టకు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని , యాదగిరి గుట్ట ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన అనేక సేవలను మున్సి పాలిటీ అందిస్తోందని తెలిపారు. గతంలో యాదగిరిగుట్ట గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో ఆలయ ఆదాయంలో 30 శాతం వరకు గ్రామ పంచాయతీకి కేటాయించేవారని , ప్రస్తుతం మున్సిపాలిటీగా మారిన తర్వాత ఆ విధ మైన ఆదాయ వాటా అందడం లేదని ఐలయ్య పేర్కొన్నారు. యాదగిరి గుట్ట మున్సిపాలిటీకి స్వంత ఆదాయం పరి మితంగా ఉన్నందున ఆలయ ఆదాయం నుంచి నిధులు కేటాయించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. యాదాద్రి అభివృద్ధి కోసం భూ సేకరణలో భాగంగా ఇళ్లు , షాపులు , భూ ములు కోల్పోయిన బాధి తులకు న్యాయం చేయా లని విజ్ఞప్తి చేశారు. సైదా పూర్‌లోని 329.314 సర్వే నంబర్ పరిధిలో ఉన్న అర్హులైన వారికి పట్టాలు అందించాలని కోరారు. గతంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క పాదయాత్ర సందర్భంగా బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదాద్రి ఆలయ అభి వృద్ధి పనుల్లో భాగంగా బ్రిడ్జి నిర్మాణం కారణంగా సుమారు 200 మంది వ్యాపారులు తమ షాపుల వారికి ఉపాధి తగ్గిందని తెలిపారు. షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని , బాధితుల జీవనోపాధికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యాదాద్రిని సందర్శించిన సమయంలో బ్రిడ్జి తొల గింపు చేస్తామని బాధి తుల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తా మని హామీ ఇచ్చిన విషయాన్ని తెలిపారు. ఆలేరు మున్సిపాలిటీ పేరుకే మున్సిపాలిటీగా ఉండకుండా అవసరమైన నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలో మౌలిక వస తుల అభివృద్ధి , రహ దారులు , డ్రైనేజీ , తాగు నీరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డిని బీర్ల అయిలయ్య కోరారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం ఆలేరు ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అని , ఈ డిమాండ్ ను ప్రభుత్వం సానుకూలం గా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంది రమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద , మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గం ముందంజలో ఉందని , లబ్ధిదారులు సొంత ఇళ్లు నిర్మించుకొని సంతోషంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించి , ప్రజల చిర కాల సమస్యలను పరిష్క రించాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కోరారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ప్రస్తావనకు కోమటిరెడ్డి వెంకట రెడ్డి గఉథం ఇచ్చారు. యాదగిరి గుట్ట దేవాలయానికి రోజుకు లక్ష మంది భక్తులు వస్తున్నారని అందుకే మున్సిపాలిటీకి నిధులు కేటాయించాలని కోరుతూ 200 షాపులకు ఇబ్బంది కరంగా ఉన్న బ్రిడ్జిని తొల గించాలని కోరారు..అదే విధంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ గా మార్చాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సూచించారు.

# బేరం లేని వ్యాపారం-బేరం ఆడలేని వ్యాపారం...!

- అది ఏదైనా ఉందంటే ప్రైవేటు ఆస్పత్రి మాత్రమే.
- ప్రైవేటు ఆసుపత్రులలో ఇంత దోపిడీనా..!
- రూ.11 ఉండే ఐవీ సెట్.. ఇప్పుడు రూ.325 ధర ఎందుకు..!
- రూ.22 వచ్చే ఐవీ కెన్యూలా అనే పరికరాన్ని రూ.424 అమ్ముతారా..!
- 45 సరే ఉండే నెబులైజర్ మాస్క్ కిట్ 650 ధరకు విక్రయం..!
- పాపం ఆపద సమయంలో చూడాలా వద్దా ఆలోచనే లేదు.
- అదును చూసి సామాన్యులతో బేరం..!
- రేట్లు చెక్ చేయాలనే ఆలోచన లేదు రాదు.
- ఇదే కొన్ని ప్రైవేటు ఆస్పత్రులకు వరం.
- ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు చెప్పిందే ధర.
- వాళ్ళు వేసిందే బిల్లు-కట్టకుంటే వైద్యం నీళ్లు..!
- ఆలోచించుకోండి అంటూ డాక్టర్ల వైనం..!
- దిక్కులేని స్థితిలో మింగలేక కక్కలేక సరే అనడమే.
- డాక్టర్ల తీరు మారదా మార్చుకోరా..!
- ఆశ్చర్యపోతున్న జిల్లా అధికారులు- కేంద్రానికి ఫిర్యాదులు..!
- జిల్లా వైద్య అధికారుల తనిఖీలు లేకపోవడమే కారణమా..!
- వైద్యాధికారుల తనిఖీల వెనుక ఆంతర్యమేమిటి.




**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 18 జిల్లా ప్రతినిధి** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు ఆసుపత్రిల దోపిడీని అరికట్టే నాధుడే కరువ య్యాడు..! రూ. 11 ఉండే ఐవి సెట్ ప్రస్తుతం అది మార్కెట్లో రూ.325 ధర ఎందుకు ఎక్కువైంది. ఆపద సమయంలో ప్రైవేటు డాక్టర్లు సామాన్యులతో బేర సారాలు..! రేట్లు చెక్ చేయాలని ఆలోచన కూడా డాక్టర్లకి సిబ్బందికి రాదు లేదు. ఇదే కొన్ని ప్రైవేటు ఆసుపత్రులకు వరంగా మారింది. ప్రైవేటు ఆసుపత్రి డాక్టర్లు చెప్పిందే ధర..! వాళ్లు వేసింది బిల్లు కట్టుకుంటే వైద్యం నీళ్లు.. మీరే ఆలోచన చేసుకొని చెప్పండి అంటూ డాక్టర్ల వైనం. దిక్కులేని స్థితిలో మింగలేక కక్కలేక సామాన్యులు సరే అనడంతో తక్కువ ధర ఉన్న మందును ఎక్కువ ధరకు బిల్లు వేసి దోచు కోవడమే వారి పని.. ప్రైవేటు డాక్టర్ల తీరును చూసి ఆశ్చర్యపోతున్న అధికారులు. కందిపప్పో.. పెసర పప్పో అయితే రేటు చెక్ చేస్తాం ఎందుకంటే అస్తమాను కొనుగోలు చేస్తాం కాబట్టి..కానీ ప్రైవేటు ఆస్పత్రిలో పరికరాల రేటు మనకేం తెలుస్తుంది..అందుకే వాళ్ళు మెడికల్ బిల్లులో ఎంత కట్టమంటే అంత మారు మాట్లాడకుండా కట్టేసి వస్తున్నాం..కానీ ప్రైవేటు ఆస్పత్రుల్లో ధరల దోపిడీ ఎంత దారుణంగా ఉంటుందో బల్లగుద్ది మరీ చెప్పొచ్చు. ఉదాహరణకు ఈ మధ్యకాలంలో మహా రాష్ట్రలోని ఓ అధికారి.. మహా రాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ తుకారాం ముండే ఇటీవల ఒక ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి మెడికల్ బిల్లులు పరిశీలించగా దారుణమైన నిజాలు బయటపడ్డాయి.. అదేంటో తెలుసుకుంటే మనం కూడా నోరేళ్ల బెట్టాల్సిందే..సెలైన్ పెట్టేటప్పుడు వాడే ఐవీ సెట్ రేటు ఎంతో తెలుసా కేవలం 11 రూపాయలు కానీ దానిని రూ. 325 కు విక్రయిస్తున్నారు..సిరంజి ధర రూ. 6 కాగా దానిని రూ. 57 అమ్ము తున్నారు..! ఇలాంటి ధరల బాదుడు ఇంకా చాలా ఉంది. రూ. 22 విలువైన ఐవీ కెన్యూలా అనే పరికరాన్ని రూ.424 అమ్ముతున్నారు.. అలాగే రూ. 45 విలువైన నెబులైజర్ మాస్క్ కిట్ ను రూ. 650 ధరకి విక్ర యిస్తున్నారు. ఇవి ఆస్పత్రుల దోపిడీలో మచ్చుకు కొన్ని మాత్రమే.. ఇంకా తెలియని ధరలు ఎన్నెన్నో ఉన్నాయి. ఈ ధరలను చూసిన కమిషనర్ తుకారామ్ షాక్ తిన్నారు. రోగుల నుంచి ఇంత దారుణంగా దోపిడీ చేస్తున్నారా.. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కిందిస్థాయి అధికారులను అడగగా రాష్ట్రంలోనే కాదు సార్ ఈ దేశంలోని చాలా అస్పత్రుల్లో ఇవి సర్వ సాధారణం అని చెప్పారు. తక్కువ రేట్లకి వచ్చే పరిక రాలను ఇంత లాభానికి అమ్మడం పై వెంటనే ఆయన ఒక నివేదిక రెడీ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, అలానే కేంద్ర ప్రభుత్వానికి కూడా పంపించారు.. ఆస్పత్రుల్లో ధరల దోపిడీ కి కళ్లెం వేయాలని కోరారు. ఎమర్జెన్సీ సమయంలో రోగుల బంధువులు ఈ పరికరాల ధరల పై బేర మాడే అవకాశం ఉండదని నివేదికలో పేర్కొన్నారు. అందుకే డ్రగ్స్ ఆర్డర్ (డిపి సీఓ) 2013 పరిధిలోకి ఈ మెడికల్ పరికరాలను తీసుకొచ్చి ధరల పై పరి మితి 'ప్రైస్ క్యాప్' విధించాలని కోరుతూ కేంద్ర రసాయనాలు , ఫార్మాస్యూటికల్స్ శాఖ కార్యదర్శికి తుకారం లేఖ రాశారు. కఠినమైన , విధానపరమైన నిర్ణ యాలు తీసుకోవడం ద్వారానే ప్రజల పై పడు తున్న ఈ తీవ్రమైన ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చని స్పష్టం చేశారు. మన తెలుగు రాష్ట్రాలలో కూడా ధరలు ఇలానే ఉన్నాయా..! అనేది సామాన్య ప్రజలలో ఆందోళనగా మారింది.

# అంబేద్కర్‌పై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలి
- అట్టడుగు వర్గాల హక్కులకు రాజ్యాంగమే రక్షణ: కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్





**ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరోహనుమకొండ సెప్టెంబర్ 17:** అంబేద్కర్ ఆలోచనలకు, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా సాగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లోని రాజ్యాంగ పుస్తక స్థూపం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంద సంపత్ మాట్లాడారు.

అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా కుల వివక్షను సమర్థించే మనువాద భావజాలాన్ని ప్రజలు ప్రతిఘటించాలన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని, రిజర్వేషన్లను తొలగించాలని, అంబేద్కర్ పాత్రను వక్రీకరించేలా ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వాన్ని కల్పించిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

**అంబేద్కర్ అవమానం.. రాజ్యాంగానికి అవమానం**

అంబేద్కర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయాన్ని అవమానించడమేనని మంద సంపత్ అన్నారు. అంబేద్కర్ చారిత్రక పాత్రను వక్రీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రాలు, రాజ్యాంగ ప్రతులను అవమానించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసులను డిమాండ్ చేశారు.

**పాఠశాలల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన**

పాఠశాలలు, కళాశాలల్లో అంబేద్కర్ జీవితం, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కుల వివక్ష, అంటరానితనం, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజల్లో విస్తృత చైతన్యం కల్పించాలన్నారు. వ్యవసాయ కూలీలు, పేదలు, అట్టడుగు వర్గాల హక్కులను పరిరక్షించేందుకు రాజ్యాంగం కల్పించిన అవకాశాలను ఎవరూ అడ్డుకోరాదన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్, కులాంతర వివాహాల వేదిక రాష్ట్ర నాయకుడు ఇస్లావత్ రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు రేణికుట్ల చందర్, జగనాల ఉప్పలయ్య, రామస్వామి నేతకాని, భారతి, సురేష్, నకరికంటి సుకర్ణ, సిరిమల్లె సుభద్ర, సుగుణ, ప్రమీల, వసంత, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# "సర్" హియరింగ్ వేగవంతం చేయాలి : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

- కొత్తగూడెం తాహసిల్దార్ కార్యాలయంలో హియరింగ్ సరళిని, ఓటర్ల ధ్రువపత్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్
- ఓటర్ల ధృవపత్రాలు సక్రమంగా ఉండేలా ఏఈఆర్ఓ, బిఎల్ఓలు చూసుకోవాలి.
- పీఎంశ్రీ కొత్తగూడెం కూలీలైట్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, పాఠ్యాంశాల్లో విద్యార్థుల ప్రావీణ్యం పరిశీలించిన జిల్లా కలెక్టర్
- వంటసాల తనిఖీ చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించాలి
- ప్రజారోగ్య కార్యక్రమాలు సకాలంలో రోగులకు అందించాలి.
- పాల్వంచ ఏరియా ఆసుపత్రి ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్
- ప్రభుత్వ వైద్యంపై భరోసా కల్పించేలా సేవలు విస్తృతం చేయాలి.. వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (సెప్టెంబర్ 18):** "సర్" ప్రక్రియలో ఓటు కోల్పోయిన ఓటర్లకు నోటీసులు స్వీకరిస్తున్న హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు కొత్తగూడెం తాహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా సందర్శించి, హియరింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటు కోల్పోయిన వారికి బిఎల్ఓలు నేరుగా అందజేసిన నోటీసులకు సరైన ధ్రువపత్రాలను తాహసిల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చిన అర్హులైన ఓటర్లతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడారు. నోటీసులు ఇంటికి ఎవరు తీసుకొచ్చారని, ఎన్ని రోజుల క్రితం నోటీసులు మీకు అందాయని ఓటర్లతో మాట్లాడారు. సరైన ధ్రువపత్రాలు పత్రాలు తీసుకు వచ్చామని ఓటర్లు కలెక్టర్ కు సమాధానం చెప్పగా, ఆ పత్రాలను స్వయంగా పరిశీలించి బిఎల్ఓలకు అందజేసి తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ సక్రమంగా, పకడ్బందీగా పొరపాట్లు దొర్లకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఓటర్ల దృవపత్రాలు సక్రమంగా ఉండేలా ఏఈఆర్ఓ, బిఎల్ఓలు చూసుకోవాలని తెలిపారు. అనంతరం డేటా ఎంట్రీ చేస్తున్న విభాగం వద్ద దృపత్రాలను, వాటి వివరాలను ఆన్లైన్ చేస్తున్న సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిన ధ్రువపత్రాలను పరిశీలించారు. కొత్తగూడెం ప్రాంతంలో నాలుగు ఏఈఆర్ఓలు ఈ హియరింగ్ ప్రక్రియలో పనిచేస్తున్నారని, ఆగస్టు 27వ తేదీ నుంచి నోటీసులు స్వీకరిస్తున్నామని, మొత్తం 9036 హియరింగ్ నోటీసులకు గాను, ఇప్పటివరకు సుమారు ఆరు వేలు నోటీసులు తీసుకున్న దరఖాస్తులుదారుల నుంచి సరైన ధ్రువపత్రాలను తీసుకున్నట్లు తహసీల్దార్ పుల్లయ్య జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈనెల 22వ తేదీ ఈ హియరింగ్ ప్రక్రియకు చివరి గడువు కావున వేగవంతం పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తాహసిల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన కొత్తగూడెం మండలంలోని పీఎంశ్రీ పథకంలో కొనసాగుతున్న

కూలీలైన్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ సందర్శించారు. పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తుండగా, ఆరవ తరగతిలో ఇంగ్లీష్ సబ్జెక్టు పై పాఠ్యాంశాల్లో ప్రావీణ్యం ఏ విధంగా ఉంది అని విద్యార్థులతో చదివించి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని ఇంగ్లీష్ తోపాటు, అన్నీ సబ్జెక్టులల్లో రాణిచేలా కృషి చేయాలని ఉపాధ్యాయుడు హరిబాబుకు సూచించారు. అనంతరం పాఠశాలలో ఉన్న వంటశాలను పరిశీలించి 160 మంది విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలు కూర, పప్పు, అన్నం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న పథకంలో పౌష్టికాహారం అందిస్తుందని, అవి విద్యార్థులకు అందేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలు రాథోడ్ చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలకు త్రాగునీరు వసతులు ఏమున్నాయని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ తో పాటు బయటనుంచి మినరల్ వాటర్ విద్యార్థుల త్రాగునీరు కోసం అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అదేవిధంగా పాల్వంచ ఏరియా ఆసుపత్రి ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య కార్యక్రమాలు సకాలంలో రోగులకు అందించాలని, అందిస్తున్న వైద్య సేవలను ఆసుపత్రి సూపరిడెంటెంట్ డాక్టర్ ముక్కటేశ్వరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న మెయిల్ వార్డు, ఫిమేల్ వార్డు ఎమర్జెన్సీ వార్డు, క్యాజువాలిటీ, డయాలసిస్ సెంటర్, బ్లడ్ స్టోరేజ్ యూనిట్, ఆపరేషన్ థియేటర్ లను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా ఐపీ విభాగంలో రికార్డులను పరిశీలించి, శుక్రవారం రోజు ఎన్ని జ్వరాల కేసులు నమోదయాయని అడిగి తెలుసుకున్నారు. 17 జ్వరాలు నమోదైన రోగులకు అడ్మిట్ చేసుకొని చికిత్స అందిస్తున్నటట్లు జిల్లా కలెక్టర్ కు సిబ్బంది తెలియజేశారు.

ఆస్పత్రిలో వార్డుల్లో పరిశీలిస్తున్న నేపథ్యంలో ఒక బెడ్ పై ఇద్దరు రోగులు ఉండడానికి గమనించిన జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆరాతీశారు. ఆసుపత్రిలో 80 బెడ్లను ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, మరో 50 బెడ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను సూపర్డెంటెంట్ కోరారు. అదేవిధంగా ఆస్పత్రిపై మరో అంతస్తు నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. సంబంధిత ఇంజనీరింగ్ విభాగాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేస్తే పరిశీలిస్తానని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం పొందేలా భరోసా కల్పించేలా సేవలు విస్తృతం చేయాలని వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో జూలూరుపాడు మండలానికి చెందిన కొంతమంది రోగి కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ తో స్వయంగా మాట్లాడారు. జూలూరుపాడు మండలంలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. పరిశీలిస్తానని పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని సూపరిడెంటెంట్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఆసుపత్రి ఆర్ఎంఓ సోమరాజు దొర, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాధ్యత.. సొంత గడ్డపై సేవా మమకారం!

- పదవి ఢిల్లీలో.. మనసు మాత్రం సొంత ఊరి బాటలో!
- ఆడబిడ్డల చదువుకు సైకిల్.. విద్యాభివృద్ధికి జాటోతు హుస్సేన్ నాయక్ మరో ముందడుగు!
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు.. స్వప్రాంత విద్యార్థినుల కోసం ప్రత్యేక చొరవ!







**కేసముద్రం, సెప్టెంబర్ 18,ప్రజావాణి.** జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ.. సొంత ప్రాంతం, సొంత ప్రజల అవసరాలను మరచిపోకుండా స్పందించడం అరుదైన విషయం. కేసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా జరిగిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జాటోతు హుస్సేన్ నాయక్‌కు తన ప్రాంతంపై ఉన్న మమకారాన్ని మరోసారి చాటింది. పదవి ఎంత ఎత్తుకు తీసుకెళ్లినా.. పుట్టిన గడ్డపై బాధ్యతను మాత్రం మరువకూడదనే భావన ఈ కార్యక్రమంలో కనిపించింది. గెయిల్ ఇండియా లిమిటెడ్ సీఎస్ఆర్ నిధుల సహకారంతో కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థినులకు ఉచిత సైకిళ్లను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ విద్యార్థినులకు స్వయంగా సైకిళ్లు అందించారు.

'నా ప్రాంతానికి ఏదైనా చేయాలి'..

దేశవ్యాప్తంగా గిరిజన, నిరుపేద ప్రజలకు సేవలందించే జాతీయ స్థాయి బాధ్యత తనపై ఉన్నప్పటికీ, తన సొంత జిల్లా, నియోజకవర్గానికి కూడా తన వంతు చేయాలనే తపన ఎప్పుడూ ఉంటుందని హుస్సేన్ నాయక్ పేర్కొన్నారు. సొంత గడ్డపై ప్రభుత్వ పాఠశాలల ఆడబిడ్డలకు తన చేతుల మీదుగా సైకిళ్లు అందించడం తనకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు పాఠశాలలకు రాకపోకల్లో రవాణా ఇబ్బందులు లేకుండా సైకిళ్లు ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

సేవలో పదవికంటే ప్రజలే ముఖ్యం!

హుస్సేన్ నాయక్ మాటల్లో కనిపించిన మరో అంశం.. జాతీయ స్థాయి బాధ్యతతో పాటు స్థానిక అవసరాలపై దృష్టి. విద్యార్థినుల చదువుకు చిన్న సహాయం కూడా వారి భవిష్యత్తులో పెద్ద మార్పుకు దోహదపడుతుందనే ఉద్దేశంతో కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గెయిల్ ఇండియా సీఎస్ఆర్ సహకారం అందించడంపై సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

సైకిళ్లు అందుకున్న విద్యార్థినులు, తల్లిదండ్రుల్లో ఆనందం వ్యక్తమైంది. పాఠశాలకు రాకపోకలకు ఉపయోగపడే సైకిల్‌తో పాటు.. తమ చదువుకు సమాజం నుంచి లభిస్తున్న ప్రోత్సాహానికి ఇది ప్రతీకగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా..

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆడబిడ్డలకు అవసరమైన ప్రోత్సాహం అందితే వారు విద్యలో ముందుకు సాగేందుకు మరింత ఉత్సాహం పొందుతారనే సందేశాన్ని ఈ కార్యక్రమం ఇచ్చింది. జాతీయ స్థాయి పదవిలో ఉన్న నాయక్ సొంత ప్రాంతానికి వచ్చి విద్యార్థినులతో మమేకమై, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమంలో పాల్గొనడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో గెయిల్ ఇండియా ఈడీ ఆర్.ఎస్. వీర్ మురుగన్, జీఎం, సీనియర్ మేనేజర్ కటియార్, ఆసిఫ్ ఏ. అన్సారీ, సీజీఎం–హెచ్ఆర్ దేవ్ కాంత్, మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ ప్రతినిధి లక్ష్మి, తహసీల్దార్ జి. వివేక్, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్, మండల విద్యాధికారి కాలేరు యాదగిరి, బీజేపీ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# డి జె నిర్వహణదారుల ముందస్తు బైండోవర్

- నిబంధనలు అతిక్రమిస్తే లక్ష రూపాయలు జరిమానా
- మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్



**మద్దూరు సెప్టెంబర్ 18, ప్రజా వాణి,** గణేష్ నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శుక్రవారం మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దూర్ మరియు దూల్మిట్ట మండలాలకు చెందిన డీజే నిర్వహణదారులను సంబంధిత మద్దూర్,దూల్మిట్ట,ఏ. జి రహీమ్,శ్యామ్, తహశీల్దార్ల ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే లక్ష రూపాయలు జరిమానా విధించనున్నట్లు ఆయన తెలిపారు.

# వినాయక మండపాలను సందర్శించిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** శుక్రవారం నాడు ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నప్రసాద వితరణను ప్రారంభించిన ప్రముఖులు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని బోడుప్పల్ సర్కిల్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్ఐఎన్ కాలనీ, రోడ్ నంబర్ 04లోని వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి మాజీ మేయర్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా సింగిరెడ్డి పద్మారెడ్డి, తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారితో పాటు మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నాయకులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. అనంతరం భక్తులకు, కాలనీవాసులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, గంగపుత్ర సంఘం సభ్యులు, కాలనీవాసులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగుపాము కాటుతో మహిళ మృతి

- బాత్ రూంలోకి వెళ్లగా పాము కాటు.
- చికిత్సకు తరలించేలోపే మృతి





**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 18:** నాగుపాము కాటుకు గురై ఓ మహిళ మృతి చెందిన విషాద ఘటన నంగునూరు మండలం బద్దిపడగలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పసుపుల సుశీల (52) శుక్రవారం ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు బాత్‌రూంలోకి వెళ్లింది. అప్పటికే అక్కడ ఉన్న నాగుపాము సుశీలను కాటువేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పాము కాటుకు గురైన సుశీల తీవ్ర అస్వస్థతకు గురయ్యింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ పరిస్థితి విషమించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో బద్దిపడగ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతి చెందిన పసుపుల సుశీలకు భర్త యాదయ్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న సుశీల మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబానికి సుశీల మృతి తీరని లోటుగా మారింది. పాము కాటుకు గురికాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇళ్ల పరిసరాలు, మరుగుదొడ్లు, బాత్‌రూంలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చీకటి ప్రదేశాల్లోకి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని గ్రామ సర్పంచి మంద లక్ష్మి రాజు సూచించారు.

# 5వ తరగతి విద్యార్థులకు నవోదయ పోటీ పరీక్ష పుస్తకాలు పంపిణీ చేసిన ఆర్కా ఫౌండేషన్




**మద్దూరు సెప్టెంబర్ 18, ప్రజా వాణి,** విద్యను ప్రోత్సహించడం కోసం ఏర్పాటైన ఆర్కా ఫౌండేషన్ నెల రోజుల్లోనే మరో కార్యక్రమంతో ముందుకు వచ్చింది. జూన్‌లో విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్లు పంపిణీ చేయగా.. తాజాగా నవోదయ కోసం సన్నద్ధమయ్యే విద్యార్థులకు చేయూత నందించింది. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు నవోదయకు ప్రత్యేక పరీక్ష ద్వారా వెళ్లే అవకాశం ఉంది. అందుకోసం అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలను ఆర్కా ఫౌండేషన్ అందించిందనీ ఫౌండేషన్ సభ్యులు గుండె ఉదయ్ ఒక ప్రకటనలో విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతే కాదు.. నవోదయ పోటీ పరీక్షల అప్లికేషన్ కూడా ఆర్కా ఫౌండేషన్ సభ్యులు సొంతంగా చేశారు. ఇందుకోసం ఊరూరా తిరిగి విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి.. నవోదయ విద్య గురించి అవగాహన కల్పించారు. ధూల్మిట్ల మండలంలోని కూటిగల్, తోర్నాల, బెక్కల్ గ్రామాల్లో ఉన్న 5వ తరగతి విద్యార్థుల నుంచి వివరాలు సేరించి అప్లికేషన్ చేశారు. అనంతరం.. శుక్రవారం ఆర్కా ఫౌండేషన్ సభ్యులు బూరుగు సుధాకర్, సుందరగిరి చందు, గుండె ఉదయ్, గుండె అరుణ్, నల్ల రాజేష్, దాసారం బాబు, ప్రవీణ్ లు ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు వెళ్లి.. ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు పుస్తకాలు అందించారు.

# ప్రజా సేవలో మరింత ఉన్నతంగా ఎదగాలి - - ఆది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**కోనరావుపేట: సెప్టెంబర్ 18 ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అవురం సురేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విప్‌గా, ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అవురం సురేష్ పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాల్లో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న కృషికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఆయన మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ జన్మదినం ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, విజయాలను అందించాలని కోరుకుంటూ అవురం సురేష్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

ప్రజావాణి
తెలుగు డైలీ
శనివారం,
సెప్టెంబర్ 19, 2026



# గణపతి నవరాత్రుల్లో భాగంగా కుంకుమ పూజ ప్రత్యేక పూజలు



**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నేర్మట గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం ముందు చత్రపతి శివాజీ యూత్ సభ్యులు బుర్కల నగేష్, నవీన దంపతులుప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు బుర్కల సైదులు, అయితగొని మహేష్, సాయం సిద్ధు, వట్టిపల్లి రజనీ కాంత్, కట్ట బబుల్, నిశాంత్, కొత్తపల్లి అనిల్, బొడ్డుపల్లి మధు, ఈరగట్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా వెలిసిన వెంచర్....!

- 169 సర్వే నంబర్‌లో అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు
- అధికారుల పర్యవేక్షణపై స్థానికుల ప్రశ్నలు.
- అక్రమాలపై నోరు మేదుపుతారా... విడిచిపెడుతారా ..?



**తంగళ్లపల్లి, ప్రజావాణి సెప్టెంబర్ 18,**తంగళ్లపల్లి మండలం పద్మనగర్ గ్రామ శివారులోని 169 సర్వే నంబర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండానే వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే వెంచర్ అభివృద్ధి చేసి, ప్లాట్లను విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్లాట్లు విక్రయించినట్లు వారు చెప్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి, వెంచర్‌కు అనుమతులు ఉన్నాయా...? నిబంధనలకు అనుగుణంగా లే అవుట్ ఏర్పాటు చేశారా..? అనే అంశాలను పరిశీలించాలని కోరుతున్నారు. అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేసినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వడ్డె కొత్తపల్లి లో ప్రగతి సేవా సమితి సారథ్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**పెద్దవంగర సెప్టెంబర్ 18 ప్రజావాణి.** పెద్దవంగర మండలం వడ్డే కొత్త పల్లి గ్రామ పంచాయితీ ఆవరణం లో ప్రగతి సేవాసమితి సారథ్యం లో మరియు గ్రామ సర్పంచ్ దంతాలపల్లి పరుశరాములు మరియు ఉప సర్పంచ్ ఎర్రగొల్ల రమేష్ ప్రోత్సాహంతో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో వృద్ధులకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి బిపి, షుగర్ మరియు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి శంకరా కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించడం జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ దంతాలపల్లి పరుశరాములు, ఉప సర్పంచ్ ఎర్ర గొల్ల రమేష్ మాట్లాడుతూ గ్రామంలో మసక బారిన వృద్ధుల కళ్ళలో వెలుగులు నింపుకోవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ పెద్ద వంగర మండల కోఆర్డినేటర్ జలగం రామ్మూర్తి మరియు వివిధ గ్రామాల కోఆర్డినేటర్లు జలగం విజయ, సుమలత, త్రివేణి, అరవింద్ మరియు వృద్ధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెల్గనూర్ గణనాథునికి ప్రత్యేక పూజలు

- శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ



**దండేపల్లి, సెప్టెంబర్ 18 (సక్రమ ప్రజావాణి):** దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ సర్క్యులర్ ఆధారంగా ప్రార్థన

- నూతన సమాజ నిర్మాణం కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం



మన మహనీయులు కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణం కోసం జరిగే సైద్ధాంతిక పోరాటాలకు మనమందరం సిద్ధపడుదాం. అణగారిన వర్గాల హక్కుల సాధనకు, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేద్దాం.దండేపల్లి మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు, మండల నాయకులు అందరూ ఐక్యంగా పనిచేసి గ్రామ, మండల కమిటీల నిర్మాణాన్ని ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేయాలి. విద్యాసంస్థలు ఉన్న ప్రతి ప్రాంతంలో విద్యార్థి కమిటీలను ఏర్పాటు చేసి, అక్టోబర్ 6న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి సిద్ధం కావాలి.

న్యాయస్థానాలు ఉన్న ప్రతి ప్రాంతంలో న్యాయవాదుల కమిటీలను ఏర్పాటు చేసి, జిల్లా మహాసభలను నిర్వహిస్తూ సూర్యాపేటలో జరిగే కార్యక్రమానికి సన్నద్ధం కావాలి. మహిళా, మాదిగ మేధావుల విభాగాల జిల్లా మహాసభలను నిర్వహించి, జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలి. అక్టోబర్ 2న మద్యపాన నిషేధాన్ని కోరుతూ జిల్లా కేంద్రాల్లో జరిగే ధర్నాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలి.

# పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ప్రకటించాలి

- జూలై 2023 నుంచి 41 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలి
- ఉపాధ్యా య ఉద్యోగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- జి.తిరుపతిరెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు.



**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 18:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నివేదికను వెంటనే తెప్పించుకుని ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ నంగునూరు మండల శాఖ అధ్యక్షులు పొనమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ముండ్రాయి, పాలమాకుల, రాజగోపాల్‌పేట, బద్దిపడగ, సిద్దన్నపేట, మగ్దుంపూర్, నంగునూరు, అంక్షాపూర్, నర్మెట తదితర పాఠశాలల్లో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సత్వర నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా నిర్ణయించిన జేఏసీ సమావేశాన్ని ఈ నెల 21వ తేదీకి వాయిదా వేయడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు.

ఈ నెల 9వ తేదీన పీఆర్సీ నివేదికను సమర్పించాలని కమిషన్‌ను ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం నివేదికను తెప్పించుకోకపోవడం బాధాకరమన్నారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని, జూలై 2023 నుంచి 41 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ అధికారిక మాస పత్రిక ఉపాధ్యాయ పత్రిక సంపాదకుడు ఎస్.కనకయ్య మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు అందకపోవడం ఆందోళనకరమన్నారు. దసరా పండుగలోగా పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను విడుదల చేసి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో విద్యా బోధనకు అనుకూలమైన మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి పూర్వ ప్రాథమిక తరగతులకు అవసరమైన తరగతి గదులను ఏర్పాటు చేయాలని టీపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు. చిన్నారులకు పాఠశాల స్థాయి నుంచే నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలపైనా ప్రభుత్వ దృష్టి పెట్టాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు బదిలీల అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వారికి క్రమబద్ధమైన వేతన శ్రేణులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కేజీబీవీలో వార్డెన్‌లను నియమించాలని కోరారు. రాత్రి విధులు నిర్వహించే ఉపాధ్యాయులు నిరంతరం అదనపు భారం మోపకుండా విధి నిర్వహణలో తగిన విశ్రాంతి సమయం కల్పించాలని కోరారు. రాత్రి విధులు పూర్తయిన తర్వాత 24 గంటలు దాటకుండా తిరిగి విధులకు హాజరు కావాల్సిన పరిస్థితిని నివారించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉపాధ్యాయుల నుంచి స్పందన లభించింది. పాఠశాలల వారీగా ఉపాధ్యాయుల సమస్యలను సేకరించి, వాటిని సంఘం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.సత్యనారాయణ, మండల శాఖ ప్రధాన కార్యదర్శి పి. నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సుశీల, రవీందర్‌రెడ్డి, తిరుపతి, రాజు, నగేశ్, కన్యాలాల్, రాజిరెడ్డి, రాంగోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ పి.రాజు, అనిత, అంబిక, శశికళ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజులలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందేలా చూడాలి

- ఐటీడీఏ పీవో బి. రాహుల్





**భద్రాచలం/మన ప్రజావాణి (సెప్టెంబర్ 18):** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల,వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల యూనిఫామ్స్ పంపిణీ విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే సంబంధిత ఏటిడిఓ, హెచ్ఎం, వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ హెచ్చరించారు. శుక్రవారం రోజు ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల విద్యార్థులకు యూనిఫామ్ తో పాటు, కల్పించవలసిన మౌలిక వసతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీలోగా ప్రతి ఇన్స్టిట్యూషన్లో విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా యూనిఫామ్ అందేలా సంబంధిత హెచ్ఎం బాధ్యత తీసుకోవాలని, విద్యార్థుల యూనిఫామ్ పంపిణీ బాధ్యత తీసుకున్న ఏపీఎంలు, ఎస్ హెచ్ జి గ్రూపు మహిళలను అధిక సంఖ్యలో నియమించి త్వరగా యూనిఫామ్ కుట్టి త్వరితగతిన పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. సంబంధిత ఏటిడివోలు హెచ్ఎంలు వారి పరిధిలో ఉన్న జిపిఎస్, ఏహెచ్ఎస్ పాఠశాలలను తప్పనిసరిగా పర్యవేక్షించి ఉద్దీపకం, విద్యార్థులకు యూనిఫామ్ తయారీ పంపిణీ, వారధికి సంబంధించిన సబ్జెక్టులు విద్యార్థులకు బోధిస్తున్నది లేనిది చూడాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో టీచర్లు తక్కువ ఉన్నచోట విద్యార్థులకు చదువుకు ఇబ్బంది కలగకుండా సర్దుబాటు చేయడం జరిగిందని, హెచ్ఎంలు రిలీవ్ చేసిన టీచర్లు వెంటనే జాయిన్ కావాలని, రిలీవ్ అయి జాయిన్ కానీ టీచర్లకు సెలవు కింద పరిగణించి వారి వేతనము నిలుపుదల చేయాలని ఏటీడీవోలకు ఆదేశించారు. హెచ్ఎంలు గనుక రిలీవ్ చేయకపోతే హెచ్ఎం లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏటీడీవోలు, హెచ్ఎంలు మీ పరిధిలో ఉన్న పాఠశాలలను పర్యవేక్షించినప్పుడు తప్పనిసరిగా ఫోటోలు గ్రూపులో పెట్టాలని, లేనియెడల మీరు విధులు సక్రమంగా చేయడం లేదని అనుకోవలసి వస్తుందని అన్నారు సంబంధిత ఏటిడివోలు, హెచ్ఎంలు బాధ్యతగా పనులు చేయాలని, విధులు నిర్వహించని వారిపై సీరియస్ యాక్షన్ తీసుకునే వరకు కాలయాపన చేయవద్దని హెచ్చరించారు. ఈ నెలలో సీఎంతో సమీక్ష ఉన్నందున ట్రైబల్ వెల్ఫేర్ ఇన్స్టిట్యూషన్లలో తప్పనిసరిగా విద్యార్థులందరికీ యూనిఫామ్ అందేలా చూడాలని అన్నారు. ఏపీఎంలు సమయాన్నికూలంగా యూనిఫామ్ లు పంపిణీ చేయాలని, యూనిఫామ్ విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే సంబంధిత హెచ్ఎంలు వెంటనే డిడి దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెనూ సక్రమంగా పాటించాలని, పిల్లలు ఎవరు రాత్రిపూట బయటికి రాకుండా చూడాలని, పిల్లలు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గర్లో ఉన్న పీహెచ్సీలకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని, పిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ నిధులు వచ్చి ఉన్నాయని, సంబంధిత హెచ్ఎం, వార్డెన్ లు ఆశ్రమ పాఠశాలల్లో మీ సేవ కేంద్రం ద్వారా క్యాంపులు పెట్టించి, ప్రతి పిల్లవాడికి కులము, నివాసము, ఇన్కమ్ సర్టిఫికెట్లు సంబంధిత ఎమ్మార్వో లను సమన్వయం చేసుకొని జారీ అయ్యేలా చూడాలని, క్యాంపులు పెట్టే సమయానికి పిల్లల యొక్క డాక్యుమెంటేషన్ వారి తల్లిదండ్రులకు తెలియజేసి తెప్పించుకోవాలని అన్నారు. సంబంధిత ఏటిడీవోలు ముఖ్యంగా యూనిఫాం ఉద్దీపకం, వారధి వర్క్ బుక్ లపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, సంబంధిత ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# బాలికా విద్య పెంపొందించడానికే సైకిళ్ల పంపిణీ

- జాతీయ ఎస్టీ కమిషన్ హుస్సేన్ నాయక్





**ప్రజావాణి,ఇనుగుర్తి:** బాలికల విద్య పెంపొందించడానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలకు సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో మండలంలోని చిన్న ముప్పారం,కోమటిపల్లి,ఇనుగుర్తి,తో పాటు నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి జెడ్పిహెచ్ఎస్ కు చెందిన 69 మంది బాలికలకు గెయిల్ ఇండియా లిమిటెడ్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఇనుగుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం సైకిళ్లు అందజేశారు.ఇనుగుర్తి హై స్కూల్ విద్యార్థినులకు 21, చిన్న ముప్పారం హై స్కూల్ విద్యార్థినులకు 20, కోమటిపల్లి పాఠశాల విద్యార్థినిలకు 11,మేచరాజుపల్లి విద్యార్థినులకు 17 సైకిళ్లు హుస్సేన్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని బాలికలు ఇతర గ్రామాల నుంచి లేదా గిరిజన తండాల నుంచి హైస్కూల్ కు రావాల్సి ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలగవద్దని వారు చదువు మధ్యలో ఆపవద్దని సైకిల్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులైన అబ్బాయిలకు సైతం సైకిళ్ళు పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.తల్లిదండ్రులు లకు బాలికలను చదువులో ప్రోత్సహించాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా వివిధ బ్యాంకులు చమురు సంస్థల నుంచి ఇప్పటికే వేలాదిమందికి లాప్టాప్ లు, సైకిల్స్, వివిధ గ్రామాలలో వాటర్ ప్లాంట్స్, రైతులకు స్ప్రే పంపులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి తమ్మడపల్లి కుమార్, తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు,ఎంపీడీవో పార్థసారథి,ఎంఈఓ వెన్న వెంకటరెడ్డి, హెచ్ఎం అమ్మ యాకయ్య, గెయిల్ ఇండియా లిమిటెడ్ అధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు దుంపల సందీప్, జిల్లా కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ, ఉపాధ్యాయుల హామీలను వెంటనే నెరవేర్చాలి

- టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా, నాన్చివేత ధోరణికి స్వస్తి పలికి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ డిమాండ్ చేశారు.శుక్రవారం వేములవాడ మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా పీఆర్సీని వెంటనే ప్రకటించి దసరాలోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలని అన్నారు.ప్రాథమిక పాఠశాలలపై ప్రభావం చూపుతున్న జీఓ 25ను సవరించాలని, జీఓ 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాయిదాలు, కాలయాపనకు తావులేకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, వేములవాడ మండల అధ్యక్షుడు కోల వినయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల బాబురాజు, సిరిసిల్ల మండల అధ్యక్షుడు పోతుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రాంపురం గ్రామపంచాయతీలో డీఎల్‌పీవో తనిఖీ

- పంచాయతీ రికార్డులు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై పరిశీలన



**ప్రజావాణి బయ్యారం, సెప్టెంబర్ 18:** బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీలో శుక్రవారం డీఎల్‌పీవో తనిఖీ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డీఎల్‌పీవో పంచాయతీ పరిపాలన, రికార్డుల నిర్వహణ, గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న వివిధ రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీకి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రజలకు అందాల్సిన పంచాయతీ సేవలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ప్రధాన రహదారులు, వీధులు, డ్రైనేజీలు, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, దోమలు, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలను కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్ణీత ప్రమాణాల ప్రకారం పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులను నిబంధనలకు అనుగుణంగా వినియోగిస్తూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలపై కూడా వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. డీఎల్‌పీవో తనిఖీ సందర్భంగా పంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీకి సంబంధించిన పలు అంశాలపై వివరాలు అందించారు. గ్రామంలో చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతి, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను వివరించారు. తనిఖీలో గుర్తించిన అంశాలపై అవసరమైన సూచనలు చేస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు పంచాయతీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డీఎల్‌పీవో సూచించారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా ఉంచేందుకు ప్రజల సహకారం కూడా అవసరమని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పంచాయతీ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొని డీఎల్‌పీవోకు గ్రామపంచాయతీకి సంబంధించిన వివరాలను అందించారు.

# డిజిటల్ యుగంలో అప్రమత్తతే రక్షణ: 1930 టోల్ ఫ్రీ నంబర్‌పై అవగాహన సదస్సు





**చెన్నారావుపేట సెప్టెంబర్ 18 ప్రజావాణి** ఆధునిక సమాజంలో డబ్బు సంపాదించడంతో పాటు దానిని కాపాడుకోవడం, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ రమేష్ స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా ముగ్దుంపురం గ్రామంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సహకారంతో మహిళలు, రైతులు, విద్యార్థులు మరియు యువతకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రిసోర్స్ పర్సన్ రమేష్ మాట్లాడుతూ --- సైబర్ నేరగాళ్లు రకరకాల యాప్‌లు, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ గేమ్స్ మరియు కుటుంబ సభ్యుల పేరుతో భయాందోళనలు సృష్టించి డబ్బులు కాజేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మోసపోయిన తక్షణమే (గోల్డెన్ అవర్ లో) ఉచిత టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే పోయిన సొమ్మును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. బ్యాంక్ అకౌంట్ ఓటిపి పిన్ నంబర్లు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ చెప్పవద్దని, సోషల్ మీడియాలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏ విధమైన బెదిరింపులకు భయపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని ధైర్యం చెప్పారు. మరో ముఖ్య అతిథి సేర్ఫ్ ఏపీఎం తిలక్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలపై పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. పీఎంజెజెబివై, పిఎంఎస్బివై,అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పిఎంఈజిపి,వంటి పథకాలను మహిళలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెట్ బ్యాంకింగ్ లాంటి సేవల వినియోగం మరియు సిబిల్ స్కోర్ ప్రాముఖ్యతను వివరించారు.?ఈ కార్యక్రమంలో సేర్ఫ్ సీసీ మాణిక్యం, వీఓలు జ్యోతి, రమ, తిరుమల, ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, కళాకారులు వంశీ, గణేష్, స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి..

- పాఠశాల స్థాయిలో విద్యతోపాటు క్రీడలలో మెలగాలి.
- విద్యార్థులను క్రీడాలలో రాణించేలా బాధ్యత మన అందరిదీ...
- బి. రాహుల్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి







**భద్రాచలం/మన ప్రజావాణి (సెప్టెంబర్ 18):** పాఠశాల స్థాయిలో విద్యార్థులకు విద్యతో పాటు వారిలోని క్రీడా స్ఫూర్తిని పెంపొందించాల్సిన బాధ్యత ఇటు ఉపాధ్యాయులకి అటు సమాజానికి ఎంతో ఉందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం రోజు భద్రాచలంలోని గురుకులం జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 70వ మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే వారి భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుందని, దీనిని గమనంలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సమిష్టిగా సహాయ సహకారాలు అందించాలని రాహుల్ పిలుపునిచ్చారు. పరిస్థితులకు అనుగుణంగా మనము కూడా మారాలని, ప్రస్తుత సమాజంలో వస్తున్న నూతన టెక్నాలజీని సక్రమముగా వినియోగించుకుంటూ మంచి సమాజానికి మనందరం భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు చదువు నేర్చుకుంటూ ఆటలలో రాణించాలని, ఏజెన్సీ భద్రాచలానికి అన్ని రంగాలలో ఒక ప్రత్యేకత సంతరించుకుందని దాన్ని మనందరం కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో మంచి పునాది కోసం గత సంవత్సరం నుండి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని ప్రాథమిక స్థాయి నుండి ప్రారంభించామని దీనికోసం ప్రతి ఉపాధ్యాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యతో పాటు విద్యార్థుల్లో క్రీడలు పై స్ఫూర్తి పెంపొందించుకోవడానికి పాఠశాల స్థాయి, మండల స్థాయి, జోనల్ స్థాయిలోను క్రీడలను నిర్వహించటం అభినందనీయమని ఆయన అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 70 వ మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఐటిడిఏ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. వెంకటేశ్వర్లు, రామచంద్రరావు, రాజా, శ్రీనివాసరావు, హేమలత, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.విరమణ తోపాటు పిడి, పీఈటీలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రైల్వే పాస్ లు పునరుద్ధరించాలి

- ఎస్టీ కమిషన్ హుస్సేన్ నాయక్ కు వినతి



**ప్రజావాణి,ఇనుగుర్తి:** జర్నలిస్టులకు రైల్వే పాస్ లు పునరుద్ధరించాలని కోరుతూ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు ఇనుగుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుంభం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జర్నలిస్టులకు రైల్వే పాసులు ఉండేవని వీటిని 2000 సంవత్సరం నుంచి సంబంధిత పాస్ లను తొలగించారని వెంటనే ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ దార్ల భాస్కర్,జర్నలిస్టులు వాసు దేవ గౌడ్,బొలగాని యాకయ్య గౌడ్,పెదగోని రాజు గౌడ్, గాడుదుల గణేష్ పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ పరీక్షలు వాయిదా

- విద్యార్థుల నిరసనల నేపథ్యంలో నిర్ణయం




**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 18:** ప్రభుత్వ పాలిటెక్నిక్ లో నిర్వహించాల్సిన పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ విషయాన్ని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు బూరం అభినవ్ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ సంస్థ కార్యదర్శి పుల్లయ్య ఆదేశాల మేరకు పరీక్షలను వాయిదా వేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించాల్సిన మొదటి మధ్యంతర పరీక్షలు వాయిదా పడ్డాయి. రెండో, మూడో సంవత్సరం విద్యార్థులకు నిర్వహించాల్సిన రెండో మధ్యంతర పరీక్షలనూ వాయిదా వేశారు. పాలిటెక్నిక్ లను నైపుణ్య విశ్వవిద్యాలయంలో విలీనం చేయవద్దని విద్యార్థులు కోరుతున్నారు. జీవో నంబరు 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లతో విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. పలు చోట్ల నిరసనలు చేపట్టారు. ధర్నాలు నిర్వహించారు. విద్యార్థుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ సంస్థ కార్యదర్శి తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. వాయిదా పడిన పరీక్షల కొత్త తేదీలను తరువాత ప్రకటించనున్నట్లు ప్రధానాచార్యుడు అభినవ్ తెలిపారు. విద్యార్థులు తదుపరి పరీక్షల తేదీల కోసం కళాశాల నుంచి వెలువడే అధికారిక ప్రకటనలను గమనించాలని సూచించారు.

# పెనుగొండ 'ఖేల్ జాతర'మైదానంలో మెరిసిన బాలకెరటాలు!

- 70వ ఎస్జిఎఫ్ఐ నెల్లికుదురు జోనల్ క్రీడల అట్టహాస ప్రారంభం!
- గురువుల శ్రమ.. తల్లిదండ్రుల మురిపెం.. 500 మంది క్రీడాకారుల గెలుపు పరుగు!
- క్రీడాకారులకు గ్రామపెద్దల 'అన్నదాత' హస్తం.. 'వేం ట్రస్ట్' బహుమతుల ప్రోత్సాహం!





**కేసముద్రం సెప్టెంబర్ 18,ప్రజావాణి.** ఆకుపచ్చని మైదానం.. ఆకాశమంత ఉత్సాహం.. గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న బుజ్జి పాదాలు! పెనుగొండ ఉన్నత పాఠశాల ప్రాంగణం నేడు మినీ ఒలింపిక్స్‌ను తలపించింది. విద్యార్థుల్లోని దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు 70వ ఎస్జిఎఫ్ఐ నెల్లికుదురు జోనల్ స్థాయి క్రీడోత్సవం అత్యంత వైభవంగా తెరలేచింది. స్థానిక సర్పంచ్ శ్రీమతి కంకల లక్ష్మీ కొమురయ్య, మహబూబాబాద్ జిల్లా ఎస్జీఎఫ్ఐ క్రీడల కార్యదర్శి వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి ఈ ఆటల పండుగను అధికారికంగా ప్రారంభించారు.

క్రమశిక్షణతో కూడిన పరుగు.. కేసముద్రం ఎంఈఓ అధ్యక్షత!.

ఈ ప్రతిష్టాత్మక క్రీడా వేడుకకు కేసముద్రం మండల విద్యాధికారి మరియు క్రీడల చైర్మన్ కాలేరు యాదగిరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కార్యదర్శి దామల్ల విజయ్ చందర్ వార్షిక నివేదికను సమర్పిస్తూ.. నెల్లికుదురు జోనల్ పరిధిలోని నలుమూలల నుండి దాదాపు 500 మంది క్రీడాకారులు, వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. మైదానంలో పిల్లలు ప్రదర్శిస్తున్న క్రమశిక్షణ, గెలుపు కోసం వారు పడుతున్న తపన చదువరులను, వీక్షకులను ఎంతగానో కట్టిపడేస్తోంది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ కంకల లక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ...క్రీడలు పిల్లల శారీరక దారుఢ్యానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, స్నేహభావ పెంపుదలకు ఎంతో తోడ్పడతాయి. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి మా పెనుగొండ గ్రామం ఆతిథ్యమివ్వడం మాకెంతో గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు.

గురువుల శ్రమకు తల్లిదండ్రుల సలాం.. "మా పిల్లలు బంగారు కొండలు!

ఈ క్రీడలను తిలకించడానికి వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి మురిసిపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మా పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా, మైదానంలో ఛాంపియన్లుగా మారుస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుల శ్రమ నిజంగా అభినందనీయం. ఉదయం, సాయంత్రం అని చూడకుండా పిల్లలకు శిక్షణ ఇచ్చి, వారిలో గెలుపు నమ్మకాన్ని నింపిన గురువులకు మేము రుణపడి ఉంటాం అంటూ ఉపాధ్యాయులను మనస్ఫూర్తిగా ప్రశంసించారు. ఈ జోనల్ స్థాయిలోనే కాకుండా.. మా పిల్లలు రేపు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించి, మన ప్రాంతం కీర్తిని దశదిశలా చాటాలి అని తల్లిదండ్రులు ఆకాంక్షించారు. సొంత ఊరికి వచ్చిన 500 మంది చిన్నారులను పెనుగొండ గ్రామ పెద్దలు కన్నబిడ్డల్లా ఆదరించారు. క్రీడాకారులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి లోటు రాకుండా గ్రామ పెద్దల ఉదారత్వంతో ఉచిత భోజన వసతిని అద్భుతంగా కల్పించారు. ఆటల పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచే బాలలకు వేం ట్రస్ట్ సౌజన్యంతో ప్రత్యేక బహుమతులను అందజేయనున్నారు. ఈ ప్రోత్సాహం పిల్లల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపింది. ఈ మహా క్రీడోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కంకల తిరుపతి, మాధవ పెద్ది ఉపేందర్ రెడ్డి, నలమాస శంకర్ లతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుల బృందం (డాక్టర్ కొమ్ము రాజేందర్, ప్రవీణ్, ప్రణయ్, రవికుమార్, లలిత, పద్మ, స్రవంతి, మహంకాళి వెంకటేశ్వర్లు, చాంప్లా నాయక్, నాగిరెడ్డి, శంకర్ నాయక్, కొమురయ్య, మధుకర్) మరియు పెనుగొండ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లలను ఉత్సాహపరిచారు. మైదానంలో దూసుకుపోతున్న ఈ బాల కెరటాలు భవిష్యత్తులో దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదగాలని మనసారా ఆకాంక్షిద్దాం!

# బయ్యారం చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలి

- మున్నేరు--పాలేరు లింక్ కెనాల్ జీవో 98 రద్దు చేయాలి
- అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించాలని కూనంనేని సాంబశివరావుకు వినతి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 18(ప్రజా వాణి)** బయ్యారం పెద్ద చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలని,రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న మున్నేరు--పాలేరు లింక్ కెనాల్‌కు సంబంధించిన జీవో 98ను రద్దు చేయాలని కోరుతూ సిపిఐ శాసనసభ పక్షనేత కూనంనేని సాంబశివరావుకు సిపిఐ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి,గార్ల మండల మాజీ వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్,సిపిఐ బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ తదితరులు కూనంనేని సాంబశివరావును కలిసి సమస్యల తీవ్రతను వివరించారు. బయ్యారం చెరువును రిజర్వాయర్‌గా మార్చడం ద్వారా పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతో పాటు, భూగర్భజలాల పెంపు, వ్యవసాయ అభివృద్ధికి దోహదపడుతుందని వారు తెలిపారు. మున్నేరు--పాలేరు లింక్ కెనాల్ జీవో 98 వల్ల రైతులు,ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ జీవోను రద్దు చేయాలని కోరారు. ఈ రెండు ప్రధాన ప్రజా సమస్యలను తెలంగాణ శాసనసభలో ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# గుండెల్లో కుమారుడి జ్ఞాపకం... విద్యార్థుల ఆకలి తీర్చిన మాస్టారు

- జయంత్ వర్ధన్ (లక్కీ) జన్మదినం సందర్భంగా పాఠశాలలో అన్నదానం





**చెన్నారావుపేట సెప్టెంబర్ 18 ప్రజావాణి** కనుమరుగైన కుమారుడి జ్ఞాపకాలను తోటి పిల్లల చిరునవ్వుల్లో వెతుక్కుంటూ, వారి ఆకలి తీర్చి తన ప్రేమను చాటుకున్నారు ఓ ఉపాధ్యాయుడు. చెన్నారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్ పోలేపల్లి రవి, తన ప్రియమైన కుమారుడు దివంగత పోలేపల్లి జయంత్ వర్ధన్ (లక్కీ) జన్మదినం (సెప్టెంబర్ 18) సందర్భంగా పాఠశాల విద్యార్థులందరికీ శుక్రవారం రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు పోలేపల్లి రవి మాట్లాడుతూ..నా కుమారుడు భౌతికంగా మాకు దూరమైనా, అతని జ్ఞాపకాలు ఎప్పటికీ అమరం. ఈ పాఠశాల విద్యార్థులందరిలో నా కొడుకునే చూసుకుంటున్నాను. రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులకు సేవ చేస్తూ లక్కీ జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలుపుకుంటాను, అని భావోద్వేగానికి లోనయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జయంత్ వర్ధన్ (లక్కీ) చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుడు రవి చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు కొనియాడారు.

# ఎంపీపీఎస్ బెక్కెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామికి

- బెక్కెం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఘన సన్మానం





**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 18** చిన్నంబావి మండల ఎంపీడీవో మరియు సీనియర్ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో, నూతన డీఎస్సీ – 2008, 2024 ద్వారా నూతనంగా ఉపాధ్యాయ బాధ్యతలు స్వీకరించి, అనతి కాలంలోనే విద్యార్థులకు చేరువై వారి విద్యాభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతున్న నూతన ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ అవార్డులలో భాగంగా లిఎంపీపీస్ బెక్కెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామికి మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ, బెక్కెం ఆధ్వర్యంలో రామస్వామిని ఘనంగా సన్మానించారు.

ముఖ్యఅతిథులుగా:. ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల ఇన్చార్జి – దేవని రమేష్ మాదిగ . ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల అధికార ప్రతినిధి – డిన్.సహదేవ్ మాదిగ ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల మండల ఇన్చార్జి దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ... "బెక్కెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రామస్వామి కి మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం మన గ్రామానికే గర్వకారణం, ఇది చాలా సంతోషంగా ఉంది" అని తెలిపారు. ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల అధికార ప్రతినిధి డిఎన్ సహదేవ్ మాదిగ మాట్లాడుతూ... రామస్వామి సార్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎమ్మెస్పి గ్రామ అధ్యక్షుడు బండారి ఓమేష్ చంద్ర మాదిగ మాట్లాడుతూ... "మన గ్రామ పాఠశాలఉపాధ్యాయునికి ఈ అవార్డు రావడం గ్రామానికే గర్వకారణం" అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో 7వ వార్డు మెంబర్ డి ఎన్ రాణి. ఎమ్మార్పీస్ బెక్కెం గ్రామ ఉపాధ్యక్షుడు జిక్కి నరసింహ మాదిగఎమ్మార్పీఎస్ బెక్కెం గ్రామ కోశాధికారి నాగపురి రాములు మాదిగ. ఎమ్మార్పీఎస్ బెక్కెం గ్రామ ప్రధాన కార్యదర్శి నీరడిఆంజనేయులు మాదిగ. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బండారి కురుమూర్తి మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పోషణ మాసోత్సవాలు



**రాయికల్, సెప్టెంబర్ 18 (ప్రజావాణి):** పోషణే ప్రగతికి మూలమనే నినాదంతో రాయికల్ మండలం రాజనగర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధా ఆధ్వర్యంలో పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో చేసిన వంటకాలు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి బలవర్ధకమైన ఆహార పదార్థాలతో ప్రదర్శన ఏర్పాటు చేసి, రక్తహీనతను జయించేందుకు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. అనంతరం సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ తల్లి గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు ఉన్న మొదటి వెయ్యి రోజులు బంగారు ఘట్టమని, ఈ సమయంలో అందించే పోషణే శారీరక, మానసిక ఎదుగుదలకు పునాది అని అన్నారు. ప్రతి తల్లి తన బిడ్డకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, పరిశుభ్రత పాటించడం కూడా ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యుడు రవి, అంగన్వాడీ టీచర్ ప్రమీల, ఆశా వర్కర్ జల, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజ వేడుకలు



**రాయికల్; సెప్టెంబర్ 18 (ప్రజావాణి)** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా జరుపుకున్నారు. శుక్రవారం గౌడ సంఘం భవనంలో గౌడ యూత్ ఆధ్వర్యంలో మహిళల సామూహిక కుంకుమ పూజలు అత్యంత వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు. వేద పండితులు రామకృష్ణ మాచార్యులు మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాన్ని అత్యంత నిష్టతో నిర్వహించారు. గౌడ కులానికి చెందిన మహిళలు సంప్రదాయ చీరలు, పసుపు కుంకుమలతో అమ్మవారి రూపంలో కళకళలాడుతూ పూజలో పాల్గొన్నారు. భవనమంతా భక్తిభావంతో మార్మోగి పోయింది. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ.. పరమ పవిత్రమైన వినాయక నవరాత్రుల్లో కుంకుమ పూజ చేయడం వల్ల స్త్రీలకు సౌభాగ్యం, కుటుంబానికి సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. కుంకుమ అనేది శక్తికి, సౌభాగ్యానికి ప్రతీక అని, ఇలాంటి సామూహిక పూజల వల్ల గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయని పేర్కొన్నారు. పూజ అనంతరం మహిళలందరికీ కుంకుమ, పసుపు, గాజులు, పండ్లు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గౌడ సంఘం పెద్దలు, గౌడ యూత్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు కృషి చేశారు. గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మూల స్తంభం తండాలో వైద్య శిబిరం.



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి శివారు మూల స్తంభం తండాలో ప్రజలు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. స్థానిక సర్పంచి మద్దెల బిక్షపతి గౌడ్ సందర్శించి ప్రజల ఆరోగ్యం పై ఆరా తీశారు. గిరిజనులు జ్వరాలతో బాధపడుతున్న సమస్యను గుర్తించి ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.సురేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన మండల వైద్యాధికారి సురేష్ శుక్రవారం సంబంధిత తండాలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తండావాసులు జ్వరాలు ఇతర సమస్యలు ఏవి ఉన్నప్పటికీ ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత ఆసుపత్రికి వెళ్లి ట్రీట్మెంట్ చేయించుకోవాలని సూచించారు. సమాచారం అందించిన వెంటనే స్పందించి వైద్య సిబ్బందిని పంపించిన డా. సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు తండావాసులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలో నాణ్యమైన కోడిగుడ్లు సరఫరా చేయండి

- నాసిరకం కోడిగుడ్లు సరఫరాపై ఏజెన్సీ యజమానులకు హెచ్చరిక
- డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన





**భద్రాచలం/మన ప్రజావాణి (సెప్టెంబర్ 18):** ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మెనూ ప్రకారము నాణ్యమైన భోజనంతో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందనీ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన అన్నారు. శుక్రవారం రోజు ఐటీడీఏ సమావేశం మందిరంలో 50 ఆశ్రమ పాఠశాలలు,14 వసతి గృహాలు, 22 పిఎంహెచ్ హాస్టల్స్ కు తాజా కోడిగుడ్లు సరఫరా చేయుటకు కమిటీ సభ్యులు, కోడిగుడ్లు సరఫరా చేసే ఏజెన్సీ దారుల సమక్షంలో టెండర్ బాక్స్ తెరిచి, టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు, పిఎంహెచ్ హాస్టల్స్ కు తాజా కోడిగుడ్లు సరఫరా చేయడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీదారులు దాదాపు 05 మంది టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు కోడిగుడ్లు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించిన అనంతరం, టెండర్దారులకు పలు సూచనలు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం తాజా కోడిగుడ్లు ఒకేసారి కాకుండా వారానికి మూడుసార్లు సరఫరా చేయాలని, ప్రతి ఇన్స్టిట్యూషన్ కు మినిస్టర్లు కాని, శాసనసభ్యులు కానీ, ఇతర ప్రముఖులు ఇన్స్టిట్యూషన్లో తనిఖీకి వెళ్ళినప్పుడు హెచ్ఎంల నుండి గాని, వార్డెన్ల నుండి గాని, విద్యార్థిని విద్యార్థుల నుండి గాని, నాసిరకమైన కోడిగుడ్లు సరఫరా అయినట్లు ఫిర్యాదు చేసినట్లు మా దృష్టికి వస్తే శాఖా పరమైన చర్యలతో పాటు,మూడు సంవత్సరాలపాటు ట్రైబల్ ఇన్స్టిట్యూషన్లలో ఎక్కడ టెండర్లు వేయకుండా బ్లాక్ చేయించడం జరుగుతుందని, నేను తనిఖీకి వెళ్ళినప్పుడు తాజా సరుకులు కాకుండా నాసిరకంగా ఉంటే వెంటనే పిఓ దృష్టికి తీసుకొని పోయి, సంబంధిత ఏజెన్సీ దారులకు అక్కడికక్కడే బ్లాక్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, వైరా ఇన్చార్జి ఏటీడీవో తిరుపతిరావు, హెచ్.ఎం, హెచ్. డబ్ల్యూఓ రాంబాబు, సిబ్బంది రామకృష్ణారెడ్డి, రంగయ్య, వీరభద్రం ,పాండు, ఏజెన్సీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య భద్రత-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత...

- చిన్నారుల ఆరోగ్యంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం.




**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 18 జిల్లా ప్రతినిధి** క్లోర్ఫెని రామైన్ మేలేట్ , ఫినైలెఫ్రైన్ హైడ్రోక్లోరైడ్ కలిగిన అన్ని ఫిక్స్ డోస్ కాంబినేషన్ మందులను నాలుగేళ్లలోపు పిల్లలకు వినియోగించకుండా కేంద్రం ఆంక్షలు విధించింది. ఈ రెండు పదార్థాలతో కూడిన మందుల తయారీ , విక్రయం , పంపిణీ పై కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా నోటిఫికేషన్ జారీ చేసింది.

**ప్యాక్ పై హెచ్చరిక తప్పనిసరి...**

తాజా ఆదేశాల ప్రకారం.. ఈ కాంబినేషన్తో కూడిన మందుల తయారీదారులు లేబుల్ , ప్యాకేజీ ఇన్సర్ట్ , ప్రచార సామగ్రిపై 'నాలుగేళ్లలోపు పిల్లలకు ఈ ఫిక్స్ డోస్ కాంబి నేషనన్ ను ఉపయో గించకూడదు' అనే హెచ్చరికను స్పష్టంగా ముద్రించాలి. ఈ నోటిఫికేషన్ అధికారిక గెజిట్లో ప్రచురితమైన తేదీ నుంచే అమల్లోకి వస్తుంది.

**2025 లోనే తొలిసారి ఆంక్షలు...**

ఈ నిర్ణయం పూర్తిగా కొత్తదేమీ కాదు. 2025 ఏప్రిల్ 15న కేంద్రం ఇదే క్లోర్ఫెనిరామైన్ మేలేట్- ఫినైలెఫ్రైన్ హైడ్రోక్లోరైడ్ కాంబినేషన్ పై ఆంక్షలు విధించింది. నిపుణుల కమిటీ , డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డు సిఫార్సు ల మేరకు నాలుగేళ్లలోపు పిల్లల్లో వీటి వినియోగం వల్ల ప్రమాదాలు ఉండొచ్చని , సురక్షితమైన ప్రత్యామ్నాయాలు అందు బాటులో ఉన్నాయని ప్రభుత్వం అప్పట్లో పేర్కొంది. తాజా చర్య ద్వారా గత ఆంక్షల పరిధి ని మరింత స్పష్టం చేస్తూ ఈ రెండు పదార్థాలు కలిగిన అన్ని సంబంధిత ఫిక్స్ డోస్ కాంబినేషన్ ఫార్ములాలకు నాలుగేళ్లలోపు పిల్లల విషయంలో ఇదే నిషేధం/ వినియోగ పరిమితిని వర్తింపజేశారు. ఈ కాంబినేషన్ వల్ల నాలుగేళ్లలోపు పిల్లలకు సంభావ్య ఆరోగ్యపరమైన ప్రమాదాలు ఉండవచ్చని నిపుణుల కమిటీ , డిటిఏబి అభిప్రాయ పడటంతో కేంద్రం తాజా నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా పిల్లలకు అందుబాటులో ఉన్న సురక్షితమైన ప్రత్యా మ్నాయాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. ఈ ఆంక్షలను డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ , 1940లోని సెక్షన్ 26 ఏ కింద ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం అమలు చేస్తోంది.

# జనరిక్.. బ్రాండెడ్ మందుల మధ్య వ్యత్యాసం ఏమిటి?

- అపోహలు వీడితే ఆరోగ్యానికి.. జేబుకు మేలు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 18, ప్రజావాణి:** అనారోగ్యానికి వైద్యం చేయించుకునే సమయంలో మందుల ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్నాయి. ఒకే ఔషధం పేరుతో వివిధ కంపెనీల మందులు మార్కెట్లో అందుబాటులో ఉండటంతో జనరిక్ మందులు, బ్రాండెడ్ మందుల మధ్య తేడాపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయి. జనరిక్ మందులు తక్కువ ధరలో లభిస్తాయంటే నాణ్యత కూడా తక్కువేనన్న అపోహ కొందరిలో ఉంది. అయితే ధరలో వ్యత్యాసం ఉన్నంత మాత్రాన ఔషధ నాణ్యతలోనూ అంతే తేడా ఉంటుందని భావించడం సరికాదని నిపుణులు చెబుతున్నారు.

**ఒకటే ఔషధం.. పేర్లు వేరు**

జనరిక్ మందు అంటే ఒక ఔషధంలోని క్రియాశీల పదార్థం (ఆక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్ – ఏ పి ఐ) ఆధారంగా విక్రయించే మందు. పేటెంట్ గడువు ముగిసిన తర్వాత అదే క్రియాశీల పదార్థాన్ని ఇతర తయారీదారులు కూడా ఉత్పత్తి చేసి విక్రయించవచ్చు. బ్రాండెడ్ జనరిక్ మందులు మాత్రం ఒక నిర్దిష్ట కంపెనీ బ్రాండ్ పేరుతో మార్కెట్లోకి వస్తాయి. అందువల్ల 'జనరిక్' అనేది తప్పనిసరిగా 'నాసిరకం' అనే అర్థం కాదు.

ఉదాహరణకు, ఒకే క్రియాశీల పదార్థంతో తయారైన రెండు మందుల్లో ఒకటి కంపెనీ బ్రాండ్ పేరుతో, మరొకటి జనరిక్ పేరుతో మార్కెట్లో ఉండవచ్చు. రెండింటి ఔషధ ప్రభావానికి సంబంధించిన ప్రధాన అంశం క్రియాశీల పదార్థం, దాని మోతాదు, ఔషధ నాణ్యత, తయారీ ప్రమాణాలు వంటి వాటిపై ఆధారపడి ఉంటుంది.

**మరి ధరలో ఇంత తేడా ఎందుకు?**

బ్రాండెడ్ మందుల ధర ఎక్కువగా ఉండటానికి తయారీ ఖర్చుతో పాటు పరిశోధన, మార్కెటింగ్, బ్రాండ్ ప్రచారం, పంపిణీ వ్యవస్థ వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. మరోవైపు, ఇప్పటికే విస్తృతంగా అందుబాటులో ఉన్న ఔషధాన్ని జనరిక్ తయారీదారులు ఉత్పత్తి చేయడం వల్ల కొన్ని సందర్భాల్లో తక్కువ ధరకు విక్రయించే అవకాశం ఉంటుంది. అయితే ప్రతి జనరిక్ మందు తప్పనిసరిగా బ్రాండెడ్ మందుకంటే ఒకే శాతం తక్కువ ధరలో ఉంటుందని చెప్పలేం. ఔషధం, కంపెనీ, మోతాదు, ప్యాక్ పరిమాణం, మార్కెట్ తదితర అంశాలను బట్టి ధర మారుతుంది. కాబట్టి ఒకే ఔషధంలోని వేర్వేరు బ్రాండ్లు, జనరిక్ ఉత్పత్తుల ధరలను పోల్చి చూడటం అవసరం.

**జనరిక్ మందులపై అపోహలు ఎలా తొలగించాలి?**

జనరిక్ మందులపై అవగాహన పెంచడంలో వైద్యులు, ఫార్మసిస్టులు, ప్రభుత్వ ఆరోగ్యశాఖ, ప్రజారోగ్య సంస్థల పాత్ర కీలకం. మందు పేరు మాత్రమే కాకుండా క్రియాశీల పదార్థం, మోతాదు, తయారీదారు, నాణ్యతా ప్రమాణాలు, గడువు తేదీ వంటి వివరాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి. వైద్యుడు సూచించిన మందును స్వయంగా మార్చుకోవడం మాత్రం సరికాదు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులకు ఉపయోగించే మందుల్లో బ్రాండ్ లేదా తయారీదారుని మార్చే ముందు వైద్యుడు లేదా అర్హత కలిగిన ఫార్మసిస్టును సంప్రదించాలి. తక్కువ ధర కోసం నాణ్యత లేని లేదా అనధికార వనరుల నుంచి మందులు కొనుగోలు చేయకుండా, చట్టబద్ధమైన ఫార్మసీల నుంచే మందులు తీసుకోవాలి.

**'చౌక' అంటే 'నాసిరకం' కాదు**

ప్రజల్లో బలంగా ఉన్న అపోహల్లో ప్రధానమైనది ఇదే. మందు ధర తక్కువగా ఉండటం ఒక్కటే దాని నాణ్యతకు కొలమానం కాదు. అదే సమయంలో 'జనరిక్' అనే పేరు ఉన్న ప్రతిదీ స్వయంచాలకంగా అత్యుత్తమ నాణ్యత కలిగినదని కూడా భావించకూడదు. మందు నాణ్యతను నియంత్రణ సంస్థల అనుమతులు, తయారీ ప్రమాణాలు, నాణ్యత పరీక్షలు, సరైన నిల్వ విధానం వంటి అంశాలతో కలిపి చూడాలి.

వైద్యుల సూచన.. ప్రజల అవగాహన అవసరం

జనరిక్ మందుల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెరిగితే చికిత్స ఖర్చును తగ్గించుకునే అవకాశాలు ఉంటాయి. అయితే ప్రతి రోగికి ఒకే విధానం వర్తించదు. వయసు, వ్యాధి తీవ్రత, ఇతర మందుల వినియోగం, అలర్జీలు, మోతాదు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వైద్యుడు మందును నిర్ణయిస్తారు. మొత్తంగా.. జనరిక్ మందులపై ఉన్న 'చౌక అంటే నాసిరకం' అనే అపోహను తొలగించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో వైద్యుడి సలహా లేకుండా మందులను మార్చకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటించే చట్టబద్ధమైన వనరుల నుంచే కొనుగోలు చేయడం అత్యంత ముఖ్యం. సరైన అవగాహనతో జనరిక్ మందుల వినియోగం ప్రజలకు చికిత్స ఖర్చు తగ్గించడంలో, ఆరోగ్య వ్యయాన్ని నియంత్రించడంలో ఉపయోగపడే అవకాశం ఉంది.

# 46 డివిజన్ మహా అన్న ప్రసాద వితరణ లో తోట దంపతులు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** 3 టౌన్ ప్రాంతంలోని 46వ డివిజన్ జూబ్లిపుర ప్రాంతంలో శ్రీ బాల గణేష్ 21వ వార్షికోత్సవ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 48వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు దంపతులు పాల్గొని గణనాథుని దర్శనం చేసుకొని పూజలో పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఆధ్యాత్మికశోభను ఉద్దేశించి తోట దంపతులు మాట్లాడుతూ అన్ని పండుగలలో కంటే ఈ వినాయకచవితి అత్యంత ఆధ్యాత్మికంగా దైవ భక్తితో వాడవాడలా గణనాథుని ప్రతిష్టాపన చేసి తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాలు చేస్తూ భక్తి పరమయ్యే శుభప్రదమైన రోజులని గత 21 సంవత్సరాలుగా బాల ఉత్సవ కమిటీ సభ్యులు అత్యంత ప్రతిష్టాత్మకంగా గణనాథుని ప్రతిష్టాపన చేసి తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుంకుమ పూజ, సరస్వతీ పూజ, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారని. వారికి ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటు విఘ్నాలను తొలగించే వినాయకుడు ప్రజలందరికీ సుఖశాంతులు ఆయురారోగ్యాలు, సకల సంపదలు కలగజేయాలని ఆ గణనాథుని వేడుకొని భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు చేతి శ్రీను, చేతి కృష్ణమోహన్, దండా శివరాం, శ్రీనాథ్, ఉపేందర్, హరికృష్ణ, సంతోష్, ధనుంజయ్, అశోక్ మరియు భక్తులు పాల్గొన్నారు.

# జీవో 97ను రద్దు చేయాలి

- వంటావార్పుతో పాలిటెక్నిక్ ఉద్యోగుల వినూత్న నిరసన
- రాజగోపాలపేటలో నల్లబ్యాడ్జీలతో 31వ రోజు భోజన విరామ నిరసన



**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 18:** ప్రభుత్వ పాలిటెక్నిక్ లను నైపుణ్య విశ్వ విద్యాలయంలో విలీనం చేసే ఉద్దేశంతో జారీ చేసిన జీవో నంబరు 97ను వెంటనే రద్దు చేయాలని పాలిటెక్నిక్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. జీవోను రద్దు చేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉద్యోగులు శుక్రవారం కళాశాల ఆవరణలో వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్న రీతిలో నిరసన తెలిపారు.ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ లను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న నైపుణ్య విశ్వవిద్యాలయంలో విలీనం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. జీవో నంబరు 97 వల్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ఉనికికి ముప్పు ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుపైనా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను నైపుణ్య విశ్వవిద్యాలయంలో విలీనం చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. జీవో నంబరు 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసిందని వారు తెలిపారు. అయితే కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప జీవోను రద్దు చేస్తామని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించడం లేదని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు.

విద్యా వ్యవస్థను, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో దశలవారీగా నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వైఖరి సరికాదు**

రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించారు. శుక్రవారం 31వ రోజు భోజన విరామ నిరసన నిర్వహించారు. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేనను కలిసేందుకు వెళ్లిన ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులతో అనుచితంగా ప్రవర్తించారని ఉద్యోగులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై కమిషనర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి సంఘానికి కమిషనర్ కన్వీనర్‌గా ఉన్నారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో తమ సమస్యలను వివరించేందుకు ఆమెను కలిసేందుకు వెళ్లామని పేర్కొన్నారు. తమ అభ్యంతరాలు, వివరణలను పూర్తిగా తెలుసుకోకుండానే తమతో అనుచితంగా మాట్లాడారని ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా కమిషనర్ తమను ఉద్దేశించి చేసినట్లు చెబుతున్న వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. కమిషనర్ తన వైఖరిని మార్చుకోవాలని కోరారు. ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**నిరసనలు కొనసాగిస్తాం**

జీవో నంబరు 97 రద్దుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని ఉద్యోగులు తెలిపారు.పాలిటెక్నిక్ కళాశాలలను నైపుణ్య విశ్వవిద్యాలయంలో విలీనం చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. జీవో నంబరు 97ను రద్దు చేసే వరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# వివాదాస్పద పుస్తకంపై నిరసన.. హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం

- అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసన
- కౌటాలలో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం
- చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని వినతి
- పుస్తక ఆవిష్కరణ నిలిపివేయాలని తహసీల్దార్‌కు మెమొరాండం



**కొమురంభీమ్/కౌటాల, సెప్టెంబర్ 18 (ప్రజావాణి ప్రతినిధి):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ హమారా ప్రసాద్‌పై కౌటాల మండల కేంద్రంలో బహుజన సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ప్రధాన రహదారిపై ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేద్కర్‌ను కించపరిచేలా పుస్తకం రచించడాన్ని నిరసిస్తూ, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. వివాదాస్పద పుస్తక ఆవిష్కరణను నిలిపివేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సామాజిక సామరస్యానికి విఘాతం కలిగించే ప్రచారాన్ని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గరిడేపల్లిలో ఘనంగా SGF కబడ్డీ పోటీలు

- ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా క్రీడా పోటీలు ప్రారంభం



**గరిడేపల్లి, సెప్టెంబర్ 18(ప్రజావాణి)** గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హుజూర్నగర్ నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 బాల బాలికల కబడ్డీ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని, పోటీలను ప్రారంభించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆమె ఆకాంక్షించారు.హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన అండర్-14, అండర్-17 బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా కబడ్డీ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్, గ్రామ సర్పంచులు, నియోజకవర్గస్థాయి పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు (పిఈటిలు), గరిడేపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలను వేధిస్తే జైలు తప్పదు...!

- పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష.
- సిరిసిల్ల పోక్సో కోర్టు సంచలన తీర్పు.. నేరస్థులకు గట్టి హెచ్చరిక
- వివరాలను వెల్లడించిన ఎస్పీ మహేష్ గితే



**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడికి సిరిసిల్ల పోక్సో కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష, రూ. 1,000 జరిమానా విధించింది. శుక్రవారం పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధికా జైస్వాల్ తీర్పు వెల్లడించారు.ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై మధ్యప్రదేశ్‌కు చెందిన చతుర్ సింగ్ మున్నా లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాలిక తండ్రి ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఎల్లారెడ్డిపేట్ సీఐ బన్సీలాల్ కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. అప్పటి డీఎస్పీ చంద్రశేఖర్ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల 19 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువైనట్లు నిర్ధారించి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ. 1,000 జరిమానా విధించారు.

**నేరస్థులకు స్పష్టమైన హెచ్చరిక**

ఈ తీర్పు బాలికలు, మహిళలపై నేరాలకు పాల్పడే వారికి గట్టి హెచ్చరికగా నిలిచింది. చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని, నేరం చేసిన వారు ఎవరైనా శిక్ష తప్పదని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.

మహిళలు, యువతులు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. నేరాన్ని దాచిపెట్టడం వల్ల నేరస్థులకు ధైర్యం వస్తుందని, వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయడం ద్వారా మరింత మందిని రక్షించవచ్చని తెలిపారు.

**కృషి చేసిన అధికారులకు ఎస్పీ అభినందనలు**

నిందితుడికి శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు, ప్రాసిక్యూషన్ నిర్వహించిన అప్పటి, ప్రస్తుత డీఎస్పీలు చంద్రశేఖర్, నాగేంద్రచారి, సీఐలు బన్సీలాల్, వెంకటేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రవణ్ యాదవ్, ఎల్లారెడ్డిపేట్ ఎస్ఐ రమేష్, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల, భరోసా సెంటర్ లీగల్ సపోర్ట్ పర్సన్ లహరికను ఎస్పీ అభినందించారు.

# దరఖాస్తుల ఎంక్వయిరీలో ఎంపీడీవో పణి చంద్ర



**ప్రజావాణి శాయంపేట** గత నెలలో పింఛన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్ లబ్ధిదారుల కోసం తీపి కబురు అందించిన విషయం తెలిసిందే. అందులో వితంతువు ఒంటరి మహిళలు వంటి ప్రధానమైన పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దీంతో కొత్త పింఛన్దారులు తమ దరఖాస్తులను గ్రామాల వారీగా అధికారులకు సమర్పించారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో అధికారులు పొందుపరచడం జరిగింది. ఆన్లైన్ ప్రక్రియ 16వ తేదీ ముగియడంతో వచ్చిన దరఖాస్తుల వివరాల ప్రకారం అధికారులు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి విచారణ చేపడుతున్నారు. ఈ విచారణ అనంతరం నిజమైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వానికి ఒక నివేదిక ఇవ్వనున్నట్లు ప్రత్యేక అధికారి కవిత ఎంపీడీవో ఫణి చంద్ర స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక కార్యదర్శి రాజారామ్ గ్రామపంచాయతీ సిబ్బంది కర్ణాకర్ పాల్గొన్నారు.

# చండూర్ పోలీస్ స్టేషన్,సర్కిల్ ఆఫీస్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్..

- పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలి -- జిల్లా ఎస్పీ..





**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ శుక్రవారం చండూర్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ ను వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న జిల్లా ఎస్పీ కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డు గదులు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల్ కేసులు, కోర్టు కేసుల వివరాలను పరిశీలించి, కేసుల దర్యాప్తు పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి, నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. అలాగే స్టేషన్‌లోని క్రైమ్ రిజిస్టర్, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, సీడీ ఫైల్స్, కోర్టు కేసుల రికార్డులు, స్టేషన్ రికార్డులు, బీట్ బుక్స్ తదితర రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, గతంలో నేరాలు జరిగిన ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను గౌరవంగా విని, చట్టపరమైన పరిధిలో తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా నివారణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చోట్ల బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ను మరింత పటిష్టం చేసి నేరాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన అంశాలను కూడా జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులు, సెలవులు, వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకుని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. ఈ వార్షిక తనిఖీలో ఎస్పీ వెంట నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, చండూర్ సీఐ రాము, డి.సి. ఆర్.బి సిఐ శ్రీను నాయక్, ఎస్.ఐ శివకుమార్ సంబంధిత పోలీస్ అధికారులు, చండూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు..

# ప్రజాసంఘాలఆధ్వర్యంలోఘనంగా పెరియార్ 147వ జయంతి వేడుకలు

- పెరియార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు సామాజిక విశ్లేషకులు



**జమ్మికుంట సెప్టెంబర్ 18 (ప్రజావాణి)**పెరియార్ ఈవీ రామసామి 147 వ జయంతి సందర్భంగా ప్రజా సంఘాలు మేధావులు కలిసి జమ్మికుంట పట్టణంలోనీ సహచర హాస్పిటల్ లో పెరియార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారుఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఉన్న సామాజిక విశ్లేషకులు మాట్లాడుతూ పెరియార్ చారిత్రక పాత్రను కొనియాడారుపెరియార్ తన నిండు జీవితాన్నంతా సుదీర్ఘమైన సామాజిక ఆత్మగౌరవ పోరాటాల్లోనే గడిపాడని అన్నారుస్వాతంత్ర్య పోరాటం ఆత్మగౌరవ పోరాటం మహిళా విముక్తి కులవ్యవస్థతో జరిగే అణచివేత దక్షణాదిపై ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం తమిళ భాషా సంస్కృతి పరిరక్షణ బ్రాహ్మణేతరులకు రిజర్వేషన్ల కల్పన వంటి ఎన్నో అంశాలపైన పెరియార్ బలమైన ముద్ర ఉందని ప్రస్తుతించారు పెరియార్ ది సామాజిక విశ్లేషణలో తత్వవేత్తల స్థాయి రాజకీయాల్లో పోరాటాల్లో ప్రజలను కదిలించడంలో రాడికల్ స్వభావమని అన్నారుపెరియార్ పైన తమిళేతర రాష్ట్రాల్లో బాగా దుష్ప్రచారం జరిగిందనీ, అవేవీ నిజం కాదని, తమిళనాడులో వర్గాలకతీతంగా ఆ రాష్ట్ర ప్రజలందరికీ పెరియార్ ఎట్లా ఆరాధ్యుడయ్యాడో అధ్యయనం చేయాల్సిన అవసరం దేశంలో ఈ రోజు మరింత ఎక్కువగా ఉందని వారన్నారుఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎస్ తిరుపతయ్య, విద్యావేత్త డాక్టర్ పుల్లూరి సంపత్ ద్రావిడ సాహిత్య, సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపకులు కవి వాగ్గేయ కారులు రామంచ భరత్ బీఎస్పీ సీనియర్ నాయకులు మారేపల్లి మొగిలయ్య డాక్టర్ అంబాల ప్రభాకర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు ఎస్ అచ్యుత్ కుమార్ ఉపాధ్యాయులు ఆవాల నరహరి మారముల ప్రభు జగన్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం

- హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు







**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 18, ప్రజావాణి:** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల స్థాయి సమీక్షా సమావేశంలో నిర్ణయించారు. శుక్రవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి పెద్దపల్లి ఈఈఎంబి, మంథని ఎంపీపీ ప్రత్యేకాధికారి కె.పూర్ణచందర్ అధ్యక్షత వహించారు. ఎంపీడీఓ కె.శ్రీజారెడ్డి, ఎంఆర్ఓ ఆరిఫుద్దీన్‌తో పాటు 26 మంది సర్పంచులు, 22 మంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.గ్రామ సమస్యలపై విస్తృత చర్చ సర్పంచులు తమ గ్రామాల్లోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి వసతుల కొరత, విద్యార్థుల నమోదు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉపాధ్యాయులు, ఆయాల ఖాళీలు, గ్రామాల్లో బెల్టు షాపుల నివారణ వంటి అంశాలపై చర్చించారు. అలాగే చేయూత కొత్త పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, జలసిరి పథకం, సాగునీటి కాలువల ఆక్రమణలు, స్వచ్ఛత సేవా కార్యక్రమాలు, రెవెన్యూ సంబంధిత సమస్యలను సర్పంచులు ప్రస్తావించారు.

సమస్యల పరిష్కారానికి చర్యలుసర్పంచులు లేవనెత్తిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు సానుకూలంగా స్పందించారు. ఆయా సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు.

# అక్షర యోధుడు ఊడుగుల సత్యనారాయణ గౌడ్ మృతి తీరని లోటు

● మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్



**చెన్నారావుపేట సెప్టెంబర్ 18 ప్రజావాణి** విద్యను ఆయుధంగా మలచి వేలాది మంది జీవితాల్లో జ్ఞానదీపాలు వెలిగించి, ప్రజాసేవే పరమావధిగా జీవించిన బహుముఖ ప్రజ్ఞాశాలి, వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గడ్డ పుత్రరత్నం ఊడుగుల సత్యనారాయణ గౌడ్ (64) ఇటీవల అనారోగ్యంతో శివైక్యం చెందారు. ఆయన భౌతికకాయం లేని లోటు తీర్చలేనిదని తెలుసుకున్న బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, తన మిత్రబృందంతో కలిసి శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి భావోద్వేగంతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ స్వర్గీయ ఊడుగుల కొమ్మాలు ఆశయాలను పుణికిపుచ్చుకున్న సత్యనారాయణ గౌడ్, నాడే బీఎస్సి, బీఈడి పూర్తి చేసి విద్యావేత్తగా మారారన్నారు. నలభై ఏళ్ల క్రితమే హనుమకొండ బాలసముద్రం నడిబొడ్డున 'లిటిల్ స్టార్ పబ్లిక్ స్కూల్'ను స్థాపించి, కార్పొరేట్ చదువులు లేని ఆ రోజుల్లోనే గ్రామీణ, పట్టణ ప్రాంతాల పేద విద్యార్థులకు ఆంగ్ల విద్యను అందుబాటులోకి తెచ్చిన విద్యాదాత అని కొనియాడారు. ఆయన వద్ద చదువుకున్న వేలాది మంది నేడు దేశవిదేశాల్లో ఉన్నత పదవుల్లో స్థిరపడటమే ఆయన అందించిన గొప్ప కానుక అని గుర్తుచేశారు. రాజకీయాల్లోనూ తనదైన ప్రత్యేక శైలిని ప్రదర్శించిన సత్యనారాయణ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘ సేవలు అందించారని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షతో టీఆర్ఎస్ పార్టీలో చేరి రాష్ట్రస్థాయి నాయకునిగా ఎదిగారన్నారు. నర్సంపేట నియోజకవర్గం నుండి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగి ప్రజాదరణ పొందడమే కాకుండా, ఎన్నికల ఇన్‌ఛార్జిగా నర్సంపేట రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీ ఎయిడెడ్, అన్-ఎయిడెడ్ స్కూల్స్ అసోసియేషన్ క్రియాశీల సభ్యుడిగా, గోపా (గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్) ఫౌండర్ మెంబర్‌గా గౌడ సమాజ పురోగతికి, ఉపాధ్యాయుల హక్కుల పోరాటాలకు నిరంతరం శ్రమించారని కీర్తించారు. సత్యనారాయణ గౌడ్ తోబుట్టువులు శ్రీను, వివేక్, వేణు, శ్రవణ్ లలో... సోదరుడు వేణు ఊడుగుల (విరాటపర్వం, నీది నాది ఒకే కథ ఫేమ్) టాలీవుడ్‌లో ప్రముఖ స్టార్ డైరెక్టర్, నిర్మాతగా గుర్తింపు పొందడంతో వీరి కుటుంబ ప్రతిష్ట సామాజికంగా, సాంస్కృతికంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరిందన్నారు. సత్యనారాయణ గౌడ్ సతీమణి సరోజన, కుమారులు చైతన్య, గౌతమ్‌లు హైదరాబాద్‌లో స్థిరపడినప్పటికీ తమ పురిటిగడ్డ ఉప్పరపల్లితో బంధాన్ని వీడలేదని గుర్తుచేసుకున్నారు.?ఆయన మరణం ఉప్పరపల్లి గ్రామానికి, నర్సంపేట నియోజకవర్గానికి మరియు విద్యారంగానికి పూరించలేని లోటని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు గుండె నిబ్బరాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ నివాళి కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గ్రామానికి చెందిన బంధుమిత్రులు, అభిమానులు పాల్గొని సత్యనారాయణ గౌడ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్సీ దండే విఠల్

- కాగజ్‌నగర్‌లో మండల సమీక్ష సమావేశం
- హాజరైన ఎమ్మెల్సీ దండే విఠల్, గ్రంథాలయ చైర్మన్ కామ్డే అనిల్
- గ్రామాల వారీగా అభివృద్ధి పనులపై సమీక్ష
- సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు
- సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం



**కొమురంభీం/కాగజ్‌నగర్, సెప్టెంబర్ 18, (ప్రజావాణి ప్రతినిధి):** మండలంలోని అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ దండే విఠల్ సూచించారు. కాగజ్‌నగర్ మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన మండల సమీక్ష సమావేశానికి ఆయనతోపాటు ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కామ్డే అనిల్ హాజరయ్యారు. గ్రామాల వారీగా కొనసాగుతున్న పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్సీ సూచించారు. నిర్ణీత గడువులో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు.

# వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు..

● అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ఈర్ల నితీష్ శ్రీకాంత్, ఈర్ల ప్రశాంత్





**అమీన్పూర్, సెప్టెంబర్ 18 (ప్రజావాణి):** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బీరంగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పటేల్‌గూడ మాజీ సర్పంచ్ ఈర్ల నితీష్ శ్రీకాంత్, బీఆర్ఎస్ యువ నాయకుడు ఈర్ల ప్రశాంత్ సందర్శించారు. ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ వినాయకుడి ఆశీస్సులు ఉండాలని, ఆయు రారోగ్యాలు, సుఖసంతోషా లు, శాంతి సమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, స్థానిక యువకులు, భక్తులతో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఉత్సవాల నిర్వహణలో యువత, స్థానిక ప్రజల భాగస్వామ్యం అభినందనీయమన్నారు. విఘ్నాలను తొలగించే శ్రీ గణనాథుడి కృపతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, వినాయక మండపాల కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి

- గార్ల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి
- రైతుల ప్రస్తుత పంట రుణాలను మాఫీ చేయాలి
- వడ్డీ లేని కొత్త రుణాలు ఇవ్వాలి
- రైతులు,వ్యవసాయ కూలీలకు ప్రత్యేక కరువు ప్యాకేజీ ప్రకటించాలి
- ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 18(ప్రజా వాణి)** ప్రభుత్వానికి రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితిపై ఏమాత్రం పట్టినట్లుగా లేదని తక్షణమే కరువు సహాయ చర్యలు చేపట్టి కరువు నివారణ చేపట్టాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ పూర్వ రాష్ట్ర నాయకులు జీ.సక్రు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం గార్ల స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శారదకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు ప్రసంగిస్తూ,ఎల్ నీనో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని జూన్ నుండి ఇప్పటివరకు పడవలసిన సాధారణ వర్షపాతం కంటే 22.5శాతం తక్కువగా పడిందని దీనితో సకాలంలో వెయ్యవలసిన పంటలు వర్షాలు రాక రైతులు పంటలు వేసుకునే పరిస్థితి రాలేదని వారన్నారు. రాష్ట్రంలోని మొత్తం 621 మండలాలకు గాను 376 మండలాలు కరువు బారిన పడ్డాయని భూగర్భ జలాలు తగ్గిపోయి బావులలో బోర్లలో నీళ్లు అడుగంటుతున్నాయని రాష్ట్రంలో మొత్తం సాధారణ సాగు ఒక కోటి 32 లక్షల 38వేల 446 ఎకరాలు కాగా ఈ సంవత్సరం ఒక కోటి 22 లక్షల 70 వేల 185 ఎకరాలలోనే సాగు చేశారని గత సంవత్సరం కంటే వరి సాగు 12 లక్షల ఎకరాలు తగ్గిందని పత్తి ఇతర మెట్ట పంటలు పూత కథ దశకు వస్తున్న సెప్టెంబర్ నెలలో మరి తక్కువ వర్షాలు పడడం వలన భూమిలో తేమ తగ్గి పైర్ల ఎదుగుదల కూడా ఆగిపోయిందని పరిస్థితి ఇలాగే కొనసాగితే వరితో సహా వేసిన పైర్లన్నీ ఎండిపోతాయని వర్షం పడకపోతుందా అనే ధీమాతో వేలకు వేలు అప్పుచేసి పెట్టుబడులు పెట్టిన చిన్న సన్నకారు రైతులు ప్రస్తుత వర్షాభావ పరిస్థితిని చూసి తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ముంచుకొస్తున్న కరువు ప్రమాదాన్ని గుర్తించి రైతు కూలీలను రక్షించడానికి కార్యాచరణ చేపట్టవలసిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం కరువు పరిస్థితిని అంచనా వేయడానికి అధికారులను ఆదేశించి యుద్ధ ప్రతిపాదికన సమగ్ర సర్వే చేయించి కరువు సమస్యపై అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కరువు సహాయక ప్రణాళికను రూపొందించి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవడానికి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మట్టపల్లి వీరభద్రం,మండల అధ్యక్షులు ఎం.మాన్య, రాములు, గోట్టిపర్తి రమణ,ఇర్రి రవి, కుసుని బాబురావు,జి. మాధవరావు,వై.రుక్మారావు, కొంగ యాదగిరి,మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

● జడ్పీ సీఈవో గౌతంరెడ్డి





**రాయికల్, సెప్టెంబర్ 18 (ప్రజావాణి):** రాయికల్ మండలంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. ఇందులో భాగంగా మండలంలోని రామోజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా పరిషత్ సీఈఓ, రాయికల్ మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం పాఠశాలకు చేరుకున్న సీఈఓ నేరుగా వంటగదిలోకి వెళ్లి మధ్యాహ్న భోజనం కోసం నిల్వ ఉంచిన బియ్యం, కూరగాయలు, నూనె, ఇతర సరుకుల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. వంట చేసే విధానం, పరిశుభ్రతను గమనించారు. విద్యార్థులు భోజనం చేసే ప్రదేశం, చేతులు కడుక్కునే యూనిట్, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, పాఠశాల ప్రాంగణం మొత్తం కలియదిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు,పాఠశాల సిబ్బందికి ఐదు ప్రధాన అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వంటగదిలో ఎప్పుడూ పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని, గోడలు, పైకప్పుకు అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. పిల్లలు చేతులు కడుక్కునే ప్రదేశం వద్ద నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు శాశ్వత సోక్ పిట్ లను నిర్మించాలని సూచించారు. విద్యార్థుల రక్షణ దృష్ట్యా అసంపూర్తిగా ఉన్న పాఠశాల ప్రహరీ గోడ పనులను ఉపాధి హామీ నిధులతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓను ఆదేశించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు,హాజరు పట్టికలు,ఇతర రికార్డులన్నీ రోజువారీగా నవీకరించి పారదర్శకంగా ఉంచాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వారపు మెనూ చార్ట్ ప్రకారం విద్యార్థులకు గుడ్లు, పోషక విలువలున్న కూరగాయలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యమని, ఇందులో నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి,సర్పంచ్ బెజ్జంకి మోహన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశాఖలో సమాచారం గోప్యమేనా..?

- మండల వైద్యాధికారిపై డీఎంహెచ్‌వోకు జర్నలిస్టుల ఫిర్యాదు
- ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం మీడియాకు ఎందుకు ఇవ్వడం లేదు?
- ప్రజలకు చేరాల్సి న సమాచారాన్ని అడ్డుకుంటున్నారంటూ ఆరోపణలు



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18 ప్రజావాణి** ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాల్సిన అధికారులు.. ఆ కార్యక్రమాల సమాచారాన్ని స్థానిక మీడియాకు అందించడం లేదనే ఆరోపణలు ఎల్లారెడ్డిపేట మండలంలో చర్చనీయాంశంగా మారాయి. ఈ అంశంపై మండలానికి చెందిన జర్నలిస్టులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి (డీఎంహెచ్‌వో) నేరుగా ఫిర్యాదు చేశారు. మండల వైద్యాధికారి సరియా అంజుమ్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, ప్రజలకు అందించే సేవలకు సంబంధించిన కార్యక్రమాల సమాచారం జర్నలిస్టులకు ముందుగా ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాలే అయినప్పుడు సమాచారం ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారు? అనే ప్రశ్నను జర్నలిస్టులు లేవనెత్తారు. ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు, సేవల గురించి ప్రజలకు తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, సమాచారం అందకపోతే ప్రజలకు చేరాల్సిన అవగాహన దెబ్బతింటుందని తెలిపారు.

డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు.. అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి

మండల స్థాయిలో నిర్వహించే ప్రతి వైద్య ఆరోగ్య కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని మీడియాకు సమయానుకూలంగా అందించేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని జర్నలిస్టులు డీఎంహెచ్‌వోను కోరారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పారదర్శకత ఉండాలని, మీడియాకు సమాచారం అందించడంలో వివక్షకు తావులేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఇకపై సమాచారం ఇస్తాం: మండల వైద్యాధికారి

జర్నలిస్టుల ఫిర్యాదుపై మండల వైద్యాధికారి సరియా అంజుమ్ స్పందిస్తూ.. ఇకపై మండలంలో నిర్వహించే ప్రతి వైద్య ఆరోగ్య కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని జర్నలిస్టులకు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు సమాచారం ఎందుకు అందలేదన్న ప్రశ్నకు సమాధానం ఏంటి..? ఇకపై ఇచ్చిన హామీ ఎంతవరకు అమలవుతుందో చూడాలి. ప్రభుత్వ వైద్య ఆరోగ్య కార్యక్రమాల సమాచారం ప్రజలకు చేరేలా అధికారులు చొరవ చూపాలని జర్నలిస్టులు కోరుతున్నారు.

# 22-ఏ భూములపై వాస్తవాలు వెలుగులోకి తేవాలి : టీపీసీసీ స్పోక్ పర్సన్ నూక కిరణ్ యాదవ్

- పదేళ్లలో వందల ఎకరాలు ఎలా? - భూముల లెక్క తేల్చాలి
- డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ
- ఫామ్‌హౌస్‌లు, ధరణి భూములపై లెక్క తేల్చాలి - శ్వేతపత్రం విడుదల చేయాలి



**జనగామ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 18(ప్రజావాణి):** ఉద్యమ సమయంలో సెంటు భూమి కూడా లేని వారు పదేళ్ల కాలంలో వందల ఎకరాల భూములకు ఎలా అధిపతులయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన భూములు, ఫామ్‌హౌస్‌ల విస్తీర్ణం, కొనుగోళ్లు, బదలాయింపులపై ప్రజల్లో ఉన్న సందేహాలను అధికారిక రికార్డుల ఆధారంగా నివృత్తి చేయాలని కోరారు.

ధరణి, 22-ఏ భూములపై సమగ్ర విచారణ:

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ అమలు, వీఆర్వో వ్యవస్థ రద్దు నేపథ్యంలో భూ రికార్డుల్లో జరిగిన మార్పులపై సమగ్ర పరిశీలన అవసరమని పేర్కొన్నారు. 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల పాత రికార్డులు, ప్రస్తుత రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలు, రెవెన్యూ పత్రాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.

పల్లా, ముత్తిరెడ్డి, ఎర్రబెల్లి ఆస్తుల లెక్కలు తేల్చాలి - డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్:

వైటీడీఏ మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు రాజకీయాల్లోకి రాకముందు ఉన్న ఆస్తులు, ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించిన ఆస్తులను పోల్చి చూడాలన్నారు.

ఎన్నికల అఫిడవిట్ ఆధారంగా:

ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి - 2014లో రూ. 42.38 కోట్లు, 2018లో రూ. 41.83 కోట్లు, ఎర్రబెల్లి దయాకర్ రావు - 2014లో రూ. 2.47 కోట్లు, 2018లో రూ. 8.12 కోట్లు, 2023లో రూ. 12.63 కోట్లు ఆస్తులు ప్రకటించినట్లు తెలిపారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముత్తిరెడ్డి, ఎర్రబెల్లి ఆస్తుల వివరాలను అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

"నాలుగైదు వేల ఎకరాల లెక్క చెప్పాలి" - నూక కిరణ్ యాదవ్:

పీసీసీ స్పోక్స్ పర్సన్ నూక కిరణ్ యాదవ్ మాట్లాడుతూ, 22-ఏ భూముల ప్రస్తుత పరిస్థితిపై స్పష్టత అవసరమన్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని భూములపై వస్తున్న ఆరోపణలను రికార్డుల ఆధారంగా పరిశీలించాలని, అక్రమాలు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

జనగామ నియోజకవర్గం, ఉమ్మడి వరంగల్ ప్రాంతంలో భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, ప్రతి ఎకరానికి సంబంధించిన పాత-కొత్త రికార్డులను పరిశీలిస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి, జగదీష్ చంద్రారెడ్డి, కీసర దిలీప్ రెడ్డి, దోర్నాల వెంకటేశ్వర్లు, లోకుంట్ల ప్రవీణ్, బడికె ఇందిర, మాజిద్ అప్సర్, సీసా ప్రదీప్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి నరేందర్ పవర్, తదితరులు పాల్గొన్నారు.

# 22(ఏ) భూములపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

● సత్యం శ్రీరంగం

**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 18 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** 22(ఏ) నిషేధిత భూముల విషయంలో బీఆర్ఎస్ నేతలు ప్రజలను గందరగోళానికి గురిచేసేలా దుష్ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ఆరోపించారు. సంగారెడ్డిలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకొచ్చిన సమయంలో 22(ఏ) జాబితాలో 22.93 లక్షల ఎకరాలను చేర్చిందని సత్యం శ్రీరంగం ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విస్తీర్ణాన్ని 7 లక్షల ఎకరాలకు తగ్గించామని, ప్రస్తుతం 22(ఏ)లో 3.75 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. అయితే కేటీఆర్, హరీష్ రావు కోటి ఎకరాలు 22(ఏ)లో ఉన్నట్లు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

**బీఆర్ఎస్ హయాంలో భూముల దోపిడీ జరిగిందని ఆరోపణ**

తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధరణిని అడ్డుపెట్టుకుని అసైన్డ్ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని సత్యం శ్రీరంగం ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు అక్రమంగా సృష్టించిన పట్టాలు, దోచుకున్న భూములకు సంబంధించిన వివరాలను త్వరలో



బయటపెడతామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భారీగా ఖర్చు చేసి రాష్ట్రంపై అప్పుల భారం మోపారని విమర్శించారు. అప్పుల భారం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు.

**దళితులను అవమానించారని ఆరోపణ**

ఫామ్‌హౌస్ ముందు డప్పులు వాయించిన దళితులను అవమానించేలా రహదారులను పసుపు నీళ్లతో శుద్ధి చేశారని ఆయన ఆరోపించారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు.



**బీజేపీ--బీఆర్ఎస్‌పై విమర్శలు**

బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, బీజేపీ--బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని సత్యం శ్రీరంగం ఆరోపించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ చేర్యాల ఆంజనేయులు, సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘు గౌడ్, మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# దానం నాగేందర్ అనర్హతపై తీర్పు తో న్యాయం గెలిచింది



● ఎమ్మెల్సీ తాత మధు

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎమ్మెల్యే సభ్యత్వంపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామనీ ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి, అనంతరం రాజ్యాంగ విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీలో చేరి, ఏకంగా కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయడాన్ని పరిగణలోకి తీసుకుని, స్పీకర్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం. పార్టీ ఫిరాయింపులకు పాల్పడే నాయకులకు ఈ తీర్పు చెంపపెట్టు లాంటిది. గత కొంతకాలంగా రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజా తీర్పును అవమానిస్తూ జరుగుతున్న అక్రమాలకు ఈ తీర్పుతో అడ్డుకట్ట పడింది. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శనంలో న్యాయస్థానం మీద మేము ఉంచుకున్న నమ్మకం నిలబడింది. సత్యమేవ జయతే అన్న సూక్తిని ఈ తీర్పు మరోసారి రుజువు చేసిందని పార్టీ మారినా, ప్రలోభాలకు లొంగినా చివరకు న్యాయం ముందు తలవంచక తప్పదు అన్నారు.

# ఘనంగా శ్రీరామ హృదయ కలశయాత్ర, కుంకుమ పూజ, అన్నదానం

**రాయికల్, సెప్టెంబర్ 18 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని గుడికోట వాడలో టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఎస్.పి.



ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా భక్తులచే ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, గడ్డం హన్మంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి సప్తతి తిరునక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీరామ హృదయ కలశయాత్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశంలో శ్రీరామ నామాన్ని స్మరిస్తూ భక్తులచే అక్షింతలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరగాలని ప్రార్థించారు. దేశ ద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం, ధర్మ పాలకులు రక్షించబడాలని, శ్రీరామ తత్వం, నామం ద్వారా దేశానికి, ధర్మానికి రక్షణ కలుగుతుందని అన్నారు. మనం ఆరాధించే దేవుడికి, దేవాలయాలకు అగౌరవం కలిగితే గౌరవాన్ని కాపాడటమే నిజమైన భక్తి అని, ఎవరి అస్తిత్వాన్ని వారు కాపాడుకుంటూ ఇతరుల అస్తిత్వాన్ని గౌరవించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం సుమారు వెయ్యి మంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టైగర్స్ యూత్ బాధ్యులు వేల్పుల వెంకట సాకేత్, కొడిమ్యాల రాజశేఖర్, ద్యావనపెల్లి సాయి గణేష్, బద్దం శ్రేయాష్, ఏనుగు మేఘనాథ్, ఏనుగు విష్ణునాథ్, సురకంటి మహేష్, బద్దం రిష్వంత్, బద్దం జశ్వంత్, ఏనుగు సచిత్, వెల్మ నిధీష్, నోముల సాయి రామ్, దువ్వాక మణిరాజ్, ఎలేటి హర్షవర్ధన్, రాపర్తి మణీంద్ర, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులునల్ల బ్యాడ్జీలతో ర్యాలీగా వచ్చి మున్సిపల్ చైర్మన్ కి వినతి పత్రం

● మున్సిపల్ వివాదం శానిటరీ ఇన్స్పెక్టర్.కు కార్మికుల మద్దతు ఫిర్యాదు పై విచారణ జరపాలి మున్సిపల్ కార్మికులు

**జమ్మికుంట సెప్టెంబర్ 18 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులు నల్ల బ్యాడ్జీలతో ర్యాలీగా మున్సిపల్ ఆఫీస్ కి వెళ్లి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి అయినటువంటి శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ ని ప్రస్తుత కౌన్సిలర్ భర్త ఇంకో కౌన్సిలర్ ఇద్దరూ కలిసి శానిటేషన్ ఆఫీస్ లోకి వెళ్లి అక్కడ ఉన్నటువంటి కార్మికులను గానిఅక్కడ ఉన్నటువంటి బండ్లను ఫోటోలు తీయడమోశానిటేషన్ ఇన్స్పెక్టర్ ని ఇబ్బంది పెట్టడమో మేము విధులు చేసుకోని రెస్ట్ తీసుకోవాల్సినటువంటి కార్యాలయంలోకి తరచూ రావడంఅక్కడ ఉన్నటువంటి సిబ్బందిపైన దురుసుగా ప్రవర్తించడమోఇంకొన్ని కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పివారు ఇవ్వడం జరిగింది. దీనిపైన పూర్తిగా కమిషనర్ తోటి సంబంధిత ఉద్యోగి పైన జరిగింది నిజమాఅబద్ధమా అని వీళ్లతోటి మళ్లీ ఒకసారి మాట్లాడినిజనిజాలు తెలుసుకొనిఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కి కూడా తీసుకెళ్తాంఎందుకంటే అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఉంటారు. ఇట్టి విషయంపైన ఆర్డీఓకిఉన్నతాధికారులం దరికీవారు చేస్తున్నది నిజమా అబద్ధమాఅలా చేస్తే మాత్రం ఖండించడం తప్పకుండా జరుగుతుందిఎందుకంటే ఈరోజు మున్సిపల్ ఇంత పరిశుభ్రంగా ఉందంటే కారణం కార్మికులే ఈరోజు ఆ శానిటేషన్ ఆఫీస్ దగ్గరికి ఎవరూ వెళ్లనవసరం లేదు ఎందుకంటే కార్యాలయము కమిషనరు చైర్మన్ అధికార విభాగాలన్నీ కూడా కొత్త మున్సిపల్ ఆఫీస్ లో ఉంటాయి అక్కడ





కేవలము ఉదయం వచ్చినటువంటి కార్మికులుసేదతీర్చుకోవడా నికి, కనీసం కూర్చోవడానికిబండ్లు పెట్టుకోవడానికివాళ్లు పనిముట్లు పెట్టుకోవడానికి ఉన్నటువంటి ఆ శానిటేషన్ ఆఫీస్ కి అసలు వెళ్లకూడదు ఎందుకంటే అది కంప్లీట్ గా కార్మికులకు సంబంధించింది అక్కడికి వెళ్లాలంటే ఇక్కడికి వచ్చి కమిషనర్ తోటి విచారణ చేయాలి ఏమన్నా ఇన్స్పెక్షన్ చేయాలంటే ముందుగా కమిషనర్ కి ఇన్ఫార్మ్ చేస్తే ఎవరో ఒక అధికారిని అటాచ్ చేస్తారు వీళ్లే తీసుకుపోయి స్వయంగా చూడొచ్చు, అక్కడున్నవి ఏంటి బండ్లేంది డీజిలేంది ఇవన్నీ కూడా కౌన్సిల్ ఉంటది రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఉంది మనకుప్రత్యక్షంగా పోయి మనం అడగనవసరం లేదు, రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ మనం గనుక అప్లై చేస్తే నీకు బండి నంబర్లతో సహా జీపీఎస్ ట్రాకర్ లతో సహా ఫోటోలతో సహా ఇచ్చే రోజులలో ఇలా కావాలని వ్యక్తిగతంగా తెచ్చి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు వాళ్లు అంటే తప్పకుండా వాళ్ల ఫిర్యాదును తీసుకుంటున్నాం ఈరోజు కమిషనర్ ని కూడా ఆదేశిస్తున్నాం వెంటనే దీనిపైన సమగ్రమైన విచారణ జరిపి ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకంటే జమికుంట మున్సిపాలిటీలో ఉద్యోగులపైన అంటే ఒక కుటుంబ సభ్యునిపైనకుటుంబ సభ్యుల దాడి అనే విషయంగా మేము భావిస్తున్నాంఎందుకంటే ఇందులో పనిచేసే ప్రతి ఉద్యోగి కూడా ఇది మాకు కన్నతల్లి లాంటి కార్యాలయంఅఈ కార్యాలయాన్ని



ఎవరు ఇబ్బంది పెట్టినా అది కౌన్సిల్ గాని విత్అౌట్ కౌన్సిల్ గాని ఎవరినీ కూడాఉపేక్షించేదిలేదుపట్టణాభివృద్ధికి పట్టణం యొక్క సంక్షేమం గురించిపాటుపడాల్సినటువంటి నాయకులు గానిఈ కార్యాలయంలో పనిచేస్తున్నవాళ్లు గాని ఎవరిని ఎవరు ఇబ్బంది పెట్టినా కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి దీనిపైన విచారణ జరిపి వీళ్లకు న్యాయం చేస్తామని చెప్పి, సదరు ఉద్యోగికి కూడా మేము భరోసా కల్పిస్తున్నాం మీ విధుల పట్ల మీరు మీరు పనిచేసుకోండి, మీకు మేము 100% మీ పక్షాన మేము మద్దతుగా ఉంటాము కౌన్సిల్ వాళ్ళు గనుక తప్పు చేస్తే వాళ్లని కూడా మందలిస్తామనే విషయం తెలియజేస్తున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కౌన్సిలర్స్ కార్యాలయ సిబ్బందికార్మికులు తదితరులు పాల్గొన్నారు

# నాయిని చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌస్ అలాం

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి

● ఏసీపీ మాధవి సీఐ రామకృష్ణ గౌడ్ ఎస్ఐలు

**జమ్మికుంట సెప్టెంబర్ 8 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలో జరగనున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం నాయిని చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ గౌస్ అలాం పరిశీలించారుఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా వేగవంతంగా నిర్వహించేందుకు



మూడు క్రేన్లతో నిమజ్జన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారుపరిశీలనలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఏసీపీ మాధవి సీఐ రామకృష్ణ గౌడ్ ఎస్ఐలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారుఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు పారిశుధ్య చర్యలు విద్యుత్ సౌకర్యాలు తాగునీటి వసతి లైటింగ్ ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చనున్నట్లు తెలిపారుపట్టణ ప్రజలు గణేష్ మండపాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం పోలీసు శాఖ జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని, భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు

# చట్టానికి 'వీఐపీ'లు లేరు!

■ దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పును స్వాగతించిన కేసముద్రం బీఆర్ఎస్!

■ న్యాయం ముందు రాజకీయ పలుకుబడికి చోటు లేదన్న నజీర్ అహ్మద్.

■ చట్టాన్ని ఉల్లంఘిస్తే పరిణామాలు తప్పవని స్పష్టం.

■ ప్రజాస్వామ్యంలో న్యా యవ్యవస్థ తీర్పులకు గౌరవం ఇవ్వాలన్న నేతలు.

■ ప్రజా సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపు

**కేసముద్రం సెప్టెంబర్ 18,ప్రజావాణి.**చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమేనని,రాజకీయాలకు, బంధాలకు అతీతంగా న్యాయ వ్యవస్థ తన పని తాను చేస్తుందనడానికి దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పే నిదర్శనమని కేసముద్రం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్ అన్నారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ ఆయన ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం వెలువడిన తీర్పులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హుడిగా తెలంగాణ హైకోర్టు ప్రకటించింది. 2023 అసెంబ్లీ



ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన నాగేందర్ అనంతరం కాంగ్రెస్‌లో చేరి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేసిన అంశంపై అనర్హత పిటిషన్లు దాఖలయ్యాయి. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు ఈ తీర్పు వెలువరించింది.

**చట్టానికి ఎవరూ అతీతులు కాదు!**

మొహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ.. చట్ట పరిధిలో తప్పు చేసిన వారెవరైనా న్యాయపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సిందేనన్నారు. న్యాయవ్యవస్థ నిర్ణయాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఈ తీర్పు ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టబద్ధత, రాజ్యాంగ విలువల ప్రాధాన్యాన్ని మరోసారి చాటిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షుడు గూగులోత్ వీరు నాయక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును, రాజ్యాంగ నిబంధనలను గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు. హైకోర్టు తీర్పును తమ పార్టీ స్వాగతిస్తోందని తెలిపారు.

**ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్!**

భవిష్యత్తులో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో పార్టీ ముందుకు సాగుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలు ప్రశ్నించే హక్కు కలిగి ఉన్నారని, రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో ప్రజా సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాలనలో తప్పులు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతుల్లో వాటిపై ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షుడు గూగులోత్ వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ "ఆర్చరీ " క్రీడా పోటీలకు ఎంపికైన కాచినపల్లి విద్యార్థిని "ఆవంతిక "

● " పాఠశాల క్రీడా కోచ్ మారెప్ప "



**బూర్గంపాడు ,(ప్రజావాణి) న్యూస్ సెప్టెంబర్ 19,.** గుండాల మండలం కాచినపల్లి క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థిని ఇస్లావత్ " ఆవంతిక " జాతీయ స్థాయి ఆర్చరీ క్రీడా పోటీలకు ఎంపికైంది. చిన్న వయసులోనే ఆర్చరీలో ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, క్రీడాభిమానులు, మరియు మీడియా మిత్రులు హర్షం వ్యక్తం చేశారు .ఆవంతిక తల్లిదండ్రులు ఇస్లావత్. గాంధీ, బుజ్జి అందిస్తున్న ప్రోత్సాహంతో పాటు, క్రీడా పాఠశాల కోచ్ మారెప్ప అందిస్తున్న శిక్షణ, మార్గదర్శకత్వంతోనే ఆమె ఈ స్థాయికి చేరుకుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక కావడం బూర్గంపహాడ్ మండలానికి ఎంతో గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలోనూ ఆవంతిక ప్రతిభ చాటుకుని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఆవంతికకు హృదయపూర్వక అభినందనలు.. మరియు మరెన్నో విజయాలు సాధించాలని కొనియాడుతూ, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వంట సిబ్బంది పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**నర్మెట్ట, సెప్టెంబర్ 18, ప్రజావాణి:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంన పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వంట సిబ్బంది పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశీరెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. నర్మెట్టలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సహాయక వంట మనిషి, అక్కెనపల్లి ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో ప్రధాన వంట మనిషి పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ రెండు పోస్టులను అర్హత కలిగిన మహిళలతో భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన వంట మనిషి పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత, సహాయక వంట మనిషి పోస్టుకు ఏడో తరగతి ఉత్తీర్ణత తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు 25 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న మహిళలు తమ ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు, ఇటీవల తీసుకున్న ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 22వ తేదీలోపు సంబంధిత వసతి గృహాల్లోనే సమర్పించాలని ఎంఈవో దేశీరెడ్డి తెలిపారు. అర్హత కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం క్లబ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎసిపి వై.వెంకటరెడ్డి,తహసిల్దార్ పూల్ సింగ్ చౌహన్,ట్రాఫిక్ సిఐ నాగరాజు,ట్రాఫిక్ సీఐ గోవర్ధన్,ఆర్టీవో సురేష్ రెడ్డి, ఎస్ఐలు మధు, చిరంజీవి, వెంకట్రాంరెడ్డి, ఉప్పల్ మండల విద్యాధికారి రామరావు, ఎక్సైజ్ సిఐ ఎస్.కల్పన, ఎస్ఐ లు భవాని, సంపత్ కుమార్, విద్యుత్ శాఖ ఎడిఇ రవీందర్,ఏఇలు రవీందర్, గణేష్, వినయ్ కుమార్ రెడ్డి,ఎస్సై మధుసూధన్, డిప్యూటి తహసీల్దార్ బి,శ్రీపాల్,ఆర్ఐలు ఎం.అశ్వినిగౌడ్, రాఘవ,సర్వేయర్ కిరణ్, జూనియర్ అసిస్టెంట్ పి.వెంకన్న,ఎం.అలివేలు, కంప్యూటర్ ఆపరేటర్ సునీత,రెవెన్యూ సిబ్బంది స్వామి,రణధీర్ రెడ్డి,గణేష్,రవి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్,బిఆర్ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వర్ రావు, సూరం శంకర్ తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలు ఆనందోత్సవాలతో చేసుకోవాలని ప్రభాకర్ సూచించారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పి. తిరుపతి రెడ్డి,పి.రమేష్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డిఅన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకట్రాంరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి. తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గ్యారంపల్లి. శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సాగర్, ఉపాధ్యక్షులు ఎ.వి.శ్రీధర్ రావు,కె.నరోత్తమరెడ్డి,, కోశాధికారి గుత్తి శేఖర్, జ యింట్ సెక్రటరీ డి.రాజు, సీనియర్ జర్నలిస్టులు పి.మహేందర్రెడ్డి, కె. చంద్రమౌళి, ఒ.రమేష్, ఎం.శ్రీశైలం, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లీపూర్ కేడీసీసీ బ్యాంకులో గోల్డ్ లోన్ సేవలు ప్రారంభం



**రాయికల్, సెప్టెంబర్ 18 (ప్రజావాణి):** రైతుల సౌకర్యార్థం రాయికల్ మండలంలోని అల్లీపూర్ కేడీసీసీ బ్యాంక్ బ్రాంచ్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఫ్యాక్స్) ద్వారా బంగారు ఆభరణాల తాకట్టుపై రుణాలు, లాకర్ల సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సంఘ అధ్యక్షులు యాదవనేని రాజలింగం తెలిపారు.శుక్రవారం అల్లీపూర్ కేడీసీసీ సంఘ కార్యాలయంలో బ్యాంక్ మేనేజర్ రామకృష్ణతో కలిసి గోల్డ్ లోన్,లాకర్ సేవలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ సూచనల మేరకు రైతులకు ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా తక్కువ వడ్డీకే బంగారు రుణాలు అందిస్తున్నామన్నారు. రైతులు తమ విలువైన వస్తువులను భద్రపరచుకునేందుకు లాకర్ల సదుపాయం కూడా ఏర్పాటు చేశామన్నారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలతో పాటు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అన్ని సేవలు అందిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్ కుమార్, కార్యదర్శి ఉపేందర్ రావు, సభ్యులు రామిరెడ్డి, గంగాధర్, చంద్రకళ, వెంకటేశ్వరరావు, బక్కయ్య, సిబ్బంది సురేష్, గంగాధర్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణంలో దోమల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

- ప్రతి వార్డులో వారానికి ఒకసారి ఫాగింగ్ -- ఉదయం యాంటీ లార్వా చర్యలు





**జనగామ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 ( ప్రజావాణి)**జనగామ పట్టణంలో దోమల నివారణకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మరియు మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి శుక్రవారం శీని ప్రకటన లో తెలిపారు.పట్టణంలోని ప్రతి వార్డులో ప్రతి వారం సాయంత్రం వేళల్లో ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉదయం వేళల్లో మున్సిపల్ సిబ్బంది ద్వారా యాంటీ లార్వా అప్లికేషన్లు, లార్విసైడ్ మందుల పిచికారీ చేపట్టి దోమల లార్వా అభివృద్ధిని అరికడుతున్నట్లు పేర్కొన్నారు.దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను నివారించడం, పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం లక్ష్యంగా మున్సిపాలిటీ ప్రత్యేక శ్రద్ధతో నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతోందని కమిషనర్ తెలిపారు.పట్టణ ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల వృద్ధికి అనుకూలమైన ప్రదేశాలను గుర్తించినప్పుడు మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించాలని అధికారులు సూచించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోమల నివారణలో జనగామ మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తుందని చైర్ పర్సన్ మరియు కమిషనర్ తెలిపారు.

# గణనాథుడి సన్నిధిలో సింధు ఆదర్శ్‌రెడ్డి

- పలు గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు..
- అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 18(ప్రజావాణి):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఓల్డ్ ఎంఐజీ కాలనీలోని లంబోదర యూత్, మన గణేష్ యూత్ అసోసియేషన్, నవభారత్, ఎఫ్ పార్క్, నేతాజీ కమ్యూనిటీ హాల్, వివేకానంద పార్క్ గణేష్ మండపాలతో పాటు బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని మండపాన్ని ఆమె సందర్శించారు. అనంతరం బాంబే కాలనీలోని వీఆర్ యువ సేన గణేష్ మండపం, రామచంద్రాపురంలోని మల్లికార్జున్‌నగర్ గణేష్ మండపాల్లో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, యువతతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందించారు. భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న యువత, నిర్వాహకులను సింధు ఆదర్శ్‌రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ కు చెప్పుల దండ - దిష్టిబొమ్మ దహనం

- రాజద్రోహం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలి - డా. జేరిపోతుల పరశురామ్



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజావాణి):**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పిత నాయకుడంటూ హమారా ప్రసాద్ ఒక పుస్తకం రాశానని, దానిని విడుదల చేస్తానని సోషల్ మీడియాలో ప్రకటిస్తున్న హమారా ప్రసాద్ పై రాజద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా. జేరిపోతుల పరశురామ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ చౌరస్తాలో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా డా. జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ, గతంలో కూడా హమారా ప్రసాద్ "అంబేద్కర్ బ్రతికి ఉంటే ఎన్‌కౌంటర్ చేసేవాడిని, అంబేద్కర్ విగ్రహాలను చూస్తుంటే అసహ్యం వేస్తోంది, విగ్రహాలను ఎందుకు పెడుతున్నారో, వాటిని కూలగొట్టాలి" అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.భారత రాజ్యాంగాన్ని డా. బి.ఆర్. అంబేద్కర్ రచించారని చరిత్ర చెబుతుంటే, తన సొంత కవిత్వంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న హమారా ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ పుస్తక విడుదలను అడ్డుకుంటామని, ప్రజాస్వామ్యబద్ధంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు."అబద్ధం కూడా నిరంతరం ప్రచారంలో ఉంటే అది నిజమే అవుతుంది" అని అంబేద్కర్ అన్నారని, అబద్ధపు రాతలు రాస్తున్న వారిని దళిత, బహుజన, అంబేద్కర్ సంఘాలు, పౌర సమాజం ఐక్యంగా తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారులు మల్లిగారి రాజు, మచ్చ కుమార్, బక్క సునీల్, తాళ్లపల్లి ఎల్లేష్, రొడ్డ కృష్ణ, గండి చంద్రశేఖర్, దాసరి సతీష్, ఆడెపు రమేష్, గంగారబోయిన మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# నేర్మట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- ఇబ్రహీంపట్నం డిపో అధికారులకు వినతి పత్రం అందజేత



**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** నేర్మట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామ సర్పంచ్ నారపాక వసంత ధనయ్య, 9వ వార్డు మెంబర్ జెర్రిపోతుల ధనంజయ అన్నారు.శుక్రవారంనేర్మట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం డిపో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా గ్రామానికి ఇబ్రహీంపట్నం డిపో బస్సు లేనందున మా మా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం, రాత్రి కస్తాలనుండి వెళ్లే బస్సు ధోని పాముల నుండి నేర్మట కు వచ్చే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను వారు విజ్ఞప్తి చేశారు. డిపో మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో అసిస్టెంట్ డిపో సెక్రటరీకి వినతి పత్రం ఇచ్చామని వారు తెలిపారు.ఎన్నో సంవత్సరాల నుండి ఈ గ్రామానికి ఇబ్రహీంపట్నం బస్సు లేనందున రాకపోక లకు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇబ్రహీంపట్నం బస్సు డిపో ఒకప్పుడు వచ్చేదని ఇప్పుడు రాకపోవడంతో ఆర్టీసీ అధికారులను కలిశామని, వారు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. హైదరాబాదుకు,ఇబ్రహీంపట్నం ఉదయం, సాయంత్రం పోవాలంటే మా గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం లేనందున నానా తంటాలు పడుతున్నారని వారన్నారు. త్వరలోనే మన గ్రామానికి ఇబ్రహీంపట్నం బస్సు వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ డిపో సెక్రటరీ నారాయణ, గ్రామ ప్రజలు జెర్రిపోతుల ధనంజయ, ఈరటి వెంకటయ్య, నారపాక అనిల్, బండమీది వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ ముసుగులో వసూళ్ల పర్వం వీళ్లకు సహకరిస్తున్నది అధికారులేనా

- అక్రమ వసూళ్లకు పాల్పడకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి
- సామాన్యులు రోజులు తిరిగిన అందని సమాచారం వీళ్లకు ఎలా అందుతుంది
- వసుల్లరాయుల దూకుడుతో వ్యాపారస్తుల కలవరం
- వసూళ్ల రాయులకు చెలమగీతం పాడాల్సిందే




**జమ్మికుంటసెప్టెంబర్ 18 (ప్రజావాణి)**ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకుప్రభుత్వ శాఖల్లో పారదర్శకతను తీసుకురావడానికి ఉన్న సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)ను కొందరు వ్యక్తులు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి సామాజిక కార్యకర్తలుగా పరిచయం చేసుకుంటూ వివిధ వ్యాపార సంస్థలు సంస్థల నిర్వాహకులను లక్ష్యంగా చేసుకుని సమాచారం పేరుతో ఒత్తిళ్లు తెస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అధికారుల సహకారం ఉందాసామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజులు తిరిగినా సకాలంలో అందని సమాచారం కొందరు వ్యక్తులకు మాత్రం తక్కువ సమయంలోనే ఎలా అందుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత శాఖల్లోని కొందరు అధికారుల సహకారం లేకుండా ఇంత వేగంగా సమాచారం అందుబాటులోకి వస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయిఅయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉందివ్యాపారస్తుల్లో కలవరం తరచూ సమాచార అభ్యర్థనలు నోటీసులు ఫిర్యాదుల పేరుతో ఒత్తిడి పెరుగుతుండటంతో కొందరు వ్యాపారస్తులు ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం. చట్టబద్ధంగా సమాచారం కోరడం ప్రతి పౌరుడి హక్కే అయినప్పటికీఆ హక్కును వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారాఅనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగామారాయివసూళ్ల ఆరోపణలపై విచారణ జరగాలిఆర్టీఐ దరఖాస్తులు ఫిర్యాదులను అడ్డుపెట్టుకుని ఎవరైనా వ్యక్తిగతంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లయితే దానిపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజంగా వసూళ్లకు పాల్పడుతున్న వారెవరువారికి సహకరిస్తున్న అధికారులెవరైనా ఉన్నారా అన్న అంశాలపై విచారణ జరిగితే వాస్తవాలు బయటపడేఅవకాశంఉందిచట్టబద్ధమైన ఆర్టీఐ వినియోగాన్ని గౌరవిస్తూనే దాని పేరుతో ఎలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గుండె శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న రాపాక విజయరాజు తల్లిని పరామర్శించిన ఎంపీ రఘునందన్‌రావు

- త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించిన మెదక్ ఎంపీ.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన నాయకులు



**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 18 (సంగారెడ్డి ) జిల్లా ప్రతినిధి** ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం కోలుకుంటున్న డిజెఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, జర్నలిస్ట్ రాపాక విజయరాజు తల్లిని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు పరామర్శించారు. శుక్రవారం ఆమె నివాసానికి వెళ్లిన ఎంపీ రఘునందన్‌రావు,ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆమె త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాపాక విజయరాజు, ఆయన సతీమణి విజయలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులతో ఎంపీ రఘునందన్‌రావు ఆత్మీయంగా మాట్లాడారు. గుండె శస్త్రచికిత్స అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి, వైద్యులు అందిస్తున్న సూచనలు, ప్రస్తుతం కొనసాగుతున్న చికిత్స తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఎంపీ రఘునందన్ రావుతో పాటు తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తలారి యాదగిరి తదితరులు రాపాక విజయరాజు తల్లిని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాపాక విజయరాజు మాట్లాడుతూ, తన తల్లిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎంపీ మాధవనేని రఘునందన్‌రావుకు, తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తలారి యాదగిరి తదితరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం తమ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడం ఎంతో ఆత్మీయతను కలిగించిందని పేర్కొన్నారు.

# విద్యార్థినీలకు ఉచిత సైకిళ్ల పంపిణీ

- జిఐఎల్ సంస్థ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల సహకారంతో
- జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ప్రోద్బలంతో





**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 18. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలో జిఐఎల్ సంస్థ ఆధ్వర్యంలో, సిఎస్ఆర్ నిధుల సహకారంతో, అయోధ్య పురం జిల్లా పరిషత్ సెకండరీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ, 10వ, తరగతి విద్యార్థినీలకు ఉచితంగా, జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ చొరవతో అయోధ్యాపురం పాఠశాలలో చదువుతున్న 15 మంది నిరుపేద బాలికలకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయోధ్యాపురం గ్రామ ఉప సర్పంచ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బూరుగు సాయి కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ముత్యం సురేష్ గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు లక్కాకుల ప్రశాంత్, భీమగాని యాదగిరి గౌడ్, గ్రామ కార్యదర్శి బత్తుల యశ్వంత్, అయోధ్యాపురం పాఠశాల అధ్యాపక బృందం అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు బొడ్డుపల్లి శ్రీనివాస్, పడిగ మంగయ్య దొర, నలమాస కరుణాకర్ గౌడ్, దూలం యాకయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జీవామృతంతో నేల ఆరోగ్యం మెరుగు

- చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్



మన ప్రజావాణి మందమర్రి రూరల్:- సెప్టెంబర్18రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించి, స్థానికంగా లభించే సహజ వనరులతో తయారు చేసుకునే జీవామృతం వినియోగం వల్ల నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చునని చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆదిల్ పేట గ్రామంలో రైతు కొ్ట్రంగి శ్రీనివాస్ పంట క్షేత్రంలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) కింద జీవామృతం తయారీ విధానంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ, జీవామృతం తయారీ విధానాన్ని స్వయంగా తయారు చేసి, రైతులకు అవగాహన కల్పించారు. 200 లీటర్ల నీటిలో దేశీ ఆవు పేడ 10 కిలోలు, దేశీ ఆవు మూత్రం 5-10 లీటర్లు, బెల్లం 2 కిలోలు, శనగపిండి/పప్పు పిండి 2 కిలోలు, పొలం గట్టు వద్ద లభించే ఆరోగ్యకరమైన మట్టి ఒక పిడికెడు కలపాలని, అన్నింటినీ బాగా కలిపి డ్రమ్ ను నీడలో ఉంచి, రోజుకు రెండుసార్లు కర్రతో కలుపుతూ 48 గంటలు కిణ్వ ప్రక్రియ జరిగేలా చూడాలని, తర్వాత వడకట్టి పంటలకు వాడుకోవచ్చునని వివరించారు. ఈ జీవామృతం ఉపయోగించడం వల్ల నేలలో సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరుగుతాయని, నేలలోని పోషకాలు మొక్కలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నేల సహజ సారం, జీవ సంబంధ ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అదేవిధంగా మొక్కల వేర్ల అభివృద్ధికి, పంట ఎదుగుదలకు తోడ్పడుతుందని, తక్కువ ఖర్చుతో స్థానిక వనరులతోనే తయారు చేసుకోవచ్చునని వివరించారు. రసాయనాలపై ఆధారపడటాన్ని తగ్గించే సహజ ఇన్ పుట్ జీవామృతం అని తెలిపారు. తయారైన జీవామృతాన్ని పంట దశ, నేల పరిస్థితులను బట్టి తగిన నిష్పత్తిలో నీటితో కలిపి నేలపై చల్లాలని సూచించారు. రైతులు ఎన్ఎంఎన్ఎఫ్ కింద నిర్వహించే శిక్షణలు, క్షేత్ర ప్రదర్శనలకు హాజరై ప్రాయోగిక అవగాహన పొందాలని సూచించారు. అనంతరం సేంద్రీయ సాగు చేస్తున్న రైతు కొ్ట్రంగి శ్రీనివాస్ మాట్లాడుతూ, తన అనుభవాలను, సేంద్రీయ వ్యవసాయ లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరం 11వ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ





మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 18(జోగిపేట )సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జోగిపేట: దళిత జర్నలిస్ట్ ఫోరం 11వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం అందోల్ మండలం జోగిపేట పట్టణంలో అధికారులు ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మార్వో సాగర్ మధుకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, స్థానిక ఏస్ ఐ గిరి శ్రీకాంత్ చేతుల మీదుగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు దానం మెహన్ మాట్లాడుతూ, అక్టోబర్ 7న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం జిల్లా కార్యదర్శి జోగ్యల్ల రాజు, జిల్లా సభ్యుడు మాదిగ బుచ్చయ్య, అజ్జిగల్ల నర్సింలు, కుసంగి మహేష్, మేకల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక

- త్వరలోనే అరికెపూడి గాంధీ పై కూడా అనర్హత వేటు!
- దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు
- పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన ప్రభుత్వానికి గుణపాఠం
- ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్




శేరిలింగంపల్లి,సెప్టెంబర్18(మన సమగ్ర ప్రజావాణి):-బీఆర్ఎస్ తరఫున ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి,అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి,రాజ్యాంగ విలువలకు కీలక పరిణామమని ఉద్యమ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు.ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన అనంతరం ప్రజా తీర్పును పక్కనపెట్టి పార్టీ మారడం ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే చర్య అని ఆయన పేర్కొన్నారు.దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు పక్కనపెట్టిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్య విలువలు,రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరించిందని రవీందర్ యాదవ్ ఆరోపించారు.హైకోర్టు తీర్పుతో పార్టీ ఫిరాయింపుల విషయంలో చట్టం, రాజ్యాంగ నిబంధనల ప్రాధాన్యత మరోసారి స్పష్టమైందన్నారు.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఇతర ఎమ్మెల్యేలకు కూడా దానం నాగేందర్ వ్యవహారంపై వచ్చిన తీర్పు ఒక హెచ్చరికగా భావించాలని రవీందర్ యాదవ్ అన్నారు.ప్రజల తీర్పును గౌరవించకుండా పార్టీ మారిన వారంతా చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల ద్వారా అధికార బలాన్ని పెంచుకోవచ్చని భావిస్తే, ప్రస్తుత పరిణామాలు ఆ విధానంపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని ఆయన అన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక ఖాయం

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ విషయంలోనూ త్వరలోనే అనర్హత వేటు పడుతుందని చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.తద్వారా శేరిలింగంపల్లిలో ఉప ఎన్నికకు పరిస్థితులు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం మానుకోవాలని,ప్రజల తీర్పును గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.అధికారం శాశ్వతం కాదు, ప్రజల తీర్పే అంతిమం.ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది అని చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు.

# చిన్ననాగారంలో గణపతి సామూహిక కుంకుమార్చన..



ప్రజావాణి,ఇనుగుర్తి:మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగరం గ్రామం హనుమాన్ ఆలయం లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన శ్రీ విగ్నేశ్వర స్వామికి సామూహిక కుంకుమార్చన అత్యంత భక్తి శ్రద్ధలతో శుక్రవారం వైభవోపేతంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో విఘ్నేశ్వర కుంకుమార్చన ఎంతో ప్రాధాన్యంతో కూడుకున్నది కావడంతో శ్రీ హనుమాన్ గణపతి కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజకు ఘనంగా ఏర్పాట్లు చేశారు.ప్రముఖ వేద పండితులు,అర్చక సమాఖ్య రాష్ట్ర నాయకులు శ్రీశ్రీశ్రీ తిరునహరి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో కుంకు మార్చన శాస్త్రోక్తంగా జరిపారు. కుంకుమార్చనలో భగవత్ భక్తులైన మహిళలతో పాటు,పలువు రు దంపతులు హాజరై కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కుంకుమార్చనలో కొయ్యడి మల్లయ్య విజయ,యాకాంతం శోభ, పంజాల వాసుదేవ యాకలక్ష్మి, బైరు శ్రీనివాస్ నాగమణి, హరిప్రసాద్ రమ,బొలగాని యాకయ్య సుమలత,పోలోజు హయగ్రీవాచారి భాగ్యలక్ష్మి,నాయిని కుమార్ శిరీష దంపతులు,మహిళా భక్తులు బైరు అమృతమ్మ,ఉడుత పద్మ,పోలోజు పుష్పలీల, జయమ్మ,జ్యోతి,విజయ, సరస్వతి,బైరు సులోచన, సిఆర్పి కవిత,మద్దెల నీరజ,బొబ్బల అరుణ, రాధిక పాల్గొన్నారు. సీనియర్ మాజీ కారోబార్ బైరుప్పలయ్య గౌడ్, శ్రీరాములు గౌడ్, ఉడుత సంతోష్ యాదవ్, బైరు ఝాన్సీ,బొబ్బల ఎల్లమ్మ, పోలోజు భారతమ్మ, వజ్రమ్మ, శ్రీదేవి,పంజాల వేద, బండారి బుచ్చమ్మ, ఏకలక్ష్మి భక్తులు హాజరై స్వామి వారి కుంకుమ తిలకం ఆశాంతం భక్తి శ్రద్ధలతో తిలకించారు.

# గ్రామాల భద్రతకు సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు కీలకం

- రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సీసీ కెమెరాలు
- రూ. 1.50 కోట్లతో జిల్లావ్యాప్తంగా ఏర్పాటు - ఈ-టెండర్ ద్వారా పారదర్శకంగా చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా ప్రతినిధి, సెపెంబర్ 18 (ప్రజావాణి):జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు మొత్తం రూ. 1.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా జనగామ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపడుతున్నామని చెప్పారు.ప్రతి గ్రామంలో రెండు సీసీ కెమెరాలను గ్రామ ప్రవేశ, నిష్క్రమణ (ఎంట్రీ-ఎగ్జిట్) ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని పనులు ప్రభుత్వ మార్గదర్శకాలు, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు.

మండలాల వారీగా ఏర్పాటు చేయనున్న కెమెరాల వివరాలు: బచ్చన్నపేట - 56, నర్మెట - 38, తరిగొప్పుల - 34, జనగామ రూరల్ - 167, లింగాల ఘనపురం - 54, రఘునాథపల్లి - 84, చిల్పూర్ - 42, ఘనపూర్ స్టేషన్ - 38, జఫర్ గడ్ - 46, పాలకుర్తి - 80, కొడకండ్ల - 46, దేవరుప్పుల - 68 కెమెరాలు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అవసరమైన కేబుల్ నెట్ వర్క్, ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్ వేర్, వీడియో వాల్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జాతీయ రహదారులు, మండల కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సీసీ పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ ప్రక్రియ ఈ-టెండర్ విధానంలోనే చేపట్టాలని, జి.ఓ. నెం. 52 (I&PR) నిబంధనల ప్రకారం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయాలని, టెండర్ నోటిఫికేషన్ ను సంబంధిత వెబ్ సైట్ లో తప్పనిసరిగా ఉంచాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డీపీఓ వెంకట్ రెడ్డి, ఏసీపీలు భీమ్ శర్మ, నర్సయ్య, ఇతర పోలీసు అధికారులు, డి-సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సి-సెక్షన్ సూపరింటెండెంట్ ఫణి కిశోర్, ఎస్ హెచ్ వోలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన తుప్పత్ ఆనంద్ దంపతులు

- సకల విఘ్నాలు తొలగాలని ప్రత్యేక పూజలు





మేడిపల్లి సెప్టెంబర్ 18 (మన ప్రజావాణి) మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.వినాయక చవితి 4వ రోజు ఉత్సవాలలో భాగంగా బిజెపి నాయకులు తుప్పత్ ఆనంద్- ఉమాదేవి దంపతులు శ్రీ మహా లక్ష్మీ నగర్ కాలనీ, ఎస్ వై నగర్ కాలనీలలోని పలు గణపతి మండపాలను దర్శించి ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాయా మండపాల వద్ద నిర్వహించిన భజన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుప్పత్ ఆనంద్ అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న వినాయక మండపాలను సందర్శించడం ఆనందంగా ఉందని,ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,సమృద్ధిగా వర్షాలు కురిసే రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గణపతి మండప నిర్వాహకులు సంపత్,నాగరాజు, సురేందర్,పాండు,ప్రవీణ్, రమేష్,కాంత రెడ్డి,పలు కాలనీలా అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం





మన ప్రజావాణి మందమర్రి:- సెప్టెంబర్ 18క్రమశిక్షణతో కూడిన క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని ఏరియాలోని కేకే గ్రూప్ ఏజెంట్ ఎండి ఖాదీర్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు తెలిపారు. పట్టణంలోని ఇల్లందు క్లబ్ లోని లాన్ టెన్నిస్ కోర్టులో శుక్రవారం 62వ వార్షిక క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో భాగంగా నిర్వహించిన లాన్ టెన్నిస్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం కేవలం ఉత్పత్తికే పరిమితం కాకుండా, తమ ఉద్యోగులు, కార్మికుల శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసానికి ఎల్లప్పుడూ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ?ఉద్యోగులకు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ఆటలు ఎంతో దోహదపడతాయని, క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకుని, సింగరేణి తరపున కోలిండియా స్థాయి పోటీలో రాణించి, సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. లాన్ టెన్నిస్ అనేది వేగం, ఏకాగ్రత, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే అద్భుతమైన క్రీడా అని, దీనిని ఆడడం వల్ల శరీరంలో చురుకుదనం పెరగడమే కాకుండా తక్షణ నిర్ణయాలు తీసుకునే మానసిక సామర్థ్యం, వ్యూహాత్మక ఆలోచనలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రతిరోజు టెన్నిస్ ఆడటం వల్ల గుండె ఆరోగ్యం మెరుగై, శరీరానికి కావాల్సినంత వ్యాయామం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి, ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి ఎం కార్తీక్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఎస్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ సాక శ్రీనివాస్, వివిధ విభాగాల ప్రతినిధులు,క్రీడాకారులు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు..!

- ఆన్‌లైన్ యాప్‌తో సామాన్య రైతులకు కష్టాలు..




హుజూర్నగర్ సెప్టెంబర్ 18 (ప్రజావాణి) సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. పంటలకు కీలకమైన సమయంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హుజూర్నగర్ నియోజకవర్గంలో యూరియా సరఫరా వచ్చిన సమయంలో సంబంధిత పరపతి సంఘాలు, ఫర్టిలైజర్ షాప్, సొసైటీ కేంద్రాలు, మన గ్రోమోర్ సిబ్బంది తమకు అనుకూలంగా ఉన్న కొందరు రైతులకు ముందుగానే ఫోన్లు చేసి సమాచారం అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 'ఆన్‌లైన్‌లో యూరియా పెడుతున్నాం.. ఇప్పుడే సిద్ధంగా ఉండి బుక్ చేసుకోండి' అంటూ ముందస్తుగా సమాచారం అందుతుండటంతో, మిగతా సామాన్య రైతులకు అవకాశం దక్కడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌లు లేని రైతులు, యాప్‌లను ఉపయోగించడంలో పరిచయం లేని వృద్ధ రైతులు ఆన్‌లైన్ బుకింగ్ ప్రక్రియతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. యూరియా అవసరం ఉన్న రైతులందరికీ సమానంగా సమాచారం, అవకాశం అందాల్సి ఉండగా కేవలం ఆన్‌లైన్ విధానంపై ఆధారపడటం వల్ల అసలు అవసరమైన రైతులు వెనుకబడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రైతులకు ఉపయోగపడాల్సిన యాప్.. రైతులకే అవరోధంగా మారిందా. అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. యూరియా కోసం రోజుల తరబడి ఎదురుచూస్తున్న రైతులకు సాంకేతిక పరిజ్ఞానం మరో సమస్యగా మారడం ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు.గతంలో మాదిరిగా పరపతి సంఘాలు, సొసైటీలు, మన గ్రోమోర్ ల వద్దే యూరియా అందుబాటులో ఉంచి, సామాన్య రైతులకు సులభంగా లభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని పునఃపరిశీలించి, యూరియా పంపిణీలో పారదర్శకతతో పాటు రైతులందరికీ సమాన అవకాశం కల్పించాలని కోరుతున్నారు.యూరియా కొరతపై అధికారులు తక్షణమే స్పందించి, సరఫరా--పంపిణీ విధానాన్ని పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రైతులు కోరుతున్నారు.

# బయ్యారం చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలి



ప్రజావాణి బయ్యారం, సెప్టెంబర్ 18:బయ్యారం చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసి ఈ ప్రాంత రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించాలని సీపీఐ శాసనసభ పక్ష నేత కూనంనేని సాంబశివరావు తెలంగాణ శాసనసభలో రైతుల సమస్యను ప్రస్తావించారు. బయ్యారం చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేస్తే బయ్యారం మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడే అవకాశం ఉందని పేర్కొన్నారు.వర్షాధార వ్యవసాయంపై ఆధారపడుతున్న రైతులు ప్రతి ఏటా వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయడం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉండటంతో పాటు భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుందని వివరించారు.సాగునీటి వసతులు మెరుగుపడితే పంటల దిగుబడులు పెరిగి రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు వ్యవసాయంపై ఆధారపడి జీవించే పరిస్థితులు బలపడతాయని పేర్కొన్నారు. అలాగే పరిసర గ్రామాల తాగునీటి సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు.ఈ మేరకు కూనంనేని సాంబశివరావుకు వినతిని అందజేసిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి, గార్ల మండల మాజీ వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్, సీపీఐ బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, పంజాల రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మూల మధుకర్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గోదావరి వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ



**దండేపల్లి, సెప్టెంబర్ 18 (సక్రమ ప్రజావాణి):** దండేపల్లి మండలంలోని గూడెం శివారులో గల గోదావరి నది వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ భాస్కర్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో పోలీసు, మండల అధికారులతో కలిసి నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, దండేపల్లి ఎంపీడీవో జేడీ ప్రసాద్, దండేపల్లి ఎస్సై రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.ద

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాయాసల్ ని పరామర్శించిన హుజుర్ నగర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధికా అరుణ్ కుమార్ దేశముఖ్.



**హుజూర్నగర్ సెప్టెంబర్ 18 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండలం లోని మంచ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాయాసల్ గత కొద్దీ రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నరు. రాయాసల్ కి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని హుజుర్ నగర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాధికా అరుణ్ కుమార్ దేశముఖ్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు ధరవత్ నవీన్ నాయక్, స్థానిక సర్పంచ్ మాలోతు భద్రమ్మ బాబూ నాయక్, సేవాలాల్ కన్వీనర్ బానోతు తులసిరామ్ నాయక్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ మొదలైన వారు పాల్గొని పరామర్శించటం జరిగింది.

## ఫార్మల్యాండ్ గుంటల వారిగా రిజిస్ట్రేషన్ నిలిపివేయాలి..

● తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు



**సెప్టెంబర్ 18. (ప్రజావాణి)** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల పరిధిలోని లోటస్ ఫార్మ్ ల్యాండ్ పై చర్యలు తీసుకొని గుంటల వారిగా రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని సిర్గాపూర్ తాసిల్దార్ కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. సిర్గాపూర్ మండల పరిధిలో లోటస్ ఫార్మ్ ల్యాండ్ పేరుతో రైతుల దగ్గర తక్కువ ధరకే ఇస్తున్నామంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ పట్టణవాసులకు మోసం చేస్తూ గుంటలవారిగా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది.కాబట్టి ఇలా మరోవైపు ప్లాట్లు అంటూ గుంటలవారీగా రిజిస్ట్రేషన్ చేయడం సరైంది కాదని ప్లాట్ అయితే డిటిసిపి లేవట్ల పర్మిషన్ ఇవ్వన్ని ఉండాలి కానీ అవేమీ లేకుండా ప్రచారంకు ప్లాట్లు గుంటలవారిగా రిజిస్ట్రేషన్ చేస్తున్న లోటస్ ఫార్మ్లాండ్ పై చర్యలు తీసుకొని గుంటలవారిగా రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని అన్నారు.

## 48వ డివిజన్‌లో ఘనంగా కుంకుమ పూజ

● భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** స్థానిక 48వ డివిజన్‌లోని ఎఫ్‌సీఐ గోడౌన్ సమీపంలో వినాయక చవితి సందర్భంగా కుంకుమ పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. అల్లే సాయి కిరణ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మహిళా భక్తుల కోసం కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజలో పాల్గొన్న ప్రతి మహిళా భక్తురాలికి అల్లే సాయి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అందమైన ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాధు రమేష్ రెడ్డి హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సాధు రమేష్ రెడ్డి, అల్లే సాయి కిరణ్ మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం భక్తి, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లే సాయి కుటుంబ సభ్యులు, మహిళా భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ జాతీయ ఆర్ట్స్ ఎగ్జిబిషన్‌కు గంగారం కళాకారుడు కుమారస్వామికి ఆహ్వానం



**గంగారం మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 18. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా,బీహార్ రాష్ట్రంలోని శివాన్ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జాతీయ స్థాయి ఆర్ట్స్ ఎగ్జిబిషన్‌కు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలానికి చెందిన ప్రముఖ కళాకారుడు చుంచ కుమారస్వామి అరుదైన ఆహ్వానం దక్కించుకున్నారు. జాతీయ స్థాయి 'తక్షశిల కళక్షేత్' సంస్థ నిర్వహించే ఈ ప్రదర్శనలో పాల్గొనే అవకాశం రావడంపై ఆయన తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. ?తన కళాకృతులను జాతీయ వేదికపై ప్రదర్శించేందుకు కుమారస్వామి నేడు బీహార్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతానికి చెందిన తన కళకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ?గిరిజన ప్రాంతమైన గంగారం గ్రామానికి చెందిన కుమారస్వామికి ఈ గౌరవం దక్కడం పట్ల స్థానిక ప్రజలు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు అభినందనలు తెలిపారు.

# కోటి ఎకరాలు 22ఏ లో ఉందని.. కేటీఆర్, హరీష్ రావు దుష్ప్రచారం చేస్తున్నారు

■ బీఆర్ఎస్ హయాం లో ధరణి తెచ్చి, 22.93 లక్షల ఎకరాలు 22ఏ లో పెట్టారు
■ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ విస్తీర్ణాన్ని ఏడు లక్షల ఎకరాలకు తగ్గించాం
■ ప్రస్తుతం 2 2ఏలో కేవలం 3.75 లక్షల ఎకరాలు మాత్రమే ఉంది
■ ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు
■ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో అక్రమంగా అసైన్డ్ భూములను బీఆర్ఎస్ వాళ్లు దోచుకున్నారు
■ కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ దోచుకున్న భూముల వివరాలన్నీ బయటపెడతాం
■ డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం



**మన ప్రజావాణి ప్రతినిధి ఏ సంగారెడ్డి సెప్టెంబర్ 18** కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్, హరీష్ రావు 22(ఏ) జాబితా విషయంలో దుష్ప్రచారం సాగిస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ధరణి తీసుకొచ్చి, ఏకంగా 22.93 లక్షల ఎకరాలు 22(ఏ)లో పెట్టిన వాళ్లే.. ఇప్పుడు అవాకులు, చవాకులు పేలుతున్నారని విమర్శించారు. డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత జాబితాలో ఉన్న భూముల విస్తీర్ణాన్ని 7 లక్షల ఎకరాలకు తగ్గించామని ఆయన వివరించారు. ప్రస్తుతం 22 ఏ లో కేవలం 3.75 లక్షల ఎకరాల భూమి మాత్రమే ఉందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్, హరీష్ రావు మాత్రం ప్రజలను గందరగోళానికి గురి చేసేలా కోటి ఎకరాలు 22(ఏ) లో ఉందని దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో, ధరణిని అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు అసైన్డ్ భూములను దోచుకున్నారని ఆయన వివరించారు.

బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూముల వివరాలను బయట పెడతాం

తొమ్మిదిన్నరేళ్ల పాలనలో అడ్డగోలుగా పట్టాలు సృష్టించి, బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూముల వివరాలన్నింటినీ బయట పెడతామని ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వెల్లడించారు. కేసీఆర్ ఆర్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరిగిందన్నారు. బిల్లులు రాక ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం కట్టిన బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. అప్పుల భారం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రజా పాలనలో హామీలన్నింటిని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుక్షణం తపిస్తున్నారని అన్నారు.

దళితులను అవమానించిన బీఆర్ఎస్ నేతలు

ఫామ్ హౌస్ ముందు దప్పు కొట్టిన దళితులను అవమానించేలా, ఆ రోడ్లను పసుపు నీళ్లతో శుద్ధి చేశారని ఆయన అన్నారు. స్వీకర్ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

ప్రజా పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 30 నెలల్లో ఇచ్చిన, ఇవ్వని హామీలను నెరవేరుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో కొత్త పాలసీలు తెచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు. బీఆర్ఎస్ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకొని, ఎంపీగా గెలిచిన రఘునందన్ రావు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అని మాట్లాడడం విడ్డూరంగా ఉందని విలేకరులు అడిగిన ప్రశ్నకు సత్యం శ్రీరంగం సమాధానం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకోవడం వల్లనే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారని అన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ చేర్యాల ఆంజనేయులు, సీడీసీ ఛైర్మన్ గడీల రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘు గౌడ్, మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.కోటి ఎకరాలు 22ఏ లో ఉందని..


కేటీఆర్, హరీష్ రావు దుష్ప్రచారం చేస్తున్నారు
బీఆర్ఎస్ హయాంలో ధరణి తెచ్చి, 22.93 లక్షల ఎకరాలు 22A లో పెట్టారు
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ విస్తీర్ణాన్ని ఏడు లక్షల ఎకరాలకు తగ్గించాం
ప్రస్తుతం 22Aలో కేవలం 3.75 లక్షల ఎకరాలు మాత్రమే ఉంది
ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు
తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో అక్రమంగా అసైన్డ్ భూములను బీఆర్ఎస్ వాళ్లు దోచుకున్నారు
కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ దోచుకున్న భూముల వివరాలన్నీ బయటపెడతాం
డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం
కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్, హరీష్ రావు 22(ఏ) జాబితా విషయంలో దుష్ప్రచారం సాగిస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ధరణి తీసుకొచ్చి, ఏకంగా 22.93 లక్షల ఎకరాలు 22(ఏ)లో పెట్టిన వాళ్లే.. ఇప్పుడు అవాకులు, చవాకులు పేలుతున్నారని విమర్శించారు. డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత జాబితాలో ఉన్న భూముల విస్తీర్ణాన్ని 7 లక్షల ఎకరాలకు తగ్గించామని ఆయన వివరించారు. ప్రస్తుతం 22 ఏ లో కేవలం 3.75 లక్షల ఎకరాల భూమి మాత్రమే ఉందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్, హరీష్ రావు మాత్రం ప్రజలను గందరగోళానికి గురి చేసేలా కోటి ఎకరాలు 22(ఏ)లో ఉందని దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో, ధరణిని అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు అసైన్డ్ భూములను దోచుకున్నారని ఆయన వివరించారు.
బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూముల వివరాలను బయట పెడతాం
తొమ్మిదిన్నరేళ్ల పాలనలో అడ్డగోలుగా పట్టాలు సృష్టించి, బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూముల వివరాలన్నింటినీ బయట పెడతామని ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వెల్లడించారు. కేసీఆర్ ఆర్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరిగిందన్నారు. బిల్లులు రాక ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం కట్టిన బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. అప్పుల భారం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రజా పాలనలో హామీలన్నింటిని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుక్షణం తపిస్తున్నారని అన్నారు.
దళితులను అవమానించిన బీఆర్ఎస్ నేతలు
ఫామ్ హౌస్ ముందు దప్పు కొట్టిన దళితులను అవమానించేలా, ఆ రోడ్లను పసుపు నీళ్లతో శుద్ధి చేశారని ఆయన అన్నారు. స్వీకర్ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.
ప్రజా పాలనలో అన్ని వర్గాలకు న్యాయం
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 30 నెలల్లో ఇచ్చిన, ఇవ్వని హామీలను నెరవేరుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో కొత్త పాలసీలు తెచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు. బీఆర్ఎస్ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకొని, ఎంపీగా గెలిచిన రఘునందన్ రావు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అని మాట్లాడడం విడ్డూరంగా ఉందని విలేకరులు అడిగిన ప్రశ్నకు సత్యం శ్రీరంగం సమాధానం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకోవడం వల్లనే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారని అన్నారు.
ఈ విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ చేర్యాల ఆంజనేయులు, సీడీసీ ఛైర్మన్ గడీల రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘు గౌడ్, మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు


# స్పష్టంగా ఆదేశాలు...?

■ విలీనం జరిగి ఐదు సంవత్సరాల పొద్దు గడిచే...!
■ రెండేళ్లుగా నలుగుతున్న సమస్యకు పరిష్కారం చూపని మత్స్య శాఖ అధికారులు....?
■ మరింత వివాదాన్ని రాజేస్తున్న అక్రమార్కులు...?
■ ఇప్పటికే ఆలస్యం అయిందంటున్న మత్స్యకారులు...?
■ మరో వారం రోజుల్లో ప్రకటన చేసే సమగ్ర చర్యలు తీసుకుంటాం..?
■ మత్స్యశాఖ జిల్లా సహాయ సంచాలకులు మల్లేశం వివరణ


GOVERNMENT OF TELANGANA
FISHERIES DEPARTMENT :: DDO, KHAMMAM

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ లో జరిగిన అవినీతి అక్రమాలు తోపాటు పందిళ్ళపల్లి పెద్ద చెరువు పరిధిలో సొసైటీ పరిధిలో ఉన్న కుంటలపై గత రెండు సంవత్సరాలుగా నలుగుతున్న సమస్యకు నేటి వరకు పరిష్కారం దొరకకపోవడం పట్ల మత్స్యకారులు సంఘం అధ్యక్ష కార్యదర్శులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పందిళ్ళపల్లి పెద్ద చెరువులో ప్రధానంగా ఊరకుంట అనంతసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నప్పటికీ గత ప్రభుత్వ హయాంలో 2020 21 సంవత్సరంలో అధికారికంగా మత్స్య సొసైటీ పందిళ్ళపల్లి సంఘం నందు నమోదైనట్లు ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్నప్పటికీ అవినీతి అక్రమాలకు పాల్పడే కొందరు తోపాటు జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలోని కొందరి సహకారంతో గత ఐదు సంవత్సరాలుగా పందిళ్ళపల్లి మత్స్య సొసైటీకి చెందిన ఊరకుంటను సైతం కొందరు అక్రమార్కులు గుప్పెట్లో పెట్టుకొని చేపల వేట కొనసాగించి సుమారు 30 నుండి 40 మంది ప్రతి ఏడాది సుమారు 15 వేల రూపాయలు అదనంగా లబ్ధి పొందుతున్నట్లు ఆరోపణలు విమర్శలకు తావిస్తున్నప్పటికీ సంబంధిత జిల్లా స్థాయి అధికారులు పెద్దగా పట్టించుకోవటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. పందిళ్ళపల్లి సొసైటీలో కొనసాగుతూ కొందరు పాలకవర్గంలో పాలుపంచుకుంటూ దళారీగా అవతారం ఎత్తి మత్స్యకారుల హక్కులకు భంగం కలిగిస్తున్న వ్యవహారంపై జిల్లా రాష్ట్రస్థాయిలో ఫిర్యాదులు అందినప్పటికీ సంబంధిత జిల్లా స్థాయి అధికారులు నేటికి కూడా సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పందిళ్ళపల్లి సొసైటీలోని ఊరకుంట మరో కుంటలను అధికారికంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు గుర్తించకపోగా ప్రతి ఏడాది ఇచ్చే ఉచిత చేపలను సొసైటీ పరిధిలో వదులుకొని కొంతమంది మాత్రమే లబ్ధి పొందుతున్నట్లు పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ సభ్యులు పాలకవర్గం అధ్యక్ష కార్యదర్శులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై మన ప్రజావాణి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రతినిధి జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులను వివరణ కోరగా ఆయన స్పందిస్తూ మరో వారం రోజుల్లో సమావేశం ఏర్పాటు చేసి సంఘం నుండి అందిన తీర్మానాలు నోటీసులను పరిశీలించినట్లు మరో మారు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి సంతకాలు విషయంపై స్పష్టంగా వివరాలు సేకరిస్తామని ఆ తదుపరి అనర్హత వేటు వేసేందుకు జిల్లా సహకార రిజిస్ట్రార్ కి మత్స్య శాఖ నుండి అధికారిక ఉత్తర్వులు సిఫారసులు అందజేస్తామని తెలిపారు. కాగా నిబంధనల ప్రకారం ఏదైనా మత్స్య సొసైటీలో అవినీతి అక్రమాలు జరిగినట్లు నివేదికల్లో రుజువైన పక్షంలో ఒక నిర్దిష్ట సమయం ప్రకారం బైలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సంబంధిత వ్యక్తులపై లేదా పాలకవర్గంపై చర్యలు తీసుకో ని పక్షంలో ను తొలగించే అధికారం ఉన్నప్పటికీ ఆ దిశగా జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోకపోగా కాలయాపన చేస్తున్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. కాగా ఇప్పటికే పాలకవర్గం మూడుసార్లు తీర్మానాలు తో పాటు మూడు నోటీసులు కాంట్రాక్టర్లు సంఘం మాజీ అధ్యక్షుడు కు నోటీసులు అందించినట్లు అధికారికంగా జిల్లా స్థాయి అధికారులు ప్రాథమికంగా గుర్తించినప్పటికీ సమగ్ర చర్యలు తీసుకునేందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు మత్స్యకారులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో మారు రాష్ట్రస్థాయి అధికారులతో సంప్రదింపులు జరిపి సమగ్రమైనంత వరకు వచ్చే వారంలోపు సమగ్ర చర్యలు తీసుకొని మత్స్యశాఖ సొసైటీని ప్రక్షాళన చేయనున్నట్లు మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధన నిబంధన ప్రకారం వ్యవహరించాల్సిన కొందరు దళారులకు కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ సుమారు ఐదు సంవత్సరాల నుండి పందిళ్ళపల్లి బొప్పారం గాంధీనగర్ కాలనీ సభ్యులకు తీవ్ర అన్యాయం చేస్తున్నట్లు ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా చర్యలు తీసుకునే సమయంలో కొందరు అక్రమార్కులు రంగ ప్రవేశం చేసి జోరుగా పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. మూడుసార్లు సర్వసభ్య సమావేశంలో అనర్హత వే టు తో పాటు దళారీ వ్యవస్థ లేకుండా ఉచిత చేప పిల్లలను పెద్ద చెరువుతోపాటు మిగిలిన కుంటలలో వదులుకోవాలని సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసినప్పటికీ కొందరు ఆ కుంట మా గ్రామాన్ని అంటూ మొండి పట్టుదలకు పోతున్నట్లు తెలిసింది. కాగా గత ప్రభుత్వ హయాంలో 2020 2021 లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో విలీనం అయినట్లు అధికారిక ఉత్తర్వులు ఉన్నప్పటికీ కొందరు అక్రమార్కులు జోరుగా పైరవీలు నడిపిస్తూ జిల్లాస్థాయి అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనాపటికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించి పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో అక్రమాలపై అందిన నివేదికల ప్రకారం గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు సింగారపు వీరభద్రం, తాటిపల్లి వీరభద్రం సింగారపు వీరమల్లు లింగం నాగేశ్వరరావు అధ్యక్షుడు ఎస్కే రహీం తదితరులు కోరుతున్నారు.

# పిల్లలలో జన్యుపరమైన లోపాలను గుర్తించి తగిన పోషకాలు అందించాలి

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా ఆనంద్

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని పల్లె దవాఖానాల మెడికల్ ఆఫీసర్లు ఎంఎల్‌హెచ్‌పీలు రిపోర్టింగ్ సూపర్వైజర్లతో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. ఆనంద్ కార్యక్రమాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అంటాయిపల్లిలోని ×ణూజ మొదటి అంతస్తులో గల జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి ఇరు డివిజన్ల ఉప జిల్లా వైద్య అధికారి,జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు, పల్లె దవాఖానాల ఎంఎల్‌హెచ్‌పీలు, రిపోర్టింగ్ సూపర్వైజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. కె. ఆనంద్ మాట్లాడుతూ పల్లె దవాఖానాలు గ్రామీణ మరియు పట్టణ పరిధిలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించే కీలకమైన కేంద్రాలని, ప్రతి కేంద్రంలో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పీలు తమ పరిధిలోని ఆశా ఏఎన్ఎం లతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.

మాతా, శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. గర్భిణీలను ప్రారంభ దశలోనే గుర్తించి నమోదు చేయడం, ొచీజ పరీక్షలు నిర్వహించడం, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి నిరంతరం పర్యవేక్షించడం, అవసరమైన టీకాలు మరియు పోషకాహార సప్లిమెంట్లు అందించడం, ప్రసవానంతర సేవలు అందించడం, అవసరమైన సందర్భాల్లో ఉన్నత వైద్య కేంద్రాలకు సకాలంలో రిఫర్ చేయడం వంటి సేవలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నవజాత శిశువులు,





శిశువులు మరియు పిల్లలలో జన్యుపరమైన లోపాలు, పోషకాహార లోపాలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు మరియు రిఫరల్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.జ్వరం, విరేచనాలు, నీటి ద్వారా మరియు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, టైఫాయిడ్, చర్మ సంబంధిత సమస్యలు తదితర సాధారణ అనారోగ్యాలకు పల్లె దవాఖాన స్థాయిలోనే అవసరమైన వైద్యం అందించాలని, తీవ్రత ఉన్న కేసులను ఆలస్యం చేయకుండా ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని సూచించారు.

టిబీ నియంత్రణ కార్యక్రమంలో డాట్స్ సేవలను, కుష్ఠ వ్యాధి నియంత్రణలో డీపీఎంఆర్ సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ తదితర అసాంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్‌ను నిరంతరం నిర్వహించి, వ్యాధులు గుర్తించిన వారికి చికిత్స, ఫాలోఅప్ మరియు చికిత్స కొనసాగింపును పర్యవేక్షించాలని డా. ఆనంద్ సూచించారు.

కిశోర బాలబాలికలకు ఆరోగ్య సలహాలు, పోషకాహార లోపాల గుర్తింపు, అవసరమైన చికిత్స మరియు రిఫరల్ సేవలను అందించాలని తెలిపారు.పల్లె దవాఖానాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. అవసరమైన జీూూ నిధులు సకాలంలో విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామని, అందుబాటులో ఉన్న నిధులను ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ఆరోగ్య కార్యక్రమం క్షేత్రస్థాయిలో విజయవంతం కావడంలో ఎంఎల్‌హెచ్‌పీలు పాత్ర అత్యంత కీలకమని డా. కె. ఆనంద్ స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమానికి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించడంతో పాటు, కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించడం, రికార్డులు మరియు ఆన్‌లైన్ డేటాను సకాలంలో నమోదు చేయడం, ప్రజలకు అందాల్సిన సేవలను ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అందించడం సంబంధిత ఎంఎల్‌హెచ్‌పీలు బాధ్యత అని తెలిపారు.విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, నిర్దేశిత కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయకపోయినా లేదావ ప్రజలకు అందాల్సిన సేవల్లో అలసత్వం ప్రదర్శించినా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి సేవలను కొనసాగించే విషయంలో జిల్లా యంత్రాంగం వెనుకాడదని డా. ఆనంద్ స్పష్టం చేశారు. ప్రతి ఎంఎల్‌హెచ్‌పీలు తన పరిధిలోని ప్రజలకు అందించే ఆరోగ్య సేవలకు పూర్తి బాధ్యత వహిస్తూ పనిచేయాలని ఆయన ఆదేశించారు.

# డాక్టరేట్ పట్టా పొందిన చౌడాపూర్ మండల వాసులకు ఘనంగా సన్మానం

- వికారాబాద్ జిల్లాకే గర్వకారణం పరిగి ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.
- నిజాయితీగా సేవలందిస్తున్న వారికి డాక్టరేట్ పట్టా రావడం చాలా సంతోషం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏం చంద్రశేఖర్.

**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, సెప్టెంబర్ 18:**వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో డాక్టరేట్ అవార్డు పొందిన చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలమానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి వెంకటేష్ మరియు మక్త వెంకటాపూర్ గ్రామ నివాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జరుకుల వెంకట్ ను కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులతో పరిగి ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్



రెడ్డి ఘనంగా సన్మానించారు చౌడాపూర్ మండల కేంద్రానికి చెందిన వ్యక్తులకు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల మన వికారాబాద్ జిల్లాకే గర్వకారణం ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్ పిఎసిఎస్ చైర్మన్ వై అశోక్ కుమార్ అన్నారు మీరు చేస్తున్నటువంటి సోషల్ సర్వీస్ సమాజ సేవలో నిజాయితీగా సేవలందించిన వ్యక్తులకు రావడం చాలా సంతోషకరం అని ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ అన్నారు ఇంకా ముందు కూడా ప్రజలకు మీ సేవలు ఉపయోగపడేలా మీ వంతు సహాయ సహకారం ఎప్పటికీ ఇలాగే ఉండాలని పలువురు నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పరికగి ఆత్మ కమిటీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ పరిగి నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బి రాము పిఎస్ఎస్ డైరెక్టర్లు వెంకటయ్య దామోదర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి ఎండి సలీం రైతు సంఘం నాయకులు మాసయ్య బోయిని బాల్ రాజ్, నర్సింలు సేవ్వ యాదయ్య కొత్తపల్లి,మాజీ సర్పంచ్ చెన్నయ్య తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ

- ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం

**భిక్కనూర్ , సెప్టెంబర్ 18 ( ప్రజావాణి):**భిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లి గ్రామంలో మహిళా సంఘాల అభివృద్ధికి మరో అడుగు పడింది. గ్రామంలో సుమారు రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. అదే సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మహిళా సమాఖ్య భవనానికి పీఏసీఎస్ చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఇతర కార్యకలాపాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ఇటువంటి వసతులు మరింత



దోహదపడతాయని తెలిపారు.

అనంతరం రామేశ్వర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చని ఈ సందర్భంగా వారు అన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో భిక్కనూర్ ఎంపీడీవో సవితా రెడ్డి,



సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ గొల్లపల్లి వినోద్ గౌడ్, వీడీసీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం సాయన్న, సీసీ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, రమేష్, సులోచన రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, లైన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ గౌడ్, కాంట్రాక్టర్ మురళి, మహిళా సంఘాల కార్యవర్గ సభ్యులు, సీఏలు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు నుండి వెలువడే పొగలు, నీటీ నురుగును వెంటనే నివారించండి---

**జవహర్ నగర్ సెప్టెంబర్ 18( ప్రజావాణి ప్రతినిధి)**

డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ డిమాండ్.

గత రెండు రోజులుగా కీసర సర్కిల్, జవహర్ నగర్ జిహెచ్ఎంసీ పరిధిలో గల కార్మికనగర్ వాసులు పట్టపగలే చీకట్లలను తలపించే పొగలుతో పాటు, మురికి నీటీ నురుగులు పెద్దఎత్తున బుడగలుగా మారి, గాలిలో తేలుతూ ఇండ్లలోకి చేరి, పగలిపోవడంతో భరించలేని దుర్వాసలతో విలవిల లాడుతున్నారని డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ నేడొక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. బరించలేని దుర్గందాలతో కూడిన పొగలు, మురికి నీటి నురగులు వలన కళ్ళుకూడ దెబ్బతిని, కంటిచూపులు మందగించాయని అన్నారు. గతంలో కూడ పొమ్మనలేక పొగబెట్టిన చందంగా దుర్వాసలను వెదజల్లే బురదతో కూడిన మురికి నీటి పైపులైనును అర్ధరాత్రి పూట ధ్వంసం చేసి,





కార్మికనగర్ వాసులపై వదిలారాని గుర్తుచేశారు. డంపింగ్ యార్డు విస్తరణకు మరింత భూమికోసం కార్మికనగర్ నుండి అక్కడి నివాస ప్రజానీకాన్ని బలవంతంగా వెళ్ళగొట్టెందుకు రాంకీ యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలు దుర్మార్గం, అమానుషం అని, ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను, రాంకి యాజమాన్యం చేపట్టే కక్ష పూరితమైన, చట్టవ్యతిరేకమైన చర్యలను తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైన రాంకీ తన పద్దతులు మార్చుకొని, కార్మికనగర్ వాసులు, పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాదులకు గురికాకుండా తగిన ఆరోగ్య భద్రతలో బాగంగా మంచినీటి సౌకర్యాలు కల్పించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, లేనియెడల పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన తప్పదని ఈ సందర్భంగా షేక్ షావలి, ఉమామహేష్ శుక్రవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు.

# బోడుప్పల్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్





**మేడిపల్లి సెప్టెంబర్ 18( మన ప్రజావాణి)** బోడుప్పల్ డివిజన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న నేపథ్యంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పలు గణేష్ మండపాలను సందర్శించారు.ఎన్ఎన్ కాలనీ,కళా నగర్, హేమా నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు.ఉత్సవ కమిటీ సభ్యులు,యువత సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాల్లో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి, సుమన్ నాయక్ నాయకులు దానగళ్ళ యాదగిరి,విశ్వం గుప్తా, గోపు రాము తదితర కాంగ్రెస్ నాయకులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లి మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన కేటీఆర్

**జగిత్యాల స్టాప్ రిపోర్టర్, ఎండపల్లి సెప్టెంబర్ 18(ప్రజావాణి):**ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ అధ్యక్షుడు సింహాచలం జగన్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల



తారక రామారావు (కేటీఆర్) అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆయన ప్రకటించారు. గురువారం రోజున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లో కేటీఆర్ ను కలిశారు. గుల్లకోట గ్రామానికి చెందిన సింహాచలం జగన్ ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులు, ఆయన కుటుంబ స్థితిగతులను కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి, బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, జగన్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సాయాన్ని మంజూరు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ఎలాంటి కష్టాలొచ్చినా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ధైర్యాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలు ఏ సమస్యకూ పరిష్కారం కావని హితావు పలికారు. పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో పాటు మండల నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, గాజుల మల్లేశం, మారం జలందర్ రెడ్డి, కల్వల గంగాధర్ రావు, ముత్యం బలరాంరెడ్డి, రాంచందర్ గౌడ్, మాధవరావు, సందీప్, కల్వల తేజ, దూస గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

- డీజేలు, సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదు: ఎస్సై అనిల్





**భిక్కనూర్, సెప్టెంబర్ 18 ( ప్రజావాణి ):**గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు భిక్కనూర్ పెద్ద మల్లారెడ్డి,గ్రామంలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. నిమజ్జన ఊరేగింపు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసుల సూచనలు, నిబంధనలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా భిక్కనూర్ ఎస్సై అనిల్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం గణేష్ నిమజ్జన ఊరేగింపు సమయంలో డీజేలు, సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎవరైనా పోలీసుల సూచనలను ధిక్కరించి నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుగణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ సన్నాహక సమావేశంలో భిక్కనూర్ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ కోడూరి సాయి గౌడ్ , సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి,వార్డు సభ్యులు , నాయకులుభిక్కనూర్ ఎస్సై, అనిల్ తోపాటు పోలీస్ సిబ్బంది గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో ప్రజా సంఘాలు, న్యాయవాదుల భారీ ధర్నా...

- భారత రాజ్యాంగ నిర్మాణకర్తపై అనుచిత వ్యాఖ్యలు..
- దళిత సంఘాలు ఏకం కావాలి హమారా ప్రసాద్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.





**హుజురాబాద్ , ప్రజావాణి సెప్టెంబర్ : 19**భారత రాజ్యాంగ నిర్మాత, బహుజన వర్గాల ఆశజ్యోతి డా. బీఆర్. అంబేద్కర్ పై తెలంగాణలో బీజేపీ ఆర్ఎస్ఎస్ ల ఏజెంట్ అయిన హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా.... శుక్రవారం ప్రజా సంఘాలు,న్యాయవాదుల నిరసనకి దిగారు . ఈ సందర్భంగా హమారా ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అంబేద్కర్ పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్న కొంతమంది బీజేపీ ఆర్ఎస్ఎస్ ఏజెంట్ లు ఆయన ప్రతిష్టకి భంగం కలిగేలా నీచమైన రాజకీయం చేస్తున్నారన్నారు. అదే క్రమంలో ఈరోజు భారతదేశంలో బడుగు బలహీన వర్గాలు చదువుకొని బాగుపడుతున్నారు అంటే దానికీ కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాదా అంటూ ప్రశ్నించారు. అదే రాజ్యంగం కలిగించిన హక్కులు పొందుతున్న హమారా ప్రసాద్ రాజ్యాంగ నిర్మాతని దుశించడం చట్టరీత్యా నేరం. ఈ దేశంలో కులాలు మతాలకు సమాన న్యాయం కల్పించిన అంబేద్కర్ పై నిందలు వేయడం మతోన్మాద రాజకీయ పార్టీల దుష్టబుద్ధిని బయట పెట్టిందన్నారు.అంబేద్కర్ అందించిన ఫలాలు అందుకుని చదువుకున్న ప్రసాద్ చివరికి అంబేద్కర్ ని నిందించడం క్షమించరాని నేరంగా పరిగనించాలన్నారు. అతనిపై చట్ట పరమైన చర్యలకు పూనుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ లాంటి మహనీయుల మూలంగా రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్న హమారా ప్రసాద్ ని దళిత సంఘాలు క్షమించరాదని, దళితులు అంతా ఏకమయి ప్రసాద్ లాంటి మనువాదపు శక్తులను ఎక్కడిక్కడే నిలదీయాలని, తద్వారా చట్టపరమైన శిక్షలు పడేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## పాక్ ఆటగాళ్లతో కరచాలనం.. కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ ఆటగాళ్లతో కలిసి భారత క్రికెటర్లు కరచాలనం చేయడం లేదు. ఆ దేశానికి చెందిన ప్రతినిధుల చేతుల మీదుగా ట్రోఫీలు కూడా తీసుకోలేదు. గత రెండు ఆసియా కప్పుల్లో ఇలాగే జరిగింది. ఈ క్రమంలో భారత్ – పాక్ జట్ల అంశంపై భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ స్పందించారు.'పాకిస్థాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయొద్దని భారత ప్రభుత్వం నిర్ణయిస్తే.. టీం ఇండియా క్రికెటర్లకు మరో అవకాశం లేనట్లే. ప్రభుత్వం ఏది చెబితే దానినే పాటించాలి" అని కపిల్ స్పష్టం చేశారు. మహిళల ఆసియా కప్ భారత్ గెలిచిన తర్వాత ట్రోఫీ ఇచ్చేందుకు పాక్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వీ వచ్చారు. కానీ, భారత్ మాత్రం అతడి నుంచి తీసుకొనేందుకు విముఖత ప్రదర్శించింది.

# ఆడుదామా ఆసియా!

### 45 దేశాల నుంచి 11 వేల మంది అథ్లెట్లు సై
### 2026 ఆసియా క్రీడలు నేటి నుంచి




నగోయా (జపాన్) : అతిపెద్ద క్రీడా సంగ్రామానికి రంగం సిద్ధమైంది. ఒలింపిక్స్ కంటే ఎక్కువ మంది క్రీడాకారులు పోటీపడే ఆసియా క్రీడలు నేటి నుంచి ఆరంభం కానున్నాయి. 20వ ఆసియా గేమ్స్‌కు జపాన్‌లోని నగోయా నగరం ముస్తాబైంది. నేడు ఆరంభ వేడుకలతో ఆసియా క్రీడలు షురూ కానుండగా.. 45 దేశాల నుంచి 43 క్రీడాంశాల్లో సుమారు 11 వేల మంది క్రీడాకారులు పోటీపడనున్నారు. టీమ్ ఇండియా జంబో బృందంతో నగోయ నగరంలోకి కాలుమోపింది. 501 మంది క్రీడాకారులు భారత్ తరఫున ఆసియా క్రీడల్లో పతక వేట సాగించనున్నారు. 2022 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో భారత్ రికార్డు 106 పతకాలు సాధించింది. 2026 నగోయ ఆసియా గేమ్స్‌లో ఆ రికార్డును అధిగమించాలనే లక్ష్యంతో టీమ్ ఇండియా జపాన్‌లో అడుగుపెట్టింది. **ఆ రెండింటిపైనే ఆశలు!** అథ్లెటిక్స్, షూటింగ్ విభాగాల్లో భారత్ ఎక్కువగా పతకాలు ఆశిస్తోంది. స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా గాయంతో దూరమైనా.. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో పతక రేసులో దండిగానే నిలిచారు. తజిందర్‌పాల్ సింగ్ తూర్, మురళీ శ్రీశంకర్ (లాంగ్ జంప్), గుల్వీర్ సింగ్ (డిస్టెన్స్ రన్), రోహిత్ యాదవ్ (జావెలిన్), తేజస్విన్ శంకర్ (డెకాథ్లాన్), యర్రాజి జ్యోతి (100 మీటర్ల హర్డిల్స్), ప్రవీణ్ చిత్రవేల్ (ట్రిపుల్ జంప్) పసిడిపై కన్నేశారు. షూటింగ్‌లో మను భాకర్, తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నారు. 30 మంది షూటర్లు పలు విభాగాల్లో పతకాలపై గురి పెట్టారు. క్రికెట్, హాకీతో పాటు బ్యాడ్మింటన్‌లోనూ పతక అంచనాలు భారీగా ఉన్నాయి. పి.వి సింధు, సాత్విక్–చిరాగ్ జోడీలు మెడల్స్‌పై గురి పెట్టారు. బాక్సింగ్, ఆర్చరీ, కబడ్డీల్లోనూ భారత్ పసడి పతకాలే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. నేడు ఆసియా క్రీడల ఆరంభ వేడుకల్లో భారత పతాకధారులుగా ఒలింపిక్స్ స్టార్ మను భాకర్, అథ్లెట్ తజిందర్ సింగ్ పాల్‌లు వ్యవహరించనున్నారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటలకు పలోమా మిజుహో స్టేడియంలో ఓపెనింగ్ సెర్మానీ షురూ కానుంది.

# సెమీస్‌లో భారత్




### - జపాన్‌పై 8 వికెట్లతో గెలుపు

నిస్సిన్ (జపాన్) : ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మెరుగైన ర్యాంక్‌తో నేరుగా క్వార్టర్‌ఫైనల్లో బరిలోకి దిగిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఆతిథ్య జపాన్‌ను చిత్తు చేసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో 58 పరుగుల లక్ష్యాన్ని మరో 90 బంతులు ఉండగానే 8 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఛేదనలో ఓపెనర్ షెఫాలీ వర్మ (40 నాటౌట్, 15 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) దంచికొట్టింది. కమిలిని (0), భార్తి (6) నిరాశపరిచారు. రిచా ఘోష్ (12 నాటౌట్, 6 బంతుల్లో 2 ఫోర్లు) ఆకట్టుకుంది. 5 ఓవర్లలో 2 వికెట్లకు 59 పరుగుల చేసిన భారత్ ఆడుతూ పాడుతూ సెమీస్‌కు చేరుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్ 19.5 ఓవర్లలో 57 పరుగులకు కుప్పకూలింది. తెలుగు తేజం శ్రీ చరిణి (4/10), షెఫాలీ వర్మ (2/13) మాయ చేశారు. జపాన్ తరఫున ఓపెనర్లు అయాక (25), హరుణ



## జపాన్‌పై విజయం.. సెమీస్‌కి చేరిన భారత్

ఆసియా గేమ్స్‌లో భారత్ సెమీ ఫైనల్స్‌కి దూసుకెళ్లింది. పసికూన జపాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అలవోకగా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్ 19.5 ఓవర్లలో 57 రన్స్‌కే ఆలౌట్ అయింది. జపాన్ బ్యాటర్లలో ఓపెనర్ అయకా కటో (25) టాప్ స్కోరర్‌గా నిలిచింది. మరో ఓపెనర్ హరున ఇవాసాకి (10) మాత్రమే రెండంకెల స్కోరు సాధించడం గమనార్హం. తెలుగు అమ్మాయి శ్రీ చరణి (4/10) అద్భుత ప్రదర్శన చేసింది. షఫాలీ 2, శ్రేయాంకా పాటిల్, దీప్తి శర్మ తలో వికెట్ తీశారు.ఇక ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ కేవలం 5 ఓవర్లలోనే ఛేధించింది. కమలిని డకౌట్ కాగా, భారతి (6) నిరాశ పరిచింది. స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మ (40) రాణించింది. రిచా ఘోష్ (12 నాటౌట్) ఆటను ముగించింది. ఇక సెమీస్‌లో బంగ్లాదేశ్‌తో టీం ఇండియా తలపడనుంది. ఈ మ్యాచ్ ఆదివారం జరగనుంది. మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో మలేషియాపై శ్రీలంక విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 160/4 స్కోరు చేయగా.. మలేషియా 74 పరుగులకే పరిమితమైంది. దీంతో ఆదివారం మరో సెమీస్‌లో పాకిస్థాన్‌తో శ్రీలంక తలపడనుంది.



## జాతీయ పోటీలకు హైదరాబాదీ రైడర్లు

**హైదరాబాద్**ఈక్వెస్ట్రియన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఈఎఫ్ఐ) జాతీయ జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలకు హైదరాబాద్ పోలో రైడర్లు అర్హత సాధించారు. జాతీయ క్వాలిఫయర్ పోటీల్లో చిల్డన్–1 జంపింగ్ షోలో (90సెమీ) ఆమర్ షానవాజ్ మహ్మద్, ఐజా మిర్, లెహక్

# టీసీఏకు బీసీసీఐ గుర్తింపు ఇవ్వాల్సిందే

### • ప్రెసిడెంట్, సెక్రటరీలతో అల్లీపురం వెంకటేశ్వర్

**ముంబయి:** తొమ్మిది దశాబ్దాలుగా సమాన అవకాశాలు, కనీస మౌలిక సదుపాయాలు లేక అత్యంత దారుణంగా నిరాధారణకు గురైన గ్రామీణ తెలంగాణ క్రికెట్ కు ప్రత్యేక క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటుతోనే న్యాయం చేకూరుతుందని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బీసీసీఐ వార్షిక సర్వ సభ్య సమావేశం సందర్భంగా ముంబయిలోని ప్రధాన కార్యాలయంలో బోర్డు అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవాజిత్ సైకియా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లాలను కలిసిన అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ గుర్తింపు అంశంపై బీసీసీఐ ఏజీఎం లో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. టీసీఏకు గుర్తింపు అందించి, ప్రతిభావంతులైన తెలంగాణ క్రికెటర్లు దేశవాళీ, తద్వారా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించాలని అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.



# ఎన్ని సినిమాలు చేసాం అన్నది కాదు..



చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.హీరోయిన్స్ చాలా మంది తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని తపన పడుతుంటారు. ఛాలెంజింగ్ రోల్స్ వస్తే తమ సత్తా చాటాలని ఎప్పుడు ఎదురుచూస్తుంటారు. మరికొంతమంది గ్లామర్ రోల్స్ చేస్తూ ఆడియన్స్ ను మెప్పిస్తున్నారు. తాజాగా ఓ ముద్దుగుమ్మ వరుసగా సినిమాలు చేయడం కంటే ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేయడమే ముఖ్యం అంటుంది ఆ ముద్దుగుమ్మ. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు ఆషికా రంగనాథ్ ఎక్కువగా కన్నడ సినిమాల్లో నటిస్తూ పాపులర్ అయ్యింది. ఆతర్వాత తెలుగు, తమిళ చిత్రాలలో కూడా కనిపించింది. ఈముద్దుగుమ్మ 1996 ఆగస్టు 5న కర్ణాటకలోని తుమకూరులో రంగనాథ్, సుధా రంగనాథ్ దంపతులకు జన్మించింది. ఈ అమ్మడికి అనూషా రంగనాథ్ అనే అక్క ఉంది, ఆమె కూడా కన్నడ చిత్రాలలో నటించి మెప్పించింది. ఆషికా ఫ్రీస్టైల్, బెల్లీ డ్యాన్స్, వెస్ట్రన్ డ్యాన్స్‌లో శిక్షణ పొందింది. 2014లో క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో రన్నర్-అప్‌గా నిలిచింది.ఆషికా 2016లో కన్నడ చిత్రం క్రేజీ బాయ్తో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో ఈ చిన్నదాని నటనకు సైమా అవార్డ్‌లో ఉత్తమ డెబ్యూ నటిగా నామినేషన్ లభించింది. ఆ తర్వాత రాంబో 2 , రేమో, మధగజ చిత్రాలలో నటించింది. చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.దమూరి కల్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత నాగార్జునతో నా సామిరంగ (2024)లో నటించి తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ప్రస్తుతం ఆగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.ఇదిలా ఉంటే తాజాగా ఆషిక చేసిన సినిమాల్లో నటించడం కంటే నాకు పాత్రలే ముఖ్యం అంటుంది. హీరోయిన్‌గా అవకాశాలు రాచాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.వడం ఒక ఎత్తైతే వచ్చిన ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపంచాలనేదే నా కోరిక. స్టార్ హీరోల సినిమాల్లో నటించడం కంటే.. తన ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో మెరవడం ముఖ్యం అంటూ చెప్పుకొచ్చింది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంది ఈ చిన్నది.



## ఒకే ఒక్క సినిమాతో ఆకట్టుకుంది.. కట్ చేస్తే కనిపించకుండాపోయింది

చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు. అలాగే పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా.. ఆమె ఎవరో గుర్తుపట్టారా.?ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్ మీడియాలో తన అందాలతో కుర్రకారును కవ్విస్తున్న ఆ చిన్నది ఎవరో కాదు.. తెలుగులో ఒకే ఒక్క సినిమా చేసి పాపులర్ అయ్యింది.. ఆమె పేరు సంయుక్త హెగ్డే . యంగ్ హీరో నిఖిల్ నటించిన కిరాక్ పార్టీ అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్

## థియేటర్లలో ఉండగానే ఓటీటీలోకి వచ్చేసిన 'ఇరుముడి'.. రవితేజ బ్లాక్ బస్టర్ సినిమాను ఎక్కడ చూడొచ్చంటే?



మాస్ మహరాజా రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ డివోషనల్ థ్రిల్లర్ సినిమా సంచలన విజయం సాధించింది. ట్రేడ్ నిపుణులు సైతం ఆశ్చర్యపోయేలా కనీవినీ ఎరుగని కలెక్షన్లు సాధించి బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టింది. ఇప్పటికే ఈ ఇరుముడి సినిమా రూ. 250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించినట్లు తెలుస్తోంది. కాగా థియేటర్లలో ఈ సినిమా రిలీజై దాదాపు నెల రోజులు కావస్తోంది. అయినా ఇప్పటికీ రవితేజ సినిమాకు హౌస్ ఫుల్ కలెక్షన్లు వస్తున్నాయి. చాలా చోట్ల గుంపులు గుంపులుగా ట్రాక్టర్లలో వెళ్లి మరీ ఈ సినిమాను చూసేస్తున్నారు. అయితే ఇలా థియేటర్లలో ఉండగానే ఇరుముడి సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఇరుముడి' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ శుక్రవారం (సెప్టెంబర్ 18) అర్ధరాత్రి నుంచే ఇరుముడి సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఇరుముడి సినిమా అందుబాటులోకి వచ్చింది.మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మించారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించగా, కూతురిగా బేబీ నక్షత్ర క్యూట్ యాక్టింగ్ తో మెప్పించింది. సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీవీ ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందించారు. కాగా ఈ సినిమాలోని పాటలు ఛార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. ముఖ్యంగా మల్లెపూల పల్లకి సాంగ్ థియేటర్లలో వచ్చినప్పుడు



## గణేషుని పూజా ప్రసాదాన్ని నిరాకరించిన 'రామయణం' హీరో రణ్‌బీర్ కపూర్..

బాలీవుడ్ చాక్లెట్ హీరో రణబీర్ కపూర్ ప్రస్తుతం 'రామాయణం' చిత్రంలో నటిస్తున్నాడు. ఇందులో ఆయన శ్రీరాముడిగా నటిస్తున్నాడు. న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి సీతగా కనిపించనుంది. ఇటీవలే 'రామాయణం' నుంచి రిలీజైన 'జై జై రామ్' పాటకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. అయితే ఇంతలోనే రణబీర్‌కు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో వినాయకుడిని దర్శనం చేసుకున్న తర్వాత రణబీర్ ప్రసాదం తీసుకోవడానికి నిరాకరిస్తూ కనిపించారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. దీనిని చూసిన నెటిజన్లు రామయాణం హీరోపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో ఇప్పటిది కాదు, 2023 నాటిది. ఆ వీడియోలో రణబీర్ కపూర్ వినాయకుడిని దర్శనం చేసుకున్న తర్వాత అక్కడున్న పూజారి హీరోకు ప్రసాదం ఇస్తారు. అయితే దీనిని స్వీకరించిన 'రణ్ బీర్ పూర్ ఇప్పుడు 'నేను డైట్‌లో ఉన్నాను, మీరే తినండి' అంటూ తన చేతిలో ఉన్న ప్రసాదాన్ని మరొక వ్యక్తికి ఇచ్చాడు రణ్ బీర్ కపూర్.ఈ పాత వీడియో మళ్లీ వెలుగులోకి వచ్చిన తర్వాత, కొంతమంది సోషల్ మీడియా యూజర్లు రణబీర్‌ను విమర్శిస్తున్నారు. ప్రసాదాన్ని నిరాకరించడం సరైన పద్ధతి కాదంటూ కొందరు రణ్ బీర్ ను ట్రోల్ చేస్తున్నారు.ఇదే క్రమంలో రామాయణం సినిమాను కూడా ప్రస్తావిస్తున్నారు. 'బీఫ్ తినే వ్యక్తి ప్రసాదం ఎలా తింటాడు, పైగా అతనికి శ్రీరాముడి పాత్ర ఇచ్చారు' అని కొందరు నెటిజన్లు తీవ్రంగా రణ్ బీర్ కపూర్ ను విమర్శిస్తున్నారు.నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడి పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సాయి పల్లవి సీతగా, యశ్ రావణుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా, రవి దూబే లక్ష్మణుడిగా కనిపించనున్నారు. 'రామాయణం' రెండు భాగాలుగా విడుదల కానుంది మరియు మొదటి భాగం 2026 దీపావళికి విడుదలయ్యే అవకాశం ఉంది.

## చిరంజీవి మూడు సినిమాలు రీమేక్ చేసి బ్లాక్ బస్టర్ కొట్టిన ఇద్దరు స్టార్ హీరోలు



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన చిత్రం రుద్రవీణ. 1988లో విడుదలైన ఈ సినిమా, ఆ సమయంలో చిరంజీవికున్న మాస్ ఇమేజ్‌కు భిన్నంగా, ఒక సామాజిక అంశాన్ని ఎంచుకుని తెరకెక్కింది. కె. బాలచందర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కుల వివక్ష, అంటరానితనం, సమాజ సేవ, తండ్రీ కొడుకుల మధ్య సంఘర్షణ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. చిరంజీవి తన సూర్యం పాత్రలో అద్భుతమైన నటన కనబరిచినా, వాణిజ్యపరంగా ఆశించిన విజయం సాధించలేకపోయింది. అయినప్పటి కీ, ఈ చిత్రం జాతీయస్థాయిలో నర్గీస్ దత్ అవార్డును గెలుచుకుంది. ఇళయరాజాకు ఉత్తమ సంగీత దర్శకుడిగా, ఎస్పీ బాలసుబ్రమణ్యానికి ఉత్తమ గాయకుడిగా జాతీయ అవార్డులు వచ్చాయి. రాష్ట్రస్థాయిలో నంది అవార్డులు కూడా దక్కాయి.రుద్రవీణ విడుదలైన అదే 1988లో, ఈ చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేశారు. ఆశ్చర్యకరంగా, దర్శకుడు మళ్లీ కె. బాలచందరే. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో ఉన్నాల్ ముడియుమ్ తంబి పేరుతో ఈ చిత్రం రూపొందించబడింది. తెలుగులో చిరంజీవి చేసిన సూర్యం పాత్రను తమిళంలో కమల్ హాసన్ ఉదయమూర్తిగా పోషించారు. ఈ రీమేక్ లోని మరో విశేషం ఏమిటంటే, తండ్రి పాత్రను రెండు భాషలలోనూ సీనియర్ నటుడు జెమినీ గణేశన్ పోషించారు. అలాగే, తెలుగు రుద్రవీణకు సంగీతం అందించిన ఇళయరాజానే తమిళ వెర్షన్‌కు కూడా సంగీతం అందించడం వల్ల, కథతో పాటు సంగీత ప్రపంచం కూడా తమిళంలో కొనసాగింది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది, కమల్ హాసన్ నటనకు మంచి గుర్తింపు లభించింది.రుద్రవీణ లాంటి క్లాస్ సినిమా తర్వాత అదే 1988లో చిరంజీవి నటించిన యముడికి మొగుడు ఒక పక్కా కమర్షియల్ బ్లాక్‌బస్టర్. ఈ చిత్రంలో చిరంజీవి కాళీ, బాలరాజు అనే ద్విపాత్రాభినయం చేశారు. యమలోకం, భూలోకం మధ్య సాగే ఈ ఫాంటసీ కథాంశం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. కైకాల సత్యనారాయణ యముడిగా, అల్లు రామలింగయ్య చిత్రగుప్తుడిగా నటించి హాస్యాన్ని పండించారు. రాజ్-కోటి అందించిన సంగీతం, వేటూరి పాటలు సినిమా విజయానికి దోహదపడ్డాయి. ఈ భారీ విజయం సాధించిన చిత్రాన్ని 1990లో తమిళంలో రజనీకాంత్ కథానాయకుడిగా అతిశయ పిరవి పేరుతో రీమేక్ చేశారు. ఎస్.పి. ముత్తుంగీతం అందించారు. తెలుగులో చిరంజీవి పోషించిన కాళీ, బాలరాజు పాత్రలను తమిళంలో రజనీకాంత్ చేశారు. తెలుగులో రాజ్-కోటి సంగీతం అందించగా, తమిళంలో ఇళయరాజా సంగీతం అందించడం ఇక్కడ గమనించదగ్గ విషయం. ఈ చిత్రంలోని కింగ్ కాంగ్ అనే మరుగుజ్జు నటుడి డ్యాన్స్ సన్నివేశం చాలా సంవత్సరాల తర్వాత ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యి, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిపెట్టింది. అయితే, ఈ రీమేక్ రజనీకాంత్‌కు పెద్ద విజయాన్ని అందించలేకపోయింది.

## ఊహించని ట్విస్ట్.. డాన్సర్స్ అసోసియేషన్ టెంపరరీ ప్రెసిడెంట్‌గా రఘు మాస్టర్



డాన్సర్స్ అసోసియేషన్ వివాదం కీలక మలుపు తిరిగింది. రఘు మాస్టర్‌ను టెంపరరీ ప్రెసిడెంట్‌గా సభ్యులు ఎన్నుకున్నారు. ఆ తర్వాత రఘు మాస్టర్ మాట్లాడుతూ.. డాన్సర్, మాస్టర్ కాదు.. ఇక్కడ అందరూ మెంబర్స్.. మనకు యూనియన్ కావాలి.. అది ముందుకెళ్లాలి. సుమలత గారితో మాట్లాడినపుడు కూడా ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటున్నామా లేదా.. ఏం జరుగుతుందనేది మనం అందరికీ చెప్తున్నామా లేదా అనేది అడిగాను అని అన్నారు. అలాగే అందరికీ వైరల్ అయింది ఏంటంటే.. వాళ్లకు ఫెడరేషన్ సపోర్ట్ లేదనే ప్రెస్ నోట్ రిలీజ్ చేసినపుడు మీరు ఇచ్చే హామీ ఏంటి...? అని ప్రశ్నించారు రఘు. సుమలత చేసే పనులు నాకు నచ్చుతాయి.. కానీ అందరితో ఉంటూ ట్రాన్స్‌పరెంట్‌గా ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.. ఇక్కడికి ఇన్‌ఫ్లూయెన్స్ అయి ఎవరూ రాలేదు.. ఇది మిస్ యూజ్ కాకుండా దీన్ని త్వరగా ముందుకు తీసుకెళ్లేలా నేను వచ్చాను అన్నారు. అలాగే నేను ప్రెసిడెంట్‌గా పోటీ పడుతున్నానని అనుకున్నారు కానీ అలా రాలేదు ఇక్కడికి.. నేనైనా శేఖర్ అయినా, జానీ వచ్చినా సరే ఎవరైనా యూనియన్ కోసమే పని చేయాలి.వేజెస్ ప్రాబ్లమ్‌లో మనల్ని పక్కన బెడుతున్నారు.. ఇదే

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com